# కాంగ్రెస్ అంటేనే అవినీతి, కమీషన్లు, స్కామ్‌లు

హైదరాబాద్ ప్రాంతంలో 5 లక్షల కోట్ల భూ స్కాములు

జగిత్యాలలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్‌లు గత ప్రభుత్వంలోనివే మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్



16లో




కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

ఆదివారం 19, ఏప్రిల్ 2026 16 పేజీలు


## కేసీఆర్ బయటకు వస్తున్నడని రేవంత్‌రెడ్డికి

# భయం పట్టింది





- సభలను ఫెయిల్ చేయడమే రేవంత్ రెడ్డి ఎజెండా...
- మూడేళ్ల నుండి తెలంగాణ రైతులను గోసపెట్టిన రేవంత్ రెడ్డి..
- మేడిగడ్డ బ్యారేజ్ కి వచ్చి ఏం చేస్తాడో ప్రజలకు సమాధానం చెప్పాలి..
- కక్షతోనే మేడిగడ్డ బ్యారేజ్ ను దోషిగా చూపించారు...
- పుష్కరాల సాకుతో పునరుద్ధరణకు ఏర్పాట్లు..
- మేడిగడ్డ బ్యారేజ్ సందర్శనలో ప్రభుత్వంపై మండిపడ్డ..
- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్..

2లో

మంథని ప్రభాతవార్త: రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ బయటకు వస్తుండంటేనే సీఎం రేవంత్‌రెడ్డికి భయం పట్టుకుందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఎద్దేవా చేశారు. శనివారం మంథని నియోజ కవర్గం లోని కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలో మేడిగడ్డ బ్యారేజ్‌ను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అధ్యక్షతన మాజీ మంత్రి డా, రాజయ్య, మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, మాజీ ఎంపీ మలోత్ కవిత, మాజీ ఎమ్మెల్యేలు శంకర్ నాయక్, అరూరి రమేష్, దాసరి మనోహర్ రెడ్డి, గండ్ర వెంకటరమణ రెడ్డి, జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, భూపాలపల్లి జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణి, మాజీ కార్పొరేషన్ చైర్మెన్ వాసుదేవ రెడ్డిలతో కలిసి ఆయన సందర్శించారు.

## బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో

# ఖజానా ఖాళీ

2లో



- బిఆర్ఎస్‌ను ప్రజలు వ్యతిరేకించారు
- జగిత్యాలలో బీఆర్ఎస్ బహిరంగ సభ ఎందుకు ..
- మాజీ మంత్రి జీవన్ రెడ్డిని పార్టీలో చేర్చుకోవడానికె నా..
- మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు ప్రకటించాలి.
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని విమర్శిస్తే ఊరుకోం....
- బీఆర్ఎస్ అక్రమ సంపాదనతో జన సమీకరణ.

సభకు అనుమతి ఇవ్వాలని కలెక్టర్‌కు ఆదేశాలు ఇచ్చాం. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



# కేసీఆర్ సభ పెడితే గుబులు

హామీలు అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వం ..

సీఎం రేవంత్ రెడ్డి అబద్దాలతో పరిపాలన..

జగిత్యాల నుంచే బిఆర్ఎస్ జైత్రయాత్ర బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

2లో

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందని జగిత్యాల నుంచే బిఆర్ఎస్ జైత్రయాత్ర మొదలు అవుతుందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తారకరామారావు అన్నారు..జగిత్యాల జిల్లా కేంద్రంలో ఈ నెల 20 న నిర్వహించనున్న మాజీ సీఎం కేసీఆర్ బహిరంగ సభ ఏర్పాట్లను మాజీ మంత్రి హరీష్ రావుతో కలిసి కెటిఆర్ పరిశీలించారు.అనంతరం మాజీ మంత్రి జీవన్ రెడ్డి ని కలిసిన బహిరంగ సభ నిర్వహించే పాత బస్టాండ్ లోని వివేకానంద స్టేడియాన్ని పరిశీలించిన అనంతరం విలేకరుల సమావేశం నిర్వహించారు.

# మాజీ సీఎం కేసీఆర్ సభ పెడితే కొందరికి గుబులు

హామీలు అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వం

సీఎం రేవంత్ రెడ్డి అబద్దాలతో పరిపాలన

జగిత్యాల నుంచే బీఆర్ఎస్ జైత్రయాత్ర

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందని జగిత్యాల నుంచే బిఆర్ఎస్ జైత్రయాత్ర మొదలు అవుతుందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తారకరామారావు అన్నారు..జగిత్యాల జిల్లా కేంద్రంలో ఈ నెల 20 న నిర్వహించనున్న మాజీ సీఎం కేసీఆర్ బహిరంగ సభ ఏర్పాట్లను మాజీ మంత్రి హరీష్ రావు తో కలిసి కెటిఆర్ పరిశీలించారు.అనంతరం మాజీ మంత్రి జీవన్ రెడ్డి ని కలిసిన బహిరంగ సభ నిర్వహించే పాత బస్టాండ్ లోని వివేకానంద స్టేడియాన్ని పరిశీలించిన అనంతరం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ మాట్లాడారు.జగిత్యాల లో జీవన్ రెడ్డి చేరిక అంశం తో ఒక పండగ వాతావరణం కనిపిస్తుందన్నారు.రాష్ట్రంలో రాజకీయ పునరేఖీకరన జరుగుతుందని వివరించారు.సింహం లాగా కెసిఆర్ బయటకు వస్తున్నారంటే గుంటనక్కల గుండెల్లో రైలు పరిగెడుతున్నాయన్నారు. దాదాపు సంవత్సర తర్వాత కేసీఆర్ బయటకు వస్తుంటే కాంగ్రెస్ కుట్రలు కుతంత్రాలకు తెర లేపుతున్నారని మండిపడ్డారు.జగిత్యాల లో జరిగే జైత్ర యాత్ర సభ ను అడ్డుకునే చిల్లర పనులు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని ఆరోపించారు.ఇంతకాలం గుర్తులేని మేడిగడ్డ కు సీఎం రేవంత్ రెడ్డి వెళ్లి చూస్తారట.. కెసిఆర్ వస్తున్నాడన్న భయంతోనే అదే రోజు రేవంత్ రెడ్డి వెళ్తున్నాదన్నారు.ఎంత సిల్లీ పాలిటిక్స్. టీవీ లు పేపర్ లలో సగం రేవంత్ రెడ్డి సగం కెసిఆర్ ను చూపెట్టాలనే చిల్లర రాజకీయం రేవంత్ రెడ్డి చేస్తున్నాడన్నారు.ఈ వయసులో కెసిఆర్ ఏ పేపర్ ఎం రాసింది ఏ ఛానల్ ఎం చూపెట్టింది అని చూస్తారా జగిత్యాల కు వచ్చి అందరిని కలిసి మాట్లాడి సమస్య లు తెలుసుకువడమే కేసీఆర్ కు తెలుసునన్నారు.ఆయన ఇక్కడికి వస్తుంటే కోరుట్ల నుండి వచ్చే వాళ్ళను రానీయకుండా చిల్లర పాలిటిక్స్ చేస్తున్న రేవంత్ రెడ్డి ఇక్కడ ఉన్న హైబ్రిడ్ ఎమ్మెల్యే చూస్తున్నారన్నారు. ఎమ్మెల్యే ని క్రాస్ బ్రీడ్ అనాల్నా లేక హైబ్రిడ్ అనాల్నా అర్థం అవ్వడం లేదు.ఏ పార్టీలో ఉన్నాడో ఆయనకే తెలియదన్నారు.జగిత్యాల వేదిక నుండి మేము అందరం మాట్లాడితే జైత్ర యాత్ర, దండయాత్ర మొదలు అవుద్ది.. రేవంత్ భరతం పడతారని సీఎం కు భయం పట్టుకుందన్నారు.ఇదే జగిత్యాల లో గతంలో కెసిఆర్ అనేక సభలు నిర్వహించారని ఈ ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసిన సభ సక్సెస్ చేసి తీరుతామన్నారు.అట్టర్ ఫ్లాప్ పాలనా 6 గ్యారంటీ లు 420 హామీలతో ప్రజలని మోసం చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు.కెసిఆర్ చాలా కాలం తర్వాత జగిత్యాల వేదిక



నుండి మాట్లాడబోతున్నారన్నారు.ఆయన ఏం మాట్లాడతారో అని రాష్ట్ర ప్రజలు ఆడబిడ్డలు ఎదురుచూస్తున్నారన్నారు.ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి సభ విజయవంతం చేయాలని కోరారు.అనంతరం హరీష్ రావు మాట్లాడుతూ జీవన్ రెడ్డి చేరిక ఉత్తర తెలంగాణ లో పార్టీకి బలాన్ని ఇస్తుందన్నారు.విలువలతో కూడిన రాజకీయ నాయకుడు జీవన్ రెడ్డి అని పేర్కొన్నారు. లోక్‌సభలో బీఆర్ఎస్ ఎంపీలు లేని లోటు తెలుస్తోందని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. బీజేపీ ఎంపీ వ్యాఖ్యలపై కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు పెదవులు మూసుకుని కూర్చున్నారని మండిపడ్డారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బీజేపీ ఎంపీ తేజస్వి సూర్యపై మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణపై బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య మాటలు ఆత్మగౌరవాన్ని దెబ్బ తీశాయని వ్యాఖ్యానించారు. బీజేపీ ఎంపీని కిషన్ రెడ్డి వెనుకేసుకొస్తున్నారని ఆరోపించారు. బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. భారత్ పాక్ విభజనతో తెలంగాణను పోల్చుతారా అంటూ మాజీ మంత్రి మండిపడ్డారు. పార్లమెంట్‌లో బిల్లు పాస్ అయి.. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యిందని హరీశ్ రావు తెలిపారు. ఎంపీ తప్పు మాట్లాడితే.. క్షమాపణ చెప్పాల్సింది పోయి వెనుకేసుకుని వస్తున్నారని మండిపడ్డారు. లోక్ సభలో బీఆర్ఎస్ ఎంపీలు లేని లోటు తెలుస్తోందన్నారు. బీజేపీ ఎంపీ వ్యాఖ్యలపై కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు పెదవులు మూసుకుని కూర్చున్నారని మండిపడ్డారు. తేజస్వి సూర్య మూతి పగిలే సమాధానం చెప్పలేకపోయారని అన్నారు. తెలంగాణ ప్రజల మనోభావాలను గాయపరిచారన్నారు. మహిళా బిల్లును డీలిమిటేషన్‌తో ఎందుకు ముడి పెట్టారని ప్రశ్నించారు. మెజారిటీ లేకున్నా బిల్లు పెడతారా అని నిలదీస్తూ.. రాజకీయం కోసమే బిల్లు ప్రవేశపెట్టారని మాజీ మంత్రి హరీశ్ రావు వ్యాఖ్యలు చేశారు. ఈ సమావేశం లో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్ రావు, ఎమ్మెల్సీ రమణ, ఎమ్మెల్యేలు కౌశిక్ రెడ్డి, సంజయ్, రాజేశ్వర్ రెడ్డి తదితరులు ఉన్నారు

## బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఖజానా ఖాళీ

మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

గత బిఆర్ఎస్ ప్రభుత్వం పాలనలోనే రాష్ట్ర ఖజానా ఖాళీ కావడమే కాకుండా లక్షల కొద్ది రాష్ట్రం అప్పుల పాలు అయిందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల జిల్లా కేంద్రంలో ఈనెల 20వ తేదీన నిర్వహిస్తున్న బీఆర్ఎస్ పార్టీ మీటింగ్ జీవన్ రెడ్డి చేరిక సభనా..? బీఆర్ఎస్ పార్టీ బహిరంగ సభనా..? ప్రకటించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలపాలి అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో మోతే రోడ్ లోని పార్టీ కార్యాలయంలో శనివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నందయ్య, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ,మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణితో పాటు పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారుఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలోని 33 జిల్లాల్లో ఎక్కడ బహిరంగ సభలు ఏర్పాటు చేసుకున్న తమకు ఎలాంటి అభ్యంతరం లేదని అన్నారు. ఈనెల 20వ తేదీన జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించే సభపై మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావులు క్లారిటీ ఇవ్వాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో అడ్డగోలుగా అక్రమ సంపాదన చేసిన డబ్బుతో జగిత్యాల సభకు జన సమీకరణ చేస్తున్నారని మంత్రి లక్ష్మణ్ కుమార్ ఆరోపించారు. కేవలం 12వేల నుండి 15వేల మందితో సభ నిర్వహించుకునే స్థలంలో నియోజకవర్గానికి ఒక ఇన్ చార్జ్‌ని నియమించి జన సమీకరణ చేస్తున్నారని మంత్రి అన్నారు. సీనియర్ నాయకులు జీవన్ రెడ్డి పార్టీ వీడడం బాధాకరంగా ఉందని మంత్రి అన్నారు. పార్టీ వీడుతున్న జీవన్ రెడ్డి చేస్తున్న ఆరోపణలను మంత్రి ఖండించారు. బీఆర్ఎస్ పార్టీ గొప్పగా పనిచేసిందని జీవన్ రెడ్డి అంటున్నారని మరి బీఆర్ఎస్ పార్టీ గొప్పగా పని చేస్తే 2023 ఎన్నికల్లో ప్రజలు ఎందుకు ఓట్లు వేయలేదని మంత్రి ప్రశ్నించారు. పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో ఒక ఎంపీ స్థానంలో బీఆర్ఎస్ పార్టీ గెలవలేదని, కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓటమి సాధించిందని, పంచాయతీ ఎన్నికల్లో మున్సిపల్ ఎన్నికల్లో సైతం అధికార కాంగ్రెస్ పార్టీ మెజార్టీ సీట్లు సాధించిందని మంత్రి వివరించారు. జీవన్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని విమర్శించడం తగదని ఎందుకు రేవంత్ రెడ్డి దిగిపోవాలని మంత్రి ప్రశ్నించారు. రాష్ట్రంలో అర్హులైన పేదలకు రేషన్ కార్డులు ఇచ్చినందుకు..? నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తున్నందుకా..? రాష్ట్రంలోని తెల్ల రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం ఇస్తున్నందుకా..? ఎందుకు రేవంత్ రెడ్డి దిగిపోవాలని జీవన్ రెడ్డి కోరుకుంటున్నారని మంత్రి ప్రశ్నించారు. పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ఖజానా ఖాళీ చేసి ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితి తీసుకువచ్చిందని మంత్రి అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ప్రాజెక్టు నిర్మాణం చేసి కులేశ్వరం ప్రాజెక్టుగా మార్చారని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జీవన్ రెడ్డికి రాజ్యసభ పదవి, ప్రభుత్వ సలహాదారు పదవి ఇవ్వనందుకే పార్టీ మారుతున్నారని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జగిత్యాల సమావేశంలో అధికార పార్టీ సభ నిర్వహణకు ఆటంకాలు కల్పిస్తున్నారని వార్తల్లో నిజం లేదని మంత్రి తెలిపారు. సభ నిర్వహణకు అనుమతి ఇవ్వాలని తాను స్వయంగా జగిత్యాల జిల్లా కలెక్టర్ కు చెప్పినట్లు మంత్రి తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో సభలు నిర్వహిస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులు ముందస్తు అరెస్టులు చేసి తీసుకువెళ్లే వారిని ఇప్పుడు అలాంటి అరెస్టులు కావడంలేదని మంత్రి స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో అధికార పార్టీతో పాటు ప్రతిపక్ష పార్టీ ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరుకుంటున్నారని మంత్రి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. జీవన్ రెడ్డి నాడు చెల్లని రూపాయిని కేటీఆర్ ఎన్నికల ప్రచార సమయంలో మాట్లాడాలని నాడు కాంగ్రెస్ పార్టీ లో చెల్లని రూపాయి నేడు బీఆర్ఎస్ లో ఎట్లా చెల్లుబాటు అవుతుందని మంత్రి ప్రశ్నించారు.

### జగిత్యాల అభివృద్ధి కోసం కాంగ్రెస్‌తో కలిసి పనిచేస్తా

జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూప్రజా ప్రతినిధిగా ఉన్న ప్రతి ఒక్కరు ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించే అభివృద్ధి పనుల్లో భాగస్వామ్యం కావాలని కోరుకుంటారని అందరు ప్రజాప్రతినిధులు లాగా తాను కూడా జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధి కొనసాగాలని కోరుకుంటున్నాను అని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తో పాటు మంత్రివర్గ సహచరులు తనతో ఆప్యాయంగా మాట్లాడుతారని అందుకే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంతో కలిసి పని చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు.

# కేసీఆర్ బయటకు వస్తున్నడని రేవంత్‌రెడ్డికి భయం పట్టింది

ఆనాడు నల్గొండ ఈనాడు జగిత్యాల సభలను ఫెయిల్ చేయాలని చూస్తుండు

మేడిగడ్డ బ్యారేజీకి వచ్చి ఏం చేస్తడో ప్రజలకు సమాధానం చెప్పాలే

మూడేళ్ల నుంచి తెలంగాణ ప్రజలు, రైతులను గోస పెట్టిన రేవంత్‌రెడ్డి

మేడిగడ్డ సందర్శనలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

**మంథని ప్రభాతవార్త:** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ బయటకు వస్తుండంటేనే సీఎం రేవంత్‌రెడ్డికి భయం పట్టుకుందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఎద్దేవా చేశారు. శనివారం మంథని నియోజకవర్గం లోని కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలో మేడిగడ్డ బ్యారేజ్‌ను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అధ్యక్షతన మాజీ మంత్రి డా, రాజయ్య, మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, మాజీ ఎంపీ మలోత్ కవిత, మాజీ ఎమ్మెల్యేలు శంకర్ నాయక్, అరూరి రమేష్, దాసరి మనోహర్ రెడ్డి, గండ్ర వెంకటరమణ రెడ్డి, జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, భూపాలపల్లి జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణి, మాజీ కార్పొరేషన్ చైర్మెన్ వాసుదేవ రెడ్డిలతో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు నల్లొండ లో ఈనాడు జగిత్యాలలో మీటింగ్ పెడితే రేవంత్‌రెడ్డి బయటకు వసున్నాడన్నారు. కేసీఆర్ సభకు పోటీగా మీటింగ్‌లు పెట్టడం కాదని విమర్శించారు దమ్ముంటే ప్రజలు వాలంటీర్‌గా వచ్చే సభలను పెట్టాలని, అప్పుడే రేవంత్‌రెడ్డి, శ్రీధర్‌బాబు లకు తెలుస్తదన్నారు. మేడిగడ్డ బ్యారేజ్ కు మరమ్మతుల చేస్తమని ఎల్ఎన్‌టి కంపెనీ వాళ్లు హామీ ఇచ్చారని, అయినా ప్రభుత్వాన్ని బదనాం చేసి మూడేళ్ల నుంచి తెలంగాణ రైతులను గోసపెట్టిండ్లన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని సుందిళ్ల, అన్నారం బ్యారేజీలు నిర్మించారని, 140టీఎంసీల స్టోరేజ్ ప్రపంచంలో ఎక్కడా లేదన్నారు. చరిత్రలో నిలిచిపోయే విధంగా కేసీఆర్ కాళేశ్వరం నిర్మించారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కట్టక ముందు తెలంగాణ ఎట్లుండే ప్రజలు గమనించాలన్నారు. రెండు పిల్లర్లకు ఇబ్బంది అయితే ప్రాజెక్టు పూర్తిగా కూలిపోయిందని ప్రచారం చేసి గత ఎన్నికల్లో లబ్ది పొందారని, కానీ ఈనాడు ప్రజలకు కాళేశ్వరం ప్రాజెక్టు గొప్పతనం అర్థం అయిందన్నారు. కేవలం జగిత్యాలలో కేసీఆర్ సభను ఫెయిల్ చేయాలనే కుట్రతోనే ముఖ్యమంత్రి మేడిగడ్డకు వచ్చి ఇక్కడ అధికారులతో రివ్యూ పెడుతున్నాడని, రేవంత్‌రెడ్డి డ్రామాను ఇటు ప్రజలు, అటు అధికారులు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. మంథని ఎమ్మెల్యే మంత్రి శ్రీధర్‌బాబు ఎన్నో నీతులు చెప్తున్నాడని, మూడేళ్లుగా ఇక్కడ ఇసుక మాఫియా నడుస్తుంటే ఏం చేస్తున్నాడని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ వైఫల్యం మూలంగా పొలాలు ఎండిపోతున్నాయని, సకాలంలో ఎరువులు అందడం లేదని, రైతులకు బోనస్ , రైతుబంధు ఇవ్వడంలేద న్నారు. అయితే ఎస్సారెస్పీ, శ్రీరాంసాగర్‌లను కాంగ్రెస్ కట్టింది నిజమే కావచ్చు కానీ, ఆనాడు మహరాష్ట్రలో అక్రమంగా ప్రాజెక్టులు కట్టి శ్రీరాంసాగర్‌కు చుక్క నీళ్లు రాకుండా చేసిన సమయంలో తనతో పాటు సీఎం రేవంత్‌రెడ్డి ధర్నా చేసింది వాస్తవం కాదా అని అన్నారు. ఆనాడు తెలంగాణా రాష్ట్రం లోని కాలువల్లో చుక్క నీరు లేక పిచ్చిమొక్కలు మొలిచాయని, కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తయిన తర్వాతనే తెలంగాణ బాగుపడిందని, సస్య శ్యామలం అయిందన్నారు. కేవలం జగిత్యాల కేసీఆర్ సభను ఫెయిల్ చేయాలనే రేవంత్‌రెడ్డి కుట్ర చేస్తున్నాడని, ఇక్కడకు వచ్చి ఏం చేస్తాడో ముందు సమాధానం చెప్పాలన్నారు. జగిత్యాల మీటింగ్‌కు ఎక్కువగా ప్రజలు వాలంటీర్‌గా వచ్చేందుకు సిద్దం అవుతున్నారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## భవన నిర్మాణానికి లక్ష రూపాయల విరాళం

**ముత్తారం, ప్రభాతవార్త:**

పెద్దపల్లి జిల్లా పెరిక కుల సంఘం అభివృద్ధికి సీనియర్ నాయకులు బోడకుంటి చొక్కయ్య ఉదారత చాటుకున్నారు. గోదావరిఖనిలో జరిగిన జిల్లా పెరిక కుల సంఘం సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని, కోకాపేటలో నిర్మిస్తున్న కుల భవనం కోసం లక్ష రూపాయల చెక్కును అందజేశారు. ఈ విరాళాన్ని రాష్ట్ర అధ్యక్షులు గటిక విజయ్ కుమార్, గౌరవ అధ్యక్షులు మద్ద లింగయ్య, అసోసియేట్ అధ్యక్షులు సుంకరి ఆనంద్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కీత విజయ్ కుమార్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కందుల సంధ్యారాణి సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు గటిక విజయ్ కుమార్ మాట్లాడుతూ చొక్కయ్య దాతృత్వం కుల బాంధవులందరికీ స్ఫూర్తిదాయకమని కొనియాడారు. భవన నిర్మాణానికి ఆయన అందించిన తోడ్పాటు పట్ల ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ అధ్యక్షులు గాండ్ల చంద్రశేఖర్, రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు పోతరాజు అంజయ్య, ప్రధాన కార్యదర్శి మార్త రాజేశం, మంచిర్యాల అధ్యక్షులు బొడ్డు శంకర్, ముత్తారం మండల అధ్యక్షులు అక్కల నారాయణ, కుల బాంధవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# మొక్కజొన్న కొనుగోళ్ల కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:





మ్తండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో మార్క్‌ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోళ్ల కేంద్రాన్ని శనివారం పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రామరావు ప్రారంభించారుఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ...ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తోంది అన్నారు.గతంలో మొక్కజొన్న రైతులకు ఎదురైన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, ఈసారి ముందుగానే కొనుగోలు కేంద్రాలను అందుబాటులోకి తీసుకు వస్తున్నామన్నారు రైతులు ఎ లాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు అన్నారు.మొక్కజొన్న క్వింటాకు రూ. 2,400/ మద్దతు ధర నిర్ణయిం చిందన్నారు రైతుల సౌకర్యార్థం మార్క్ ఫెడ్ ద్వారా వ్యవసాయ మార్కెట్ కమిటీల, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నాణ్యత ప్రమాణాల ప్రకారం మొక్క జొన్నలను కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు.రైతులు అవకా శాన్ని సద్వి నియోగం చేసుకోవాలన్నారు రెండో విడత లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పత్రాలను అందజేశారు.అనంతరం ఈ నెల 20వ తేదీ సోమవారం రోజున మంథని నియోజకవర్గంలోని కాటారం మండల కేం ద్రంలో జరగబోయే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచ్చేస్తున్న నేపథ్యంలో, బహిరంగ సభను విజయవంతం చేసేలా శనివారం రోజున మండల కేంద్రంలో పలు గ్రామాల సర్పంచ్ లు, ముఖ్య నాయకులతో కలిసి సమీక్షా సమావేశం ఏర్పాటు చేసి ప్రతి గ్రామం నుండి అధిక సంఖ్యలో ప్రజలను తీసుకురావాలని ఆయా గ్రామాల సర్పంచ్లకు కాంగ్రెస్ శ్రేణులకు తెలిపారు.ఎమ్మార్వో రాముడు ఎంపీడీవో రామ్మోహన్ చారి మండల వ్యవసాయ అధికారి సంధ్య వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గాజన వేనసదయ సర్పంచ్ బంగారు రమేష్ మాజీ సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రం రెడ్డి, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ రాజమల్లు ఆయా గ్రామాల సర్పంచులు నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# సీఎం సభ విజయవంతం చేయాలి

## -ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే విజయరమణరావు

సుల్తానాబాద్, ప్రభాతవార్త:

ఈ నెల 20వ తేదీ సోమవారం మంథని నియోజకవర్గంలోని కాటారం మండల కేంద్రంలో జరగనున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలని ప్రభుత్వ విప్,పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా శనివారం సుల్తానాబాద్ పట్టణంలోని యశోద నరహరి ఫంక్షన్ హాల్‌లో కౌన్సిలర్లు,పలు గ్రామాల సర్పంచులు, ముఖ్య నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ప్రతి వార్డు, ప్రతి గ్రామం నుంచి అధిక సంఖ్యలో ప్రజలను సీఎం సభకు తరలించేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు.సభ విజయవంతానికి పార్టీ శ్రేణులు



సమన్వయంతో పనిచేయాలని, ప్రజల్లో ఉత్సాహం పెంచాలని విజయరమణరావు సూచించారు. కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లపై నాయకులకు దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ,మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు,కౌన్సిలర్లు,పలు గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయిలో కృష్ణవేణి విద్యాసంస్థల ఘనత

**-లీడ్ ఎక్సలెన్సీ అవార్డుల్లో ప్రథమ స్థానం సాధన**

**-రామగుండం ప్రాంతానికి గౌరవం తెచ్చిన విద్యా సంస్థలు**

గోదావరిఖని, ప్రభాతవార్త:

రామగుండం పారిశ్రామిక ప్రాంతానికి చెందిన కృష్ణవేణి విద్యాసంస్థలు జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మక గుర్తింపును సాధించాయి. లీడ్ ఎక్సలెన్సీ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి విద్యా అవార్డుల్లో ఈ సంస్థలు ప్రథమ స్థానాన్ని దక్కించుకోవడం విశేషం. ఈ విజయంతో ప్రాంతీయ విద్యా రంగానికి కొత్త గుర్తింపు లభించింది.విద్యార్థుల విద్యా ప్రమాణాలు, ఉపాధ్యాయుల బోధన నైపుణ్యాలు, పాఠశాల నిర్వహణలో నాణ్యత వంటి అంశాలపై దేశవ్యాప్తంగా నిర్వహించిన సమగ్ర సర్వే ఆధారంగా ఈ అవార్డులు ప్రకటించబడ్డాయి. ఇందులో కృష్ణవేణి విద్యాసంస్థలు అన్ని విభాగాల్లో మెరుగైన ప్రతిభ కనబరచి మొదటి స్థానానికి ఎంపికయ్యాయి.హైదరాబాద్‌లోని నోవోటేల్ హోటల్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు ఈ అవార్డును స్వీకరించారు.




చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ మంజుల శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ రామకృష్ణ, రాజిరెడ్డి, సత్యనారాయణ, శైలజ తదితరులు ప్రముఖుల సమక్షంలో అవార్డును అందుకున్నారు. జాతీయ లీడ్ గ్రూప్ సీఈవో సుమిత్ మెహతా, సౌత్ జోన్ ఇంచార్జ్ శ్రీకాంత్ వర్మ చేతుల మీదుగా అవార్డు ప్రదానం జరిగింది.ఈ సందర్భంగా చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఈ విజయానికి ఉపాధ్యాయుల కృషి, విద్యార్థుల ప్రతిభ, తల్లిదండ్రుల సహకారం ప్రధాన కారణాలని తెలిపారు. భవిష్యత్తులో మరింత ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు కృషి కొనసాగిస్తామని అన్నారు.ఈ అవార్డు కృష్ణవేణి విద్యాసంస్థల ప్రతిష్టను పెంచడమే కాకుండా, రామగుండం ప్రాంత విద్యా ప్రమాణాలకు నిదర్శనంగా నిలిచింది.

# ఇళ్లలో దొంగతనాలకు పాల్పడిన అంతరాష్ట్ర ముఠా సభ్యులు అరెస్ట్

రామగిరి ప్రభాతవార్త:

ఇళ్లలో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగల ముఠా సభ్యులను రామగిరి పోలీసులు పట్టుకొనిముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు మంథని సిఐ రాజు గౌడ్ తెలిపారు. శనివారం రామగిరి పోలీస్ స్టేషన్ లో సమావేశంలో ఆయన మాట్లాడుతూ రామగిరి ఎస్సై శ్రీనివాస్ సిబ్బందితో కలిసి కల్వచర్ల శివారులో పెట్రోలింగ్ నిర్వహి స్తున్న సమయంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో వారు గతంలో రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో పలు దొంగతనాలకు పాల్పడినట్లు ఒప్పుకున్నారు.అరెస్టయినవారిలో జగి త్యాలజిల్లా తారక రామ నగర్ చెందిన దాసరి రవి (40), భద్రాది కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం మందలపల్లి గ్రామానికి చెందిన వనం పాపయ్య (31), భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట గ్రామానికి చెందిన వనం నగేష్ (30) ఉన్నారు. వీరు పగలు ఇళ్లను రెక్కీ చేసి, రాత్రి తాళాలు పగులగొట్టి బంగారం, నగదు దొంగిలించేవారని పోలీసులు తెలిపారు.వారి నుంచి హుండాయ్_20 కారు, టాటా సెప్టిక్ ట్యాంకర్, టీవీఎస్ జూపిటర్ స్కూటీని స్వాధీనం చేసుకున్నారు. గతంలో రామగిరి మండలం కల్వచర్ల, రత్నాపూర్ ముత్తారం, ఒడేడు ప్రాంతాల్లో పలు దొంగతనాలు చేసినట్లు వెల్లడైంది.ప్రజలు ఇళ్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం, విలువైన వస్తువులను బ్యాంక్ లాకర్లలో భద్రపరచడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని ఇంటి సభ్యులు బయటకు వెళ్లే సమయంలో పొరుగువారికి సమాచారం ఇవ్వడం లేదా నమ్మకమైన వ్యక్తులకు పర్యవేక్షణలో ఉంచడం ద్వారా దొంగతనాల అవకాశాలు తగ్గించవచ్చని ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో అనుమానస్పద వ్యక్తులు అనుమానాస్పదంగా తిరుగుతున్న వాహనాలు గమనించిన వెంటనే డయల్ 100కు సమాచారం అందించాలని సిఐ రాజు గౌడ్ సూచించారు. ఈ సమావేశంలో ముత్తారం ఎస్సై రవికుమార్ రామగిరి ఏ ఏఎస్ఐ స్వామి, పోలీస్ సిబ్బంది దుబాసి రమేష్ రాజకుమార్ ,అభిషేక్ ఉన్నారు.



# నేరాలు-దారుణాలు

## టవర్ ఎక్కి హంగామా చేసిన ఎక్సైజ్ కానిస్టేబుల్

గోదావరిఖని, ప్రభాతవార్త:



కుటుంబ వివాదం తీవ్రరూపం దాల్చడంతో ఓ ఎక్సైజ్ కానిస్టే బుల్ టవర్ ఎక్కి ఆత్మహత్యకు యత్నిస్తానని బెదిరించిన ఘటన శనివారం రామగుండంలో ఉద్రి క్తతకు దారితీసింది. తన భార్య అక్రమ సంబంధం పెట్టుకుందని ఆరోపిస్తూ, తన బిడ్డను తనకే అప్పగించాలని డిమాండ్ చేస్తూ ఆయన ఈ చర్యకు దిగాడు.స్థానికుల కథనం ప్రకారం, ఉదయం సమయంలో పట్టణంలోని ఓ టవర్‌పైకి ఎక్కిన కానిస్టేబుల్ నయీం , తన కుటుంబ సమస్యలను బహిరంగంగా వెల్లడిస్తూ కిందికి దూకుతానని హెచ్చరించాడు. దీంతో అక్కడి ప్రజలు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకునేందుకు చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా బాధితుడు మాట్లాడుతూ, తన భార్య ప్రవర్తనపై తనకు స్పష్టమైన ఆధారాలు ఉన్నాయని పేర్కొన్నాడు. కుటుంబ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, తన బిడ్డ భవిష్యత్తు కోసం తన దగ్గరే ఉండటం మంచిదని విన్నవించాడు. తనకు న్యాయం చేయాలని పోలీసులను కోరాడు.ఘటన స్థలానికి చేరుకున్న రామగుండం ఎస్సై, కానిస్టేబుల్‌తో మాట్లాడి అతన్ని శాంతింపజేసే ప్రయత్నం చేశారు. సమస్యను చట్టపరంగా పరిష్కరిస్తామని హామీ ఇస్తూ, టవర్‌పై నుంచి దిగమని కోరారు. కొంతసేపటి చర్చల అనంతరం ఆయన సురక్షితంగా దిగినట్లు సమాచారం.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కుటుంబ వివాదానికి సంబంధించిన అన్ని కోణాల్లో విచారణ చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో అర్చకుడి దుర్మరణం

ఎన్టీపీసీ, ప్రభాతవార్త:



ఎన్టిపిసి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో అర్చకుడు దుర్మరణం పాలైన ఘటన స్థానికంగా విషాదాన్ని మిగిల్చింది. గౌతమి నగర్‌కు చెందిన తిరునాహరి సంతోష్ కుమార్, వయసు నలభై మూడు సంవత్సరాలు, దేవునిపల్లి లక్ష్మీనర సింహస్వామి ఆలయంలో అర్చకుడిగా పనిచేస్తున్నారు. ప్రతిరోజు మాదిరిగానే శనివారం ఉదయం ఆలయానికి వెళ్లి పూజలు ముగించుకుని మోటార్ సైకిల్‌పై గౌతమి నగర్‌కు తిరిగి వస్తుండగా ప్రమాదం చోటుచేసుకుంది. మెటీరియల్ గేటు సమీపంలో టిప్పర్ లారీ అతివేగంగా, అజాగ్రత్తగా నడపడంతో ఆయన బైక్‌ను ఢీకొట్టింది.ఈ ఘటనలో సంతోష్ కుమార్ బైక్‌పై నుంచి కిందపడగా, లారీ టైరు ఆయనపై నుంచి వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందారు. ఘటన తీవ్రతతో శరీరానికి ఘోర గాయాలు అయ్యాయి.మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ ఘటనపై మృతుడి బంధువు ప్రశాంత్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఘటనపై స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## యువతి అదృశ్యంపై మిస్సింగ్ కేసు నమోదు

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఆబాది జమ్మికుంటకు చెందిన మైస రాజయ్య కుమార్తె మైస నీతాశ్రీ (20) అనే యువతి కనిపించడం లేదని తండ్రి రాజయ్య ఫిర్యాదు చేయగా మిస్సింగ్ కేసు నమోదు చేశారు. రాజయ్యకు ఒక కుమారుడు ఒక కుమార్తె సంతానం కలదు. అతని కుమార్తె మైస నితాశ్రీ ఇంటర్మీడియట్ పూర్తి చేసి ప్రస్తుతం ఇంటి వద్దనే ఉంటుంది. ఈ నెల 10న మధ్యాహ్నం 1:30 గంటల సమయంలో పనినిమిత్తం మైస రాజయ్య బయటికి వెళ్లి, తిరిగి మధ్యాహ్నం 3:00 గంటలకు ఇంటికి వచ్చేసరికి తన కుమార్తె ఇంటిలో కనిపించలేదని వెంటనే చుట్టుపక్కల వారిని తన బంధువులను అడిగి తెలుసుకున్నా ఎలాంటి సమాచారం లభించలేదు. ఆమె ఇంటి నుండి వెళ్లేటప్పుడు గ్రీన్ కలర్ డ్రెస్సు ధరించి ఉండి, సుమారు 5 అడుగుల ఎత్తు, ముదురు గోధుమ వర్ణం కలది ధరించి ఉందని తెలిపారు. తండ్రి మైస రాజయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు జమ్మికుంట సీఐ ఎస్ రామకృష్ణ గౌడ్ తెలిపారు.

## పేకాట శిబిరంపై పోలీసుల దాడి

### రూ. 10 వేలు నగదు స్వాధీనం

**పెగడపల్లి, ప్రభాతవార్త:** మండలంలోనిలింగాపూర్ గ్రామ శివారులో పేకాట నిర్వహిస్తున్నారన్న సమాచారం మేరకు పెగడపల్లి ఎస్సై కిరణ్ కుమార్ సిబ్బందితో కలిసి శనివారం పేకాట శిబిరంపై దాడి నిర్వహించారు. ఎనిమిది మంది వ్యక్తులు పేకాట ఆడుతుండగా ఆరుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నామని,మరో ఇద్దరు అక్కడి నుంచి పారిపోయినట్లు ఎస్సై తెలిపారు.అరెస్ట్ చేసిన వారి వద్ద నుంచి రూ.10,100 నగదును స్వాధీనం చేసుకుని, ఎనిమిది ద్విచక్ర వాహనాలు , ఐదు మొబైల్ ఫోన్లను సీజ్ చేసినట్లు తెలిపారు. సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# ఇండియా కూటమి దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బిజెపి నాయకులు

కథలాపూర్ ప్రభాతవార్త



కథలాపూర్ మండల కేంద్రంలో శనివారం బీజేపీ మండల అధ్యక్షులు మల్యాల మారుతి ఆధ్వర్యంలో మహిళా బిల్లును వ్యతిరేకించిన ఇండియా కూటమి దిష్టిబొమ్మ దగ్ధం చేశారుపార్లమెంట్ లో మహిళా బిల్లును ఇండియా కూటమి నాయకులు వ్యతిరేకించడం దారుణమన్నారు,ఇండియా కూటమి నాయకులు మహిళల పట్ల వివక్ష చూపే విదంగా వ్యవహారించడంపై బీజేపీ నాయకులు మండిపడ్డారు, మహిళా సాధికారతకు చీకటి రోజు అని నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు మల్యాల మారుతి, జిల్లా ఉపాధ్యక్షులు రాచమడుగు వెంకటేశ్వరావు, జిల్లా కౌన్సిల్ సభ్యులు కథలాపూర్ మహేష్, మండల ప్రధాన కార్యదర్శి నరెడ్ల రవి, సీనియర్ నాయకులు బద్రి సత్యం, కాసోజీ ప్రతాప్, వొడ్డాటి సునీల్, ఆరే శివకుమార్, పిడుగు ఆనంద్ రెడ్డి, జిల్లా సత్యం, కల్లెద ప్రసాద్, కంటే రాజాం, తునికి భూమయ్య, పాలేపు నరేష్, యాటకర్ల నరేందర్, కోరుట్ల రాజేష్, అన్నం మహేష్, దండవేణి గంగాధర్, పొన్నోజీ ప్రభూ, పంభాల రాజేందర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

## జోనల్ స్థాయిలో లీడ్ శిక్ష అవార్డు పొందిన కోరుట్ల పబ్లిక్ స్కూల్

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :




లీడ్ సంస్థ ఆధ్వర్యంలో లీడ్ శిక్షా అవార్డు కార్యక్రమం హైదరాబాద్ నోవోటెల్ కన్వెన్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా దాదాపు 3000 వేల లీడ్ స్కూల్స్ లో కోరుట్ల పబ్లిక్ స్కూల్ (కెపిఎస్) పాఠశాల "బెస్ట్ లీడ్ ఇంప్లిమెంటేషన్ స్కూల్ " గా సౌత్ జోన్ విన్నర్ గా లీడ్ శిక్ష అవార్డు అందుకోడం గర్వంగా ఉందని కెపిఎస్ కరెస్పాండంట్ గుజ్జెటి వెంకటేష్ తెలిపారు. ఈ ప్రతిష్టాత్మక అవార్డును లీడ్ సీఈఓ సుమిత్ మెహ్తా ,లీడ్ జోనల్ హెడ్ శ్రీకాంత్ ఏఈఎం ఐశ్వర్య చేతుల మీదుగా స్వీకరించడం మా పాఠశాలకు గొప్ప గౌరవంగా భావిస్తున్నామని ఈ విజయానికి ప్రధాన కారణం కేపీస్ బోధనా సిబ్బంది చేసిన కృషి, అంకితభావం, లీడ్ పద్ధతులను సమర్థవంతంగా అమలు చేయడమేనని, దీని ఫలితంగా విద్యార్థుల అభ్యాస నైపుణ్యాలు, విద్యా ప్రగతి, ఉత్పాదక లెర్నింగ్ అవుట్‌కమ్స్ గణనీయంగా మెరుగుపడ్డాయని అన్నారు. ఈ విజయానికి కారకులైన పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ అవార్డు కేపీస్ విద్యా ప్రస్థానంలో ఒక మైలురాయిగా నిలిచి, భవిష్యత్తులో మరింత ఉన్నత లక్ష్యాలను చేరుకునేందుకు ప్రేరణగా నిలుస్తుందని పేర్కొన్నారు.

## కోరుట్లలో అదనపు జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ కోర్టు ప్రారంభం

కోరుట్ల, ప్రభాతవార్త :




కోరుట్ల పట్టణంలోని జూనియర్ సివిల్ జడ్జి, జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు సముదాయంలో శనివారం మొదటి తరగతి అదనపు జూనియర్ సివిల్ జడ్జి కమ్ అదనపు జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ కోర్టును హైకోర్టు న్యాయమూర్తి రేణుక యర శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కోరుట్ల కోర్టుకు వచ్చిన న్యాయమూర్తికి అర్చకులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోలీసుల గౌరవ వందనాన్ని న్యాయమూర్తి స్వీకరించారు. కోర్టు ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో న్యాయమూర్తి మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా కోర్టులో తాను గతంలో న్యాయమూర్తిగా పని చేశానని, జిల్లా ప్రజలతో మంచి అనుబంధం ఉందన్నారు. కోరుట్లలో అదనపు కోర్టు ప్రారంభించుకోవడం అభినందనీయమని, కోరుట్ల శివారులో నూతనంగా నిర్మిస్తున్న కోర్టులో మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు. కోరుట్ల కోర్టులో రెగ్యులర్ న్యాయమూర్తి నియామకానికి చర్యలు తీసుకుంటానని ఆమె హామీ ఇచ్చారు. అనంతరం కూచిపూడి నాట్యంతో అలరించిన విద్యార్థినిలకు న్యాయమూర్తి పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయమూర్తి రత్న పద్మావతి, అడిషనల్ జిల్లా న్యాయమూర్తి సునీత రవీంద్రరెడ్డి, మెట్పల్లి సబ్ కోర్టు జడ్జి నాగేశ్వరరావు, జగిత్యాల సబ్ కోర్టు జడ్జి వెంకట మల్లిక్ సుబ్రహ్మణ్య శర్మ, కోరుట్ల జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి పావనీ, మెట్పల్లి సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి అరుణ్ కుమార్, మెట్పల్లి డీఎస్పీ రాములు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తోట ఆంజనేయులు, ఏపీజీ గోనె రాజేష్ ఖన్నా, కోరుట్ల, మెట్ పల్లి, జగిత్యాల బార్ అసోసియోషన్ న్యాయవాదులు, కోర్టు ఉద్యోగులు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## ఫీడర్ కాలువలో పూడికతీత పనులను పరిశీలించిన ఎంపీడీవో

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



కోరుట్ల మండలంలోని మాదాపూర్ గ్రామంలో శనివారం ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన ఫీడర్ కాలువలో పూడికతీత పనులను ఎంపీడీవో వోదెల రామకృష్ణ పరిశీలించారు. ఈ సందర్భంగా కాలువలో పేరుకుపోయిన మట్టిని తొలగించే పనులుల ప్రదేశాలను ప్రత్యక్షంగా సందర్శించి పనుల నాణ్యత, పురోగతిని సమీక్షి ంచారు. కాలువల పూడికతీత ద్వారా నీటి ప్రవాహం సజావుగా సాగి రైతులకు సాగునీరు సమృద్ధిగా అందేలా పనులు నాణ్యతతో చేయాలని ఎంపీడీవో సూచించారు. కూలీల హాజరు, పని నిర్వహణ విధానాన్ని పరిశీలించి, పనులు నిబంధనలకు అనుగుణంగా అమలు చేయాలని సంబంధిత సిబ్బందికి ఆదేశించారు. కూలీలకు తాగునీరు, విశ్రాంతి వంటి ప్రాథమిక సౌకర్యాలు కల్పించాలని, ఎన్ఎంఎంఎస్ ద్వారా హాజరు నమోదు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అపర్ణ, ఉపాధి హామీ పథక సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రొఫైల్ పబ్లిషర్స్ వారి అవార్డు పొందిన సాయి జీనియస్ హై స్కూల్

కోరుట్ల అర్బన్ , ప్రభాతవార్త :

ప్రొఫైల్ పబ్లిషర్స్ ముంబై వారు నోవోటెల్ కన్వెన్షణ్ హైదరాబాద్ లో నిర్వహించిన కార్యక్రమం లో పట్టణంలోని భీముని దుబ్బ లో గల సాయి జీనియస్ హై స్కూల్ వారి యొక్క కరికులం ను సమర్థవంతంగా అమలు చేయడం వల్ల దేశవ్యాప్తంగా జాతీయ స్థాయిలో ఉత్తమ పాఠశాలగా, ప్రిన్సిపాల్‌గా చౌకి సుధా రమేష్ అరుదైన గౌరవాన్ని అందుకున్నారు. ఇట్టి పురస్కారాన్ని హైదరాబాదులోని నోవిటాల్ కన్వెన్షన్ లో బహూకరించారు. ఈ సందర్భంగా కరెస్పాండంట్ రమేష్ చౌకి మాట్లాడుతూ అంకితభావం, విద్యా రంగంపై ఉన్న నిబద్ధత వల్ల ఈ ఘనత సాధ్యమైందని విద్యార్థుల సమగ్ర అభివృద్ధి, నాణ్యమైన బోధన విధానాలు, సృజనాత్మక, మా ఉపాధ్యాయిని, ఉపాధ్యాయుల విద్యా కార్యక్రమాల అమలులో వారి పాత్ర ప్రశంసనీయం అని "ఇది మా పాఠశాలకు గర్వకారణమన్నారు. ఈ ఘనతను సాధించడానికి సహకరించిన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేశారు. సుధా రమేష్ నాయకత్వంలో మరిన్ని విజయాలు సాధిస్తామని ఆశిస్తున్నాం" అని తెలిపారు. టీచింగ్, నాన్‌టీచింగ్ సిబ్బంది అందరూ కలిసి చౌకి సుధా రమేష్ శాలువా, జ్ఞాపికతో అభినందించారు.




## బంగారు పతకం సాధించిన శ్రీరాముల రోషిని

కోరుట్ల, ప్రభాతవార్త :

హనుమకొండ జిల్లాలో జేఎన్ఎస్ స్టేడియంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర సీనియర్, ఫెడరేషన్ కప్పులో భాగంగా అథ్లెటిక్స్ విభాగంలో 100 మీటర్ల మహిళ విభాగంలో కోరుట్ల పట్టణానికి చెందిన శ్రీరాముల రోషిని బంగారు పతకం సాధించింది. ఈ సందర్భంగా ఆమెను బిఆర్ఎస్ నాయకులు నీలి శ్రీనివాస్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బండారి శంకర్ గారు నీలి గంగారం, పుప్పాల నాగరాజు, జాప వేణు, బండారి శ్రీనివాసు, జీవన్, మనిసాయి, షణ్ముఖులు పాల్గొన్నారు.



## శ్రీ విశ్వబ్రాహ్మణ సంఘు ఎన్నికలో ఏకగ్రీవంగా అధ్యక్షుని ఎన్నిక

మేడిపల్లి ప్రభాతవార్త



మండలం లోని కొండాపూర్ గ్రామంలో విశ్వబ్రాహ్మణ సంఘ ఎన్నికలు నిర్వహించారు. అగ్యక్షునిగా ఉప్పులుటి ప్రశాంత్ ను, క్యాషియర్ గా శ్రీగాదె మోహనచారి ఎన్నికైనట్లు సంఘ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ మన కుల ఉన్నతి కోసం పాటుపడుతనని, సంఘాన్ని అన్నివిధాలుగా ముందు వరుసలో నిలబెడుతా నన్నారు. సంఘ సభ్యులకు ఎలాంటి సమస్యలు వున్నా తీరుస్తానని తెలిపారు. కొత్తగా ఎన్నికైన సభ్యులకు మండల అధ్యక్షులు అందె అశోక్, జిల్లా అధ్యక్షులు గిజు సత్యం అభినందనలు తెలిపారు..

## అరైవ్ అలీవ్ రోడ్డు సేఫ్టీ పై అవగాహన

గంగాధర,ప్రభాత వార్త :

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న రోడ్ సేఫ్టీ పై అవగాహన కార్యక్రమాన్ని గంగాధర మండలం మధుర నగర్ లోని శుభమస్తు ఫంక్షన్ హాల్లో నిర్వహించారు ఈ కార్యక్రమానికి చొప్పదండి నియోజకవ్నర్గ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పాల్గొన్నారు రోడ్డు ప్రమాదాలను తగ్గించడం ప్రజల్లో ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంపొందించడం ప్రధాన లక్ష ్యంగా ఈ కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు మహిళలకు హెల్మెట్లు పంపిణీ చేశారు డ్రైవర్లకు యూనిఫారాలు అందజేశారు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కరీంనగర్ రూరల్ ఏసీపి విజయకుమార్, చొప్పదండి సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ కుమార్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ చారి, ఎంపిడిఓ. డి రాము, తహసిల్దార్ అంబాటి రజిత, ఎస్సై వంశీకృష్ణ, చొప్పదండి ఎస్ఐ నరేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# సంక్షేమ వారోత్సవాలు సమర్థవంతంగా నిర్వహించాలి

## -రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు

**నిర్మల్ జిల్లా ప్రతినిధి: ఏప్రిల్ 18, ప్రభాతవార్త:**




రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజా పాలనప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా, ఈ నెల 20 వ తేదీ నుండి, 26 వ తేదీ వరకు 7 రోజుల పాటు సంక్షేమ వారాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, పలు శాఖల అధికారులతో సంక్షేమ వారం నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా ఈ నెల 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు ప్రభుత్వ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలు, ప్రభుత్వ వసతి గృహాలు, విద్యాలయాలలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని తెలిపారు. విద్యార్థులకు క్విజ్, పెయింటింగ్ లాంటి పోటీలు నిర్వహించాలని పేర్కొన్నారు. వసతి గృహాలలో మరమ్మత్తు పనులను చేపట్టాలని తెలిపారు. ప్రత్యేక నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని, వేసవి శిబిరం, బడిబాట కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. రైతు రిజిస్ట్రేషన్ వంద శాతం పూర్తి చేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, కలెక్టరేట్లోని సమావేశ మందిరం నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో ఈనెల 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు 7 రోజుల పాటు ప్రజా భాగంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలోని ఎస్సి, ఎస్టి, బిసి, మైనారిటీ గురుకులాలలో, వసతి గృహాలలో పారిశుధ్యం, మరమ్మత్తు పనులు చేపడుతామని తెలిపారు. విద్యార్థులకు వివిధ విభాగాలలో పోటీలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ప్రత్యేక నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, సిపిఓ జీవరత్నం, జిల్లా సంక్షేమ అధికారి వినూత్న, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖల అధికారులు దయానంద్, అంబాజీ, శ్రీనివాస్, మోహన్ సింగ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శంకర్, డీఈవో భోజన్న, జెడ్పి సీఈవో భాగ్యలక్ష్మి, డిఎంహెచ్వో రాజేందర్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారులు నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి

## -జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త**




వాహనదారులు రహదారి భద్రతా నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, గమ్యస్థానాలకు సురక్షితంగా చేరుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వేంపల్లి లో గల జిల్లా రవాణా శాఖ అధికారి కార్యాలయ ఆవరణలో అరైవ్ అలైవ్ లో భాగంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరానికి జిల్లా రవాణా అధికారి సిహెచ్. రంజిత్, అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో అరైవ్ అలైవ్ లో భాగంగా ఆటో, లారీల డ్రైవర్లకు వైద్య పరీక్షలు, కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో ప్రభుత్వ వైద్య కళాశాల, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులతో దాదాపు 200 మంది డ్రైవర్లకు పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్నవారికి మందులు, కంటి అద్దాలు అందించడం జరిగిందని తెలిపారు. రోడ్లపై ప్రయాణించే సమయంలో రక్షణ ముఖ్యమని, ప్రతి వాహనదారుడు లైసెన్స్ కలిగి ఉండాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారులో ప్రయాణించేవారు సీటు బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని తెలిపారు. వాహనం నడిపే సమయంలో వేగ పరిమితి అనుసరించాలని, మద్యం సేవించి, మొబైల్ మాట్లాడుతూ వాహనం నడపకూడదని తెలిపారు. ప్రజల రక్షణలో భాగంగా వాహనదారులు ఎలాంటి కంటి సమస్యలు లేకుండా చూసుకోవాలని, వాహనాలు నడిపే వారికి కంటిచూపు అత్యవసరమని, కంటి పరీక్షలు నిర్వహించిన వారిలో అవసరం ఉన్నవారికి శస్త్రచికిత్స చేయడం జరుగుతుందని తెలిపారు. రోడ్డు ప్రమాదం అంటే ఒక కుటుంబానికి జరిగే ప్రమాదమని తెలిపారు. జిల్లాలో రహదారులపై లైట్లు, బ్లైండ్ స్పాట్లను గుర్తించి తగు ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, సిగ్నల్ వ్యవస్థలను ఏర్పాటు చేసి వాహనాలను నియంత్రించడం జరుగుతుందని తెలిపారు. అనుభవానికి, ప్రమాదానికి సంబంధం లేదని, వాహనం నడిపి సమయంలో ఏకాగ్రతతో నడపాలని తెలిపారు. ప్రతి వాహనానికి సంబంధించి ధ్రువపత్రాలు కలిగి ఉండాలని, రాంగ్ రూట్ లో వాహనం నడపకూడదని తెలిపారు. తనిఖీలలో మద్యం సేవించి వాహనం నడుపుతూ దొరికినట్లైతే సంబంధిత వాహనదారుడి లైసెన్స్ సస్పెండ్ చేయడం జరుగుతుందని, 18 సంవత్సరాల వయసు నిండని వారు వాహనాలు నడపకూడదని, ఒకవేళ నడిపినట్లయితే వారి తల్లితండ్రులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగ విద్యార్థులను అన్ని రంగాలలో ప్రోత్సహించాలి

## -కలెక్టర్ హరిత

**కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి,ప్రభాతవార్త:**



దివ్యాంగ విద్యార్థులను అన్ని రంగాలలో ప్రోత్సహించాలని కలెక్టర్ హరిత అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని జన్కాపూర్ భవిత కేంద్రంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్.లలిత తో కలిసి దివ్యాంగ విద్యార్థులకు టీచింగ్, లర్నింగ్ మేటిరియల్ ను కలెక్టర్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు ప్రభుత్వం తరపున పూర్తి స్థాయి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. దివ్యాంగ విద్యార్థుల పట్ల నిరక్ష ్యల్లి వహించ కూడదని, వారు కూడా ఇతర విద్యార్థుల లాగే చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తున్నారని తెలిపారు. ఇటివల హైదరాబాద్ లో నిర్వహించిన ఆటల పోటిలలో జిల్లా క్రీడాకారులు మంచి ప్రతిభ కనబర్చారన్నారు. ఐఈఆర్పిలు దివ్యాంగ విద్యార్థులకు అందిస్తున్న సేవలు అభినం దనీయమన్నారు. ఈ కార్యక్రమములో ఆసిఫాబాద్ మండల విద్యా శాఖ అధికారి సుబాష్, విలీన విద్యా కోఆర్డినేటర్ శాంతికుమార్, ఐఈఆర్పి లు, దివ్యాంగ విద్యార్థులు, తల్లి దండ్రులు, పాల్గొన్నారు.

# సెయింట్ క్లేర్ పాఠశాలలో నాయకత్వ జ్యోతి ప్రజ్వలితం

**ఎన్టీపీసీ, ప్రభాతవార్త:**



ఎన్టీపీసీ పరిధిలోని సెయింట్ క్లేర్ హై స్కూల్లో నూతన విద్యార్థి నాయక మండలి ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉత్సాహభరితంగా నిర్వహించబడింది. విద్యార్థుల క్రమశిక్షణ, శ్రద్ధతో వేడుక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎన్టీపీసీ ప్రాజెక్టుల విభాగం జనరల్ మేనేజర్ బినోయ్ జోస్ హాజరై విద్యార్థులకు ప్రేరణాత్మక సందేశం అందించారు. గౌరవ అతిథులుగా సిస్టర్ అపోలెనా, ఫాదర్ రాయప్ప రెడ్డి పాల్గొని విద్యార్థులను అభినందించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రధానోపాధ్యాయులు రేవరెండ్ ఫాదర్ ఏ. డొమినిక్ విద్యార్థులకు నాయకత్వం బాధ్యతతో కూడినదని, క్రమశిక్షణతో ముందుకు సాగితే విజయాలు సాధ్యమని వివరించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన విద్యార్థి నాయకులు తమ విధులను నిజాయితీతో నిర్వహిస్తామని ప్రమాణం చేశారు. విద్యార్థుల నాయకత్వానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి భవిష్యత్తు విజయవంతం కావాలని అతిథులు ఆశీర్వదించారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో కార్యక్రమం విజయవంతమైంది.

# నూతన కమిటీ ఎన్నిక

**కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:**



మండలంలోని గంగారం గ్రామపంచాయతీ పరిధి ఉషన్న పల్లి గ్రామంలో ఉన్న అభయాంజనేయ స్వామి దేవాలయ నూతన కమిటీ ఎన్నికలు ఫార్మర్ ఐడిసి చైర్మన్ ఈదశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు అధ్యక్షులుగా గోనే సంజీవరెడ్డి, ఉపాధ్యక్షులు ముష్కే రవి, ప్రధాన కార్యదర్శి మంద రాజిరెడ్డి, సహాయ కార్యదర్శి అనుముల రాజిరెడ్డి, కోశాధికారి ముస్కు సతీష్, కార్యవర్గ సభ్యులుగా ముస్కు శ్రీనివాస్, కూస సతీష్, ముస్కు అశోక్, ఆవుల తిరుపతి, ముస్కు తిరుపతి, అనుముల సుధారాణి, బండారి సంపత్, పెంట రాయమల్లు ఆకారపు అశోక్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు ఘోర సంజీవరెడ్డి మాట్లాడుతూ నా మీద నమ్మకంతో పదవి బాధ్యత ఇచ్చినందుకు దేవాలయం అభివృద్ధికి శాసక్తుల కృషి చేస్తానని తెలిపారు ఆలయ నిర్మాణకర్త మాజీ ఐ డి సి చైర్మన్ ఈద శంకర్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు పురోహితులు అంబరీష్ శర్మ ముస్కు మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పెద్దకల్వలలో ఉపాధి హామీ పనుల పర్యవేక్షణ

## -కూలీలకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ

**పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:** పెద్దపల్లి మండలం పెద్దకల్వల గ్రామంలో శనివారం ఉపాధి హామీ పనులను సర్పంచ్ నర్ల కనకమ్మ పోలురాజు స్వయంగా పర్యవేక్షించారు. గ్రామంలో జరుగుతున్న పనుల నాణ్యతను, కూలీల హాజరును పరిశీలించిన అనంతరం, ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని కూలీలకు మజ్జిగ ప్యాకెట్లను వితరణ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున కూలీలు పనులు చేసుకునేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కూలీల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉంటూ, వారికి దాహార్తిని తీర్చేలా మజ్జిగ ప్యాకెట్లు అందించడం పట్ల స్థానికులు, కూలీలు సర్పంచ్ నర్ల కనకమ్మ పోలురాజుని అభినందించారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. గ్రామానికి చెందిన పలువురు అధికారులు, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# జిల్లా పెరిక కుల సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక

## జిల్లా అధ్యక్షునిగా దుండె మల్లేశం, జిల్లా అసోసియేట్ అధ్యక్షునిగా గోవిందుల ఆనంద్

**ముత్తారం, ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లా పెరిక (పురగిరి క్షత్రియ) కుల సంఘం సర్వసభ్య సమావేశం గోదావరిఖనిలో ఘనంగా జరిగింది. గౌతమీనగర్లోని ఎస్.ఎ బాంకెట్ హాల్లో ఈ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ పెరిక కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గటిక విజయ్ కుమార్, గౌరవ అధ్యక్షుడు మద్ద లింగయ్య, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కందుల సంధ్యారాణి, అసోసియేట్ అధ్యక్షుడు సుంకరి ఆనంద్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కీత విజయ్ కుమార్, ఇతర రాష్ట్ర స్థాయి నాయకులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుని గోదావరిఖనికి చెందిన దుండె మల్లేశం, జిల్లా అసోసియేట్ అధ్యక్షునిగా గోవిందుల ఆనంద్లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన



కార్యక్రమాన్ని శాలువాలతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ పెరిక కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గటిక విజయ్ కుమార్ మాట్లాడుతూ పెరిక కులస్తులు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా అన్ని రంగాల్లో ముందుండాలని, పెరిక కులస్తులు ఒకరికొకరు అండగా నిలవాలని అన్నారు. పెరిక కులస్తుల సమస్యల పరిష్కారం కోసం ముందుండి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ అధ్యక్షులు గాండ్ల చంద్రశేఖర్, రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు పోతరాజు అంజయ్య, ప్రధాన కార్యదర్శి మార్త రాజేశం, మంచిర్యాల అధ్యక్షులు బొడ్డు శంకర్, ముత్తారం మండల అధ్యక్షులు అక్కల నారాయణ, కుల బాంధవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రాలు ప్రారంభం

మల్లాపూర్,ప్రభాతవార్త:



వేసవి కాలం రాగానే భానుడి భగభగలకు ప్రజలు,బాటసారులు, ప్రయాణికులు అల్లాడిపోతుంటారని,వారి దాహార్తిని తీర్చేందుకు మల్లాపూర్ గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నాము అని సర్పంచ్ బిట్యాల లక్ష్మణ్ అన్నారు.అంబేద్కర్ కూడలి వద్ద, కొత్త బస్ స్టాండ్ లో రెండు చలి వేంద్రాలను పాలక వర్గం ఆధ్వర్యంలో శనివారం ప్రారంభించారు. వడదెబ్బ బారిన పడకుండా చలివేంద్రాల ఏర్పాట్లు చేసిన గ్రామ పంచాయతీ సేవా దృక్పథాన్ని చాటింది అని పలువురు ప్రయాణీకులు అన్నారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ సోమరెడ్డి, జూనియర్ అసిస్టెంట్ మనోహర్ రెడ్డి, బిల్ కలెక్టర్ జగన్, వార్డు సభ్యులు ముష్కరి రమేష్, కొంపెల్లి రాకేష్, అరికుప్పల చిన్న రాజం, ఏనుగు లక్ష్మీ, కదుర్క లక్ష్మీ రాజేందర్, శనిగారపు నరేష్, మహమ్మద్ షబ్బీర్, కాషవత్తుల గంగా రెడ్డి, పెద్దిరెడ్డి లక్ష్మణ్, ఉయ్యాల లక్ష్మణ్, సామాజిక కార్యకర్త ఏనుగు వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలో నాణ్యమైనవి

ప్రభాతవార్త చందుర్తి



చందుర్తి మండలం ఆశిరెడ్డిపల్లి ప్రాథమికోన్నత పాఠశాల ఆధ్వర్యంలో శనివారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు, బడి బాటలో భాగంగా ఉపాధి హామీ కూలీలు దగ్గరికి వెళ్లి ప్రభుత్వ పాఠశాల పనితీరును వివరించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బొజ్జ మల్లేశం మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య లభిస్తుందన్నారు, గ్రామంలో తల్లిదండ్రులంతా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని పిలుపునిచ్చారు. గ్రామ ప్రజల భాగస్వామ్యంతో పాఠశాలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించి, బడి బలోపేతంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అనేక రకాల వినూత్న కృత్యాలతో పిల్లల్లో సంపూర్ణ అభివృద్ధికి శ్రీకారం చుట్టడం జరుగుతుందన్నారు. పిల్లల్లో సృజనాత్మక ఆలోచన, ప్రశ్నించే తత్వం, విలువల విద్యను అందించడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల్ని స్థానికంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు రజిత, ఉపాధ్యాయులు సంపతి రమేష్, వార్డు సభ్యులు అనిల్ , రేణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## భూములు కోల్పోతున్న రైతులతో కలెక్టర్ సమావేశం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ జాతీయ రహదారి అయిన ఎన్ హెచ్ 63 లో భూములు కోల్పోతున్న రైతుల గ్రామాలు కు గోవులపూర్, మద్దునూర్, సిరివంచకోట, ప్రభుత్వం యశ్వంత్ రావు పేట గ్రామాలు బుగ్గరం మండలం మరియు స్తంభంపల్లి గ్రామం వెల్గటూర్ మండలం లో మొత్తం 397 అవార్డుల్లో కు ఆర్బిట్రేషన్ హియరింగ్ జరిగినది అందులో పలువురు పిటిషనర్ తరపున అడ్వకేట్లు మరియు జగిత్యా ఈ మధుసూదన్, ఎన్ హెచ్ 63 నేషనల్ హైవే పి మంచిర్యాల తరపున అడ్వకేట్ హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, కలెక్టరేట్ జి సెక్షన్ సూపరిండెంట్ ఉదయ్ కుమార్, మరియు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ రూల్స్ బ్రేక్ చేస్తే ప్రాణాలు బ్రేక్ అవుతాయి

డీసీపీ రామ్ రెడ్డి.. రోడ్డు భద్రతపై అవగాహన



**సుల్తానాబాద్, ప్రభాతవార్త:** ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించడం ప్రాణాలకు ముప్పని, రూల్స్ బ్రేక్ చేస్తే ప్రాణాలే బ్రేక్ అవుతాయని పెద్దపల్లి డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ బి. రామ్ రెడ్డి అన్నారు. సుల్తానాబాద్ మండల కేంద్రంలో నిర్వహించిన అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్లపై అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్, మద్యం సేవించి వాహనం నడపడం వంటి కారణాల వల్ల ప్రమాదాలు పెరుగుతున్నాయని తెలిపారు. ప్రతి డ్రైవర్ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాల్సి న అవసరం ఉందని సూచించారు. హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం ద్వారా ప్రమాదాల తీవ్రతను తగ్గించవచ్చని పేర్కొన్నారు. ప్రమాదం జరిగినప్పుడు గోల్డెన్ అవర్ లో తక్షణ వైద్యం అందితే ప్రాణాలను కాపాడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. అందుకే ప్రమాదాన్ని చూసిన వారు ఆలస్యం చేయకుండా బాధితులను సమీప ఆసుపత్రికి తరలించాలని సూచించారు.కార్యక్రమంలో భాగంగా డ్రైవర్లకు రక్షణాత్మక డ్రైవింగ్ విధానాలపై అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నియంత్రణ మెరుగుపరిచేందుకు ముఖ్య కూడళ్ల వద్ద సిగ్నల్ బోర్డులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారికి అవగాహన కల్పించేందుకు హెల్మెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐ సుబ్బారెడ్డి,ఎస్సై చంద్రకుమార్,జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్,మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు,వైస్ చైర్పర్సన్ అంతటి పుష్పలత, మున్సిపల్ కమిషనర్ రమేష్, వాహనదారులు,డ్రైవర్లు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## మహిళా బిల్లును అడ్డుకోవడం ఆడబిడ్డల ఆత్మగౌరవానికి దెబ్బ

పెద్దపల్లి, ప్రభాతవార్త:



మహిళా బిల్లును అడ్డుకోవడం ఆడబిడ్డల ఆత్మగౌరవానికి దెబ్బ అని భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం అన్నారు. మహిళా సాధికారత గురించి వేదికల మీద గంభీర ఉపన్యాసాలు ఇచ్చే కాంగ్రెస్ పార్టీ, ఇండియా కూటమి నాయకుల అసలు రంగు పార్లమెంటు సాక్షిగా బయటపడిందని విమర్శించారు. మహిళా శక్తి వందన అధినియం బిల్లు పట్ల విపక్షాల వైఖరి చూస్తుంటే అది మహిళా వ్యతిరేక కూటమి అని స్పష్టమవుతోందని మండిపడ్డారు. దేశ జనాభాలో సగభాగం ఉన్న మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ తీసుకున్న చారిత్రక నిర్ణయాన్ని అడ్డుకోవడం అక్షరాలా మహిళలకు చేసిన ద్రోహం అని ధ్వజమెత్తారు. విపక్షాల మొండి వైఖరి వల్ల దేశ మహిళలు తమ హక్కులను కోల్పోయారని, వారు అడ్డుకుంది బిల్లును కాదు ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ, హోం శాఖ మంత్రి అమిత్ షా ప్రతిపక్షాలు లేవనెత్తిన ప్రతి ప్రశ్నకు నిండు సభలో స్పష్టతతో సమాధానమిచ్చినా, కేవలం రాజకీయ లబ్ధి కోసమే ఈ బిల్లును అడ్డుకున్నారని ఆరోపించారు. అధికారంలో ఉన్నప్పుడు నిర్లక్ష్యం చేసిన కాంగ్రెస్, ఇప్పుడు కూడా కుట్రపూరితంగా ఆటంకాలు కలిగిస్తోందని, వీరికి విచ్ఛిన్నకర రాజకీయాలే ముఖ్యమని ధ్వజమెత్తారు. మహిళా శక్తికి అడ్డుకట్ట వేయాలని చూస్తున్న ప్రతిపక్షాలకు 2029 ఎన్నికల్లో మహిళలు తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని హెచ్చరించారు.




## హిందూ స్మశాన వాటికను సుందరంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి



**మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:** మెట్ పల్లి లోని హిందూ స్మశాన వాటికను సుందరంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని వెల్లుల్ల రోడ్డు స్మశాన వాటిక ముందు నూతన సీసీ రోడ్డుకు శ్రీకారం చుట్టారు. మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పురపాలక సంఘం ఫండ్ నుండి సీసీ రోడ్డును నిర్మిస్తున్నామని తెలిపారు. స్మశాన వాటిక అభివృద్ధికి నూతన పాలక మండలి అందరి సహకారంతో అభివృద్ధి కోసం చర్యలు తీసుకుంటామని చెప్పారు. అలాగే ఎండాకాలంలో ప్రజలకు నీటి ఎద్దడి సమస్యలు రాకుండా ప్రత్యేక చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ బొడ్ల ఆనంద్,నాయకులు ధర్మపురి వేణు, జక్కం బాబు, దీకొండ విష్ణు, డీఈ నాగేశ్వరరావు, ఏఈ దీపక్, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు మైలారపు రాము తదితరులు పాల్గొన్నారు.

## గృహ గణన సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

**రెవెన్యూ డివిజన్ అధికారి నరసింహారావు.**



**మెట్‌పల్లి, ప్రభాతవార్త:** భారత జనాభా గణనలో భాగంగా మొదటి విడతలో చేపట్టనున్న గృహ గణన సర్వే పకడ్బందీగా నిర్వహించాలని మెటుపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి నరసింహా రావు అన్నారు. మండలంలోని వెల్లుల్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గృహ గణన(హౌస్ లిస్టింగ్,హౌస్ సెన్సస్) శిక్షణ తరగతులను, ఎన్యూమరేటర్,సూపర్ వైజర్లకు మొదటి విడత మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని శనివారం ఆర్డీవో నరసింహా రావు ప్రారంభించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్క ఎన్యూమరేటర్ మే11 నుండి జూన్9 మధ్య విధిగా గృహ సందర్శన చేసి గృహ స్థితి గతులు,సౌకర్యాలకు సంబంధించిన 33 ప్రశ్నల సమాచారాన్ని తెలుసుకొని ఆన్లైన్ లో అప్లోడ్ చేయవలసి ఉంటుందని తెలిపారు.ఈకార్యక్రమంలో తహసీల్దార్ నీత,సర్పంచ్ గూడూరు తిరుపతి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి,రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు ఉమేష్,కాంతయ్య,స్టాటిస్టికల్ ఆఫీసర్ గంగారెడ్డి,ఫీల్డ్ ట్రైనర్స్ రాజేందర్,నరసింహా చారి,గ్రామపాలనాధికారులు నాగరాణి,రాజేశం, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 20 నుండి ఓపెన్ స్కూల్ పరీక్షలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ఈ నెల 20వ తేదీ నుండి ప్రారంభం కానున్న తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ పరీక్షల నిర్వహణకు జిల్లా విద్యాశాఖ అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది.జిల్లాలో ఓపెన్ పదవ తరగతి పరీక్షలకు 659 మంది విద్యార్థులు, ఇంటర్మీడియట్ పరీక్షలకు 980 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. పరీక్షల నిర్వహణ కోసం 10వ తరగతి విద్యార్థులకు 4 పరీక్ష కేంద్రాలను, ఇంటర్మీడియట్ విద్యార్థుల కోసం 5 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి అన్ని సెంటర్లలో తగిన మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని సంబంధిత చీఫ్ సూపరిండెంట్లకు, డిపార్ట్మెంటల్ అధికారులకు మార్గదర్శకాలను,నియమాలను సూచించారు. ఈ పరీక్షల నిర్వహణ కోసం మొత్తం 99 మంది ఇన్విజిలేటర్లను నియమించారు.ఎట్టి పరిస్థితుల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని డీఈఓ ఆదేశించారు. కాలనిర్ణయ పట్టిక ప్రకారము సంబంధిత స్టోరేజ్ పాయింట్ల నుండి ప్రశ్న పత్రాలను అత్యంత జాగ్రత్తగా పరీక్ష కేంద్రాలకు తీసుకువెళ్లాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

## పార్టీ ఆవిర్భావం విజయవంతం చేయాలి

### మండల జాగృతి నాయకులు కూర సురేష్ పటేల్

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఏర్పడే రాజకీయ పార్టీ ఆవిర్భావాన్ని విజయవంతం చేయాలని మండల జాగృతి నాయకులు కూర సురేష్ పటేల్ పిలుపునిచ్చారు. శనివారం గంభీరావుపేట మండల కేంద్రంలో జాగృతి ఆవిర్భావ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 25 న మేడ్చల్ జిల్లా మునీరాబాద్ లోని అద్వయ కన్వెన్షన్ లో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో నూతన రాజకీయ పార్టీ ఆవిర్భావం జరనున్నట్లు తెలిపారు. సామాజిక తెలంగాణ ధ్యేయంగా మహిళలు, విద్యార్థులు, యువకులకు పార్టీ పరంగా పెద్దపీట వేయనున్నట్లు వెల్లడించారు. నీళ్లు, నిధులు, నియామకాలు గత ప్రభుత్వంలోని ప్రజలకు సంపూర్ణంగా అందలేదని తెలంగాణ రాష్ట్ర జాగృతి అధ్యక్షురాలు కవిత ఏర్పాటు చేసే పార్టీ ద్వారా ప్రతి ఒక్కటి సాధించుకునే



అవకాశం కలుగుతుందని అన్నారు. పార్టీ ఆవిర్భావంలో మండల స్థాయి నుండి మహిళలు, యువకులు మేధావులు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని పార్టీకి మద్దతుగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా జాగృతి ఉపాధ్యక్షులు వర్ధ సతీష్ ఎల్లారెడ్డిపేట మండల ఇన్చార్జి కదిరే భాస్కర్ గౌడ్, ముస్తాబాద్ ఇంచార్జ ఎడ్ల రమేష్, మండల నాయకులు, ఓరుసు అశోక్, ఎర్ర నరసయ్య, రంగారావు, నాయకపు స్వామి లతోపాటు తదితరులు పాల్గొన్నారు

## హిందూ మహా సమ్మేళన కరపత్రం ఆవిష్కరణ

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

గంభీరావుపేట మండల కేంద్రంలోని గాయత్రి ఫంక్షన్ హాల్ లో ఈనెల 21 న తలపెట్టిన హిందూ మహా సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కమిటీ అధ్యక్షులు రాచర్ల పార్థసారధి శర్మ పిలుపునిచ్చారు. శనివారము మండల కేంద్రంలోని రామాలయం ఆవరణలో మహా సమ్మేళన కరపత్రాన్ని కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. హిందూ సమాజాన్ని చైతన్యవంతం, సమైక్యపరిచి దేశాన్ని విశ్వ గురువుగా నిలపాలనే లక్ష్యంతో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వివరించారు. మహా సమ్మేళనం ద్వారా సామూహిక గోపూజ, సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం, చిన్నారుల సాంస్కృతిక కళా ప్రదర్శన నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.



అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. సాయంత్రం నాలుగు గంటల నుండి కార్యక్రమాలు కొనసాగనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్లు గారి పద్మ, ఆలయ పూజారి వేణు చారి, మా స్వచ్ఛంద సంస్థ నాయకులు మల్లు గారి నర్సా గౌడ్ లతోపాటు పలువురు పాల్గొన్నారు

## నాలుగు ఈఎంఐలు కట్టలేదని.. దివ్యాంగుడి ఇంటికి తాళం!

**సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త:**

రాజన్న సిరిసిల్ల జిల్లా లో ఇందిరానగర్‌కు చెందిన బోగం గోపాల్ నాలుగేళ్ల క్రితం కరీంనగర్ ఐకేఎఫ్ బ్యాంకులో రూ. 8 లక్షల లోన్ తీసుకున్నాడు. షుగర్ వ్యాధితో ఏడాది క్రితం ఆయన కాలు కోల్పోయినా కుటుంబ సభ్యులు క్రమం తప్పకుండా వడ్డీ కడుతున్నారు.

అయితే, కేవలం నాలుగు ఈఎంఐలు పెండింగ్ ఉండటంతో నిన్న ఇంటికొచ్చిన బ్యాంకు సిబ్బంది మోసపూరితంగా వ్యవహరించారు. "కేవలం వీడియో తీసుకుంటాం" అని నమ్మించి వారిని బయటకు రప్పించి, ఇంటికి తాళం వేసి నోటీసులు అంటించి వెళ్లిపోయారు. దీంతో రోడ్డున పడ్డ బాధిత



కుటుంబానికి స్థానికులు టెంట్ వేసి ఆశ్రయం కల్పించగా, అనంతరం విషయం తెలుసుకున్న బంధువులు వారిని ఎల్లారెడ్డిపేటకు తీసుకెళ్లారు. కనీస కనికరం లేకుండా ప్రవర్తించిన బ్యాంకు సిబ్బందిపై చర్యలు తీసుకుని, బాధిత కుటుంబానికి కలెక్టర్ తక్షణమే న్యాయం చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.

## మహిళా బిల్లును అడ్డుకుంటే సహించేది లేదు

### సిరిసిల్లలో కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మ దహనం

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**

చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన బిల్లును వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్ పార్టీ వైఖరిని నిరసిస్తూ భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా శ్రేణులు నిరసన వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో శనివారం కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా పెండింగ్‌లో ఉన్న మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఆమోదింపజేసి మహిళా సాధికారతకు బాటలు వేసిందని కొనియాడారు. రాజకీయ స్వార్థంతో ప్రతిపక్షాల కూటమి ఈ బిల్లుపై విషం



చిమ్మడం వారూ మహిళా వ్యతిరేక ధోరణికి నిదర్శనమని మండిపడ్డారు . దేశాభివృద్ధిలో సగభాగంగా ఉన్న మహిళలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించాలనే సంకల్పంతో కేంద్రం అడుగులు వేస్తుంటే ఓటు బ్యాంకు రాజకీయాల చేస్తున్నారన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో పలం అన్నపూర్ణ, వైశాలి, దాసరి పూర్ణిమ, అనసూయ, జయశ్రీ తదితరులు పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించాలి

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**

ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. యాసంగి సీజన్ ధాన్యం కొనుగోళ్లపై వివిధ శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ రైస్ మిల్లర్ల నుంచి ప్రభుత్వ నిబంధనల ప్రకారం బ్యాంక్ గ్యారంటీ తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో టెంట్లు, తాగునీరు, విద్యుత్ వసతి కల్పించాలని, టార్పాలిన్లు, ప్యాడీ క్లీనర్లు, తూకం వేసే యంత్రాలు అందుబాటులో పెట్టాలని ఆదేశించారు. నిర్దేశించిన విధంగా కొనుగోళ్లు చేయాలని సూచించారు. కూలీలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని తెలిపారు . రైతులు తాము కష్టపడి పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని పిలుపు నిచ్చారు. రైతులు తమ ధాన్యాన్ని తాలు, తప్ప లేకుండా కేంద్రాలకు తరలించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల ఆన్లైన్ ప్రక్రియ, మిల్లుల కేటాయింపు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, డీఆర్డీఓ గీత, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి బుచ్చిబాబు, పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ నరసింహ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, సహకార అధికారి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



# సిరిసిల్ల వార్త

## అంగన్ వాడి టీచర్లకు మొబైల్ ఫోన్ల అందజేత

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



మండలంలోని ఆయా గ్రామాలలో పని చేస్తున్న అంగన్వాడీ ఉపాధ్యాయులకు స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ శనివారం స్మార్ట్ ఫోన్లను అందించారు. మండల పరిషత్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన పంపిణి కార్యక్రమానికి అయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ టీచర్లకు ఆన్లైన్ పనులు రోజు రోజుకు పెరుగుతున్న దృష్ట్యా అందించడం జరిగిందన్నారు. అనంతరం మండల కేంద్రములో మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సురేష్, ఎంపిడివో శశికళ, సిడిపివో ఉమారాణి, సర్పంచులు రాజు, విజయ్, భాస్కర్ రెడ్డి, నాయకులు మహేందర్ రెడ్డి, ఎలగందుల ప్రసాద్, పసుల వెంకట్, అంగన్ వాడి సూపర్ వైజర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మిత్రపక్షాల తీరు నిరసిస్తూ బిజెపి ధర్నా రాస్తారోకో



**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టగా కాంగ్రెస్ మిత్ర పక్షాలు బిల్లుల అడ్డుకోవడాన్ని నిరసిస్తూ బిజెపి నాయకులు ధర్నా రాస్తారోకో నిర్వహించారు. మండల బిజెపి అధ్యక్షుడు కోడె రమేష్ అధ్యక్షతన బిజెపి నాయకులు కళ్లకు గంతలు కట్టుకొని శనివారము గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై బైఠాయించారు. మిత్రపక్షాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. బిజెపి చరిత్రాత్మక నిర్ణయంతో మహిళలకు 33!! రిజర్వేషన్ బిల్లు ను వ్యతిరేకించడం మహిళల సాధికారతను అడ్డుకోవడమే అని ప్రతిపక్షాలు తీరును తీవ్రంగా ఖండించారు. దశాబ్దాలుగా మహిళలు రాజకీయాల్లో తగిన ప్రాతినిధ్యం కోసం పోరాడుతుంటే, విపక్షాలు మాత్రం తమ స్వార్థ రాజకీయాల కోసం ఈ బిల్లును అడ్డుకోవడం దురదృష్టకరమన్నారు. సంకుచిత రాజకీయాలను పక్కనబెట్టి, మహిళల హక్కులను గౌరవిస్తూ బిల్లుకు మద్దతు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజాస్వామ్యంలో మహిళలు వారికి తగిన సమాధానం చెప్తారని హెచ్చరించారు. రానున్న రోజులలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మహిళా బిల్లును ఆమోదం పొందే వరకు వదిలి పెట్టారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ముస్తఫా నగర్, పొన్నాలపల్లి గ్రామ సర్పంచ్ లు బండ సుకన్య, పొన్నాల మహేష్, మహిళా మోర్చా అధ్యక్షురాలు జమున, కోడె స్వప్న, సీనియర్ నాయకులు పత్తి స్వామి, డాక్టర్ సత్యనారాయణ, సర్వోత్తమ్, బండ దేవయ్య, కృష్ణ కాంత్ యాదవ్, దేవేందర్ యాదవ్, చంద్రం, మల్లేష్ గౌడ్, నవీన్ లతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు

# డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఎమ్మెల్యేకు ఏటీఎంగా మారాయి

- 20 నెలలుగా కాంగ్రెస్‌లో ఇబ్బంది పడ్డాను
- ఈనెల 20న బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నా
- మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు ఏటీఎం గా మారాయాన్ని మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారుజగిత్యాల పట్టణంలోని దేవిశ్రీ గార్డెన్లో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలు నాయకులతో శనివారంఈ నెల 20 న నిర్వహించే కెసిఆర్ బహిరంగ సభ సన్నాహక సమావేశం ఎమ్మెల్సీ ఎల్ రమణ పల్లా రాజేశ్వర్ రెడ్డి చైర్మన్ దావ వసంత తోనిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ నాలుగు దశాబ్దాల పాటు కాంగ్రెస్ పార్టీకి సేవలందించిన. 20 నెలలుగా తీవ్ర మానసిక క్షోభ అనుభవించిన. ప్రజా సంక్షేమం కోసం పాటుపడే కెసిఆర్ సారథ్యంలో పనిచేసే అవకాశం లభించడం నా అదృష్టంగా భావిస్తున్న. ప్రజల ఆకాంక్ష మేరకు ఈనెల 20న కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ లో చేరబోతున్న. కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైంది. రేవంత్ రెడ్డి పోవాలి కేసీఆర్ రావాలి కాంగ్రెస్ పోవాలి టిఆర్ఎస్ రావాలి అనేది ప్రజల నానుడిగా మారింది. తెలంగాణ ఉద్యమకారుడిగా తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మానం కోసం కేసీఆర్ అహర్నిశలు కృషి చేశారు. పాలనాపరణ పరమైన సౌలభ్యం తో పాటు ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు నూతన జిల్లాలు ఏర్పాటు చేశారు. భారత రాజ్యాంగం ప్రజలకు కల్పించిన హక్కులను అమలు చేసేందుకు విద్య వైద్య సదుపాయాలను మెరుగుపరిచేందుకు కృషి చేశారు. జిల్లాకు వైద్య కళాశాల ఏర్పాటు చేయడంతో పాటు మెరుగైన వసతుల కల్పన కు కృషి చేశారు. తెలంగాణలోని ప్రతి పల్లె కు నాణ్యమైన విద్యనందించాలనే లక్ష్యంతో గురుకుల పాఠశాలలను ప్రారంభించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గురుకుల పాఠశాలలో మౌలిక వసతులు మెరుగుపరచాల్సింది పోయి, నిరక్ష ్యం చేశారు.గురుకుల పాఠశాలలకు శాశ్వత భవనాలు నిర్మించడంతోపాటు మెరుగైన సౌకర్యాలు ఏర్పాటు చేస్తే కేసిఆర్ కు పేరు వస్తుందనీ ఇంటర్నేషనల్ స్కూల్ పేరిట కాలయాపన చేస్తున్నారు. రైతులకు పెట్టుబడి సాయం కింద కేసీఆర్ రైతుబంధు పేరిట ఎకరానికి 10000 అందిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం 15000 అందిస్తుందని హామీ ఇచ్చి, రేవంత్ రెడ్డి రైతు భరోసా మూడు పంటలకు ఎగొట్టారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో పెన్షన్ 200 ఇస్తే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కెసిఆర్ పెన్షన్ పదింతలు చేసి రెండు వేలకు పెంచారు.రేవంత్ రెడ్డి పాలనలో ఆయన కేబినెట్ మినహా రాష్ట్రంలోని అన్ని వర్గాలు దోపిడికి గురి అయ్యాయి. ఇల్లు లేని నిరుపేదల కోసం జగిత్యాల పట్టణానికి నాలుగు వేల డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటీ ఆర్ మంజూరు చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల జగిత్యాల ఎమ్మెల్యేకు ఏటీఎంగా మారాయి. రాబోయే రెండేళ్ల ప్రజల పక్షాన నిలబడి పోరాడుతాం. ఆనాడు జగిత్యాలలో రైతులు, రైతు కూలీలు,కార్మిక, కర్షకులతో నిర్వహించిన జగిత్యాల జైత్రయాత్ర యావత్ సమాజాన్ని మేల్కొల్పితే, నేడు జగిత్యాల లో కెసిఆర్ బహిరంగ సభ జైత్రయాత్ర యావత్ తెలంగాణ సమాజాన్ని జాగృతం చేస్తుంది. తెలంగాణ రాష్ట్ర భవిష్యత్ దిక్సూచి కెసిఆర్ అని కొనియాడారు. రాష్ట్రంలో రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే. నాలుగు దశాబ్దాలుగా సేవలందించిన కాంగ్రెస్ పార్టీ రాజకీయంగా ఇబ్బంది పెడితే.. కేసీఆర్ తో కల్సి నడిచే అవకాశం కల్పించి, తనకు చేయూతనిచ్చిన కేసీఆర్కు రుణపడి ఉంటాను.కెసిఆర్ బహిరంగ సభను జయప్రదం చేసేందుకు ఊరు ఊరు తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు లక్ష్యంగా సమష్టిగా కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు జి.ఆర్ దేశాయ్ తదితరులు పాల్గొన్నారు

# ఈ ఆర్థిక సంవత్సరంలో అనుకున్న లక్ష్యాలతో ముందుకు వెళ్ళాలి

-లక్ష్యాల సాధనలో రాజీ పడొద్దు

-డి ఆర్ డి ఓ యం. రఘువరన్

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా గ్రామీణ భివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి నిర్దేశించుకున్న లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించేందుకు పక్కా ప్రణాళికలతో ముందుకు వెళ్లాలని జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి యం. రఘువరణ్ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కేంద్రంలోని జిల్లా సమాఖ్య సమావేశ మందిరంలో ఏపీఎంలు,మండల సమాఖ్య అధ్యక్షురాళ్లతో నిర్వహించిన ప్రత్యేక సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు.గత ఆర్థిక సంవత్సరంలో లక్ష్యాలను వంద శాతం పూర్తి చేశామని గుర్తు చేస్తూ,అదే స్ఫూర్తితో ఈ ఏడాది కూడా పనిచేయాలన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో నిర్మాణంలో ఉన్న గ్రామ సమాఖ్య భవనాలను త్వరితగతిన పూర్తి చేయాలని,జిల్లా సమాఖ్య నూతన భవనం పూర్తయ్యేలా సభ్యులు చొరవ చూపాలని సూచించారు.అనంతరం జిల్లా అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ పి. సునీత మాట్లాడుతూ బ్యాంక్ లింకేజి, స్త్రీనిధి, మార్కెటింగ్, ఫామ్,నాన్ ఫామ్ కార్యక్రమాలతో పాటు లోకోస్ యాప్ అప్డేషన్ వంటి ఆన్లైన్ ప్రక్రియలను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని ఆదేశించారు.యూబీఐ బ్యాంక్ ఆధ్వర్యంలోని ఆర్.సె.టి ద్వారా గ్రామీణ మహిళలకు అందిస్తున్న ఉచిత శిక్షణల గురించి క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని కోరారు.కాగా కొడిమ్యాల మండల ఎం.ఎస్.సి.సి కమల కుమార్తె వేదశ్రీ ఖితిమ్మరాజుపల్లి టి విఖి చిత్రంలో కథానాయికగా నటించినందుకు గుర్తింపుగా, కమలను అధికారులు శాలువా,జ్ఞాపికతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా డిపియంలు రమేష్,నాగేశ్వర్ రావు,స్త్రీనిధి ఆర్.ఎం రామ్ నారాయణ,ఆర్.సె.టి డైరెక్టర్ గాంధీ,ఏపీఎంలు గంగాధర్,శ్రీనివాస చక్రవర్తి, త్రివేణి,హుస్సేన్,జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు డి. సరోజన,కార్యదర్శి ఆమనీ,అన్ని మండలాల ఏపీఎంలు,మండల సమాఖ్య అధ్యక్షురాళ్లు జిల్లా డిపియం లు రమేష్,నాగేశ్వర్ రావు,జిల్లా స్త్రీనిధి రీజినల్ మేనేజర్ రామ్ నారాయణ,ఆర్. సె.టి. డైరెక్టర్ గాంధీ,జిల్లా ఎపియంలు వి గంగాధర్, కే. శ్రీనివాస చక్రవర్తి, త్రివేణి, హుస్సేన్,డి.యం.జీ. లు యం.దాస్, సంతోష్,దేవయ్య,సీ. సీ. కే. సత్యనారాయణ జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు డి. సరోజన,కార్యదర్శి ఆమనీ,అన్ని మండలాల ఎపియం లు,మండల సమాఖ్య అధ్యక్షురాళ్లు, జిల్లా సమాఖ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత సమాజమే లక్ష్యం

-అంతర్గంలో ప్లాస్టిక్ నిర్మూలనపై అవగాహన

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ అంతర్గంలో గ్రామంలో మారుతున్న కాలంతో పాటు పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని శనివారం రోజున ప్లాస్టిక్ నిర్మూలనపై గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ప్రదర్శన నిర్వహిస్తూ ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనర్థాలను వివరించారు.ప్లాస్టిక్ వాడకం వల్ల భూసారం దెబ్బతినడమే కాకుండా పశుపక్షాదులకు మానవ ఆరోగ్యానికి కలిగే ముప్పును కళాబృందం వారు తమ పాటల ద్వారా ప్రజలకు వివరించారు.గ్రామ ప్రజలు నిత్యం వాడే ప్లాస్టిక్ కవర్ల స్థానంలో గుడ్డ సంచులను వాడాలని పర్యావరణాన్ని కాపాడుకోవాలని వారు ఆకర్షణీయమైన రీతిలో వివరించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ నోముల రమ్య శేఖర్ రెడ్డి!!మాట్లాడుతూ అంతర్గం గ్రామాన్ని ఆదర్శవంతమైన ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు గ్రామస్తులందరూ సహకరించాలని కోరారు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం ద్వారానే భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించగలమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమాదేవి, ఉపసర్పంచ్ గోడిసేల లక్ష్మణ్ గౌడ్,ఎంపీవో కె. రవిబాబు,పంచాయతీ కార్యదర్శి సంతోష్,ఐకెపి సిబ్బంది పావని,విజయ,ఎంఎల్ హెచ్ పి కావ్య, గ్రామ వార్డు సభ్యులు,ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







## జగిత్యాల వార్త

# హైకోర్టు జడ్జిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్పీ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లాకోరుట్ల పట్టణానికి మం జూరు చేసిన అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టును ప్రారంభించేందుకు కోరుట్లకు విచ్చేసిన గౌరవ హైకోర్టు జడ్జి రేణుక యారని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేను అందజేశారు

# బాల్య వివాహాలపై అవగాహన సదస్సు



**కొడిమ్యాల, ప్రభాతవార్త:** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం అప్పారావుపేట గ్రామంలోని గ్రామపంచాయతీ ఆవరణలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ సుధారాణి మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండని అమ్మాయికి, 21 సంవత్సరాలు నిండని అబ్బాయికి వివాహం చేయడం చట్టపరంగా నేరమని స్పష్టం చేశారు. అలాంటి వివాహాలు నిర్వహించిన వారికి రెండు సంవత్సరాల వరకు జైలు శిక్షతో పాటు లక్ష రూపాయల వరకు జరిమానా విధించబడుతుందని వివరించారు. సఖి కేంద్రం కౌన్సిలర్ గౌతమి మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల బాలికల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందని, ఆరోగ్య సమస్యలు, విద్యలో అంతరాయం వంటి అనేక నష్టాలు కలుగుతాయని తెలిపారు. బాల్య వివాహాల నిషేధ చట్టం2006, తదితర చట్టాలపై అవగాహన కల్పించారు. అలాగే అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగపడే టోల్‌ఫ్రీ నంబర్లు 1098, 181, 1930, 14567, 100 గురించి కూడా ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ ప్రజలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# సరస్వతి శిశు మందిర్ విద్యార్థులకు ట్రాఫిక్ నియమ నిబంధనల గురించి పరీక్ష

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:




పట్టణంలో సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సందర్భంగా రోడ్డు భద్రత సంబంధించి శిశు మందిర్ విద్యార్థిని విద్యార్థులచే ట్రాఫిక్ నియమ నిబంధనలు, భద్రత గురించి పరీక్షలు నిర్వహించడం జరిగినది అందులో భాగంగా ఉత్తమంగా వ్రాసిన ముగ్గురు విద్యార్థులకు బహుమతులు అందజేసారు. ఇట్టి కార్యక్రమంలో డిపో మేనేజర్ కే కల్పన స్టేషన్ మేనేజర్ బి రవీందర్ రావు, పాఠశాల ప్రిన్సిపాల్ రాజేందర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాటారం సభను సక్సెస్ చేయాలి

**సీఎం రేవంత్ రెడ్డి పర్యటనకు భారీ ఏర్పాట్లు**

**కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి**

**వెలిచాల రాజేందర్ రావు**

*కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:*

ఏప్రిల్ 20వ తేదీ సోమవారం కాటారం మండలం కస్తూరిపల్లి గ్రామంలో నిర్వహించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభను ఘనంగా విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పిలుపునిచ్చారు. కరీంనగర్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ కార్పొరేటర్లు, ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో సభకు తరలిరావాలని కోరారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో కలిసి మేడిగడ్డ కాళేశ్వరం ప్రాజెక్టును సందర్శించ నున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసిన కాళేశ్వరం ప్రాజెక్టులో లోపాలు వెలుగుచూశాయని, అవినీతి కారణంగా ప్రాజెక్టు నష్టపోయిందని ఆరోపించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం పూర్వ పాలకుల తప్పులను సరిదిద్దుతూ అభివృద్ధి, సంక్షేమానికి సమాన ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు మరమ్మ త్తులకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ముఖ్యమంత్రి ప్రత్యక్షంగా పరిశీలనకు వస్తున్నారని చెప్పారు. అనంతరం కాటారం సభలో ముఖ్యమంత్రి పాల్గొని ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నారని తెలిపారు. అదే వేదికపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి రైతులకు రెండో విడత రైతు భరోసా నిధులను విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. సభకు దాదాపు 200 వాహనాల ద్వారా కార్యకర్తలను తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు రాజేందర్ రావు తెలిపారు. కాంగ్రెస్ శ్రేణులు ఏకగ్రీవంగా పాల్గొని సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.



# విస్డం స్కూల్లో చిన్నారుల గ్రాడ్యుయేషన్ డే

*చిగురుమామిడి, ప్రభాత వార్త :*

చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామం లోని విస్డం ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం రోజున చిన్నారుల గ్రాడ్యుయేషన్ డే వేడుకలు నిర్వహించినట్లు పాఠశాల కరస్పాండెంట్ కంది సంధ్య, ప్రిన్సిపాల్ మోర సత్యనారాయణలు తెలిపారు. వేడుకల్లో భాగంగా ప్రీ ప్రైమరీ, కేజీ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు చిన్నారుల్లో ఎనలేని ఆనందాన్ని నింపాయి. గ్రాడ్యుయేషన్ డే లో గౌన్లు, టోపీలు ధరించి సర్టిఫికెట్లు అందుకున్నారు. ఈ సందర్భంగా కరెస్పాండెంట్, ప్రిన్సిపాల్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉత్తమమైన విద్యను అందించడమే లక్ష్యంగా తమ విస్డం స్కూల్ యాజమాన్యం నిత్యం పనిచేస్తుందని తెలిపారు. తమ పాఠశాల లో చదివే ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తిస్తూ, కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకోవాలని, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకొని, ప్రాథమిక విద్యకు ఇలాంటి కార్యక్రమాలు పునాదులు వేస్తాయన్నారు. విద్యార్థుల్లో దాగివుండే ప్రతిభను వెలికి తీయడం లో ఉపాధ్యాయుల కృషిని ఈ సందర్భంగా అభినందించి సర్టిఫికెట్లను అందజేశారు. చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో తోట రమేష్, ప్రవీణ, అప్పాల రమేష్, ఎంర్ర రాజు, బోలిశెట్టి సురేష్, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా తిమ్మాపూర్ ఉప మండల హిందూ సమ్మేళనం....

*తిమ్మాపూర్, ప్రభాత వార్త :*

తిమ్మాపూర్ లోని రామకృష్ణ కాలనీ గ్రామపంచాయతీ సుభాష్ నగర్ లో శనివారం సాయంత్రం శ్రీ అనంత పద్మనాభ స్వామి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సమ్మేళన కార్యక్రమానికి ప్రధాన వక్తగా హాజరైన కరీంనగర్ విభాగ్ శారీర ప్రముఖ్ చమల కిరణ్ జీ,, రాష్ట్ర సేవికా సమితి శారీరక్ ప్రముఖ్ లెక్కల రమ లు మాట్లాడుతూ సమాజంలో కులాల పేరుతో పెరుగుతున్న విభజన తో హిందువులకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని , హిందూ సమాజం ఐక్యంగా ఉన్నప్పుడే దేశం , ధర్మం సుస్థిరంగా ఉంటుందన్నారు. ఐకమత్యత లేని కారణంగా నేడు ప్రపంచంలోని అనేక దేశాలు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయన్నారు. హిందువులు ఐక్యంగా, సంఘటితశక్తిగా మారాల్సిన ఆవశ్యకత ఉందని తెలిపారు. హిందూ ధర్మం ఎంతో గొప్పదని,. సనాతన ధర్మ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ప్రతి ఒక్కరు దేశభక్తి, జాతీయభావం పెంపొందించుకోవాలని సూచించారు. హిందూల ఐక్యతను బలోపేతం చేయడమే లక్ష్యంగా హిందూ సమ్మేళనాలు దేశవ్యాప్తంగా జరుగుతున్నా యని తెలిపారు. సంఘ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆర్ఎస్ఎస్ పిలుపునిచ్చిన మేరకు హిందూ సమ్మేళనాలు విజయవంతంగా కొనసాగు తున్నా యన్నారు. ఆర్ఎస్ఎస్ వందేళ్ల దేశం, ధర్మం, సంస్కృతి , సాంప్రదా యాల పరిరక్షణ కోసం నిరంతరయంగా పని చేసిందన్నారు. నేడు శతాబ్ది ఉత్సవాలలో భాగంగా పంచ పరివర్తన్ కార్యక్రమాలతో ప్రజల్లోకి వెళ్లే ప్రయత్నం చేసిందన్నారు. సంఘం దేశహితం కోసం ఎల్లవేళలా పనిచేస్తూ ముందు కొనసాగుతుందన్నారు. హిందూ ధర్మం ఎంతో పురాతనమైనదని, హిందూ ధర్మం విశిష్టమైన చరిత్ర కలిగి ఉందన్నారు. హిందూ ధర్మాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరు నడుం బిగించాలన్నారు. సనాత ధర్మ పరిరక్షణ మనందరికీ శ్రీరామరక్ష లాంటిదన్నారు. అనంతరం వేద పండితులు జిట్టి ప్రధాన ఆచార్యులు కే. వరప్రసాద్ చార్యులు మాట్లాడారు. హిందూ సమ్మేళన సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో శ్రీ అనంత పద్మనాభ స్వామి ఉత్సవ సమితి కార్యనిర్వహణ బాధ్యులు , ఖండ కార్యవాహ , సహకార్యవాహ , తిమ్మాపూర్ ఉప మండల ప్రముఖ్ లు , ఉప మండలంలోని 8 గ్రామాల ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# సందడిగా అంగన్ వాడి ప్రీ స్కూల్ మేళ

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

పోషన్ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా శనివారం హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయంలో అంగన్ వాడి ప్రీ స్కూల్ మేళ సందడిగా జరిగింది. ఈ సందర్భంగా అంగన్ వాడి పాఠశాల విద్యార్థులు మున్సిపల్ కార్యాలయంలో ఆటపాటలతో అలరించారు. ఈ సందర్భంగా హాజరైన బాలింతలకు పోషకాహార ప్రయోజనాల గురించి వివరించారు. అనంతరం పిల్లలకు ప్రోగ్రెస్ కార్డులు, అంగన్ వాడి టీచర్లకు సెల్ ఫోన్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని, సిడిపిఒ సుగుణ, సూపర్ వైజర్ రమ్య, బ్లాక్ కో ఆర్డినేటర్ నాగరాజు, గర్భిణీలు, బాలింతలు, తల్లులు, అంగన్ వాడి టీచర్లు, మెప్మా ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త

# అల్ఫోర్స్ రవీందర్ రెడ్డికి ఘన సన్మానం

*కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:*

శాతవాహన విశ్వవిద్యాలయ కార్యనిర్వాహక మండలి(ఈసీ)సభ్యునిగా నూతనంగా ఎన్నికైన కరీంనగర్ అల్ఫోర్స్ మహిళా డిగ్రీ,పీజీ కళాశాల కరస్పాండెంట్ వి. రవీందర్ రెడ్డిని, కళాశాల యాజమాన్యం, సిబ్బంది ఘనంగా సన్మానించారు. శనివారం కరీంనగర్ సూర్యనగర్ కాలనీలో జరిగిన ఈ



కార్యక్రమంలో విద్యావేత్తలు, వివిధ కళాశాలల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ విద్యారంగంలో రవీందర్ రెడ్డి చేసిన కృషి, నాయకత్వ లక్షణాలు వర్సిటీకి మంచి చేస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అల్ఫోర్స్ కళాశాల కీర్తి కిరీటంలో ఈ నియామకం మరో మైలురాయి అని కొనియాడారు. అనంతరం రవీందర్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శాతవాహన వర్సిటీకి న్యాక్ గుర్తింపు లభించేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటానని తెలిపారు. నాణ్యమైన విద్యే తన ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. కార్యక్రమంలో వర్సిటీ పరిధిలోని వివిధ కళాశాలల ప్రిన్సిపల్స్, బోధనా సిబ్బంది, విద్యార్థులు, కాలనీ వాసులు పాల్గొని రవీందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# నుస్తులాపూర్ లో బడి బాట...

*తిమ్మాపూర్, ప్రభాత వార్త :*

నుస్తులాపూర్ గ్రామ పరిధిలోని గుండ్లచెరువుపల్లె ప్రాథమిక పాఠశాల, నుస్తులాపూర్ ప్రాథమిక పాఠశాలలో గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో "బడి బాట" కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని విద్యార్థుల తల్లిదండ్రులను చైతన్యపరిచేందుకు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పాఠశాలల ప్రాముఖ్యతను వివరించారు. ప్రైవేట్ పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాలల మధ్య తేడాలను తెలియజేస్తూ, ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని, ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత విద్యతో పాటు నాణ్యమైన బోధన అందిస్తున్న అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉన్నారని వివరించి, తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని తల్లిదండ్రులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో నుస్తులాపూర్ గ్రామ సర్పంచ్ తుమ్మనపల్లి సంధ్య శ్రీనివాసరావు, వార్డు సభ్యులు గోగూరి అంజలి నర్సింహా రెడ్డి, నూనె సురేష్, వంగల శ్రీనివాస్ రెడ్డి, దాది మొండి, రొడ్డ హరిత అనిల్, అవుల నర్సయ్య, కొండల్ రావు, స్వరూప కొండయ్య, అలువాల ప్రశాంత్, నాగ్మా నౌషీన్ నిసార్ తదితరులు పాల్గొన్నారు. అలాగే గ్రామ ప్రజలు, యువత, కుదుముంజ పోచయ్య, రమేష్ యాదవ్, కొండ చింటూ, సంపత్ బినపల్లి, అఖిల్ బిట్టు, ముజ్జు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు



## విద్యా సదస్సును విజయవంతం చేయండి...

### టి.పి.టి.ఎఫ్.

జమ్మికుంట/హుజూరాబాద్ ప్రభాతవార్త:

టిపిటిఎఫ్ (తెలంగాణ ప్రోగ్రెస్ టీచర్స్ ఫెడరేషన్) ఆధ్వర్యంలో నిర్వహించనున్న రాష్ట్ర విద్యా సదస్సును విజయవంతం చేయాలని జమ్మికుంట టి.పి.టి.ఎఫ్ అధ్యక్షులు తిరుపతి పిలుపునిచ్చారు. శనివారం జమ్మికుంట మండల కేంద్రంలో కరపత్రాలు, పోస్టర్లను విడుదల చేశారు. ఈ



సదస్సు 2026 ఏప్రిల్ 30న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించబడనునట్లు, ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. "సమరశీలతత్వాన్ని చాటుకుందాం - విద్యా సమానత్వం సాధిద్దాం" అనే నినాదంతో ఈ సదస్సు జరుగుతుందని ఆయన తెలిపారు. విద్యారంగ సమస్యలతో పాటు సామాజిక సమస్యల పరిష్కారం కోసం ఉపాధ్యాయులు నిరంతరం పోరాటాలు చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికీ నాణ్యమైన, ఉచిత, సమాన విద్య అందించడం ప్రభుత్వ బాధ్యత అని, "కామన్ స్కూల్ విధానం" అమలు చేయాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. విద్యా హక్కుల సాధన కోసం సమగ్ర ఉద్యమాన్ని నిర్మించడమే టిపిటిఎఫ్ లక్ష్యమని తెలిపారు. ఈ రాష్ట్ర విద్యా సదస్సుకు ముఖ్య అతిథిగా డాక్టర్ కె. నవీన్ నికోల ఐఏఎస్, గౌరవ అతిథిగా ప్రొఫెసర్ కోదండరాం హాజరుకానున్నారు. జాతీయ విద్యా విధానం, సామాజిక న్యాయం పై ప్రొఫెసర్ హరగోపాల్, తెలంగాణలో విద్యా అసమానతలపై ప్రొఫెసర్ కాసిం, అంతర్జాతీయ రాజకీయాలపై శ్రీనివాస్ తదితరులు ప్రసంగించనున్నారు. ఈ పోస్టర్ విడుదల కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొండపాక తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు మర్రి అవినాష్ జమ్మికుంట మండల జనరల్ సెక్రటరీ పాక కుమారస్వామి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పలువురు పాల్గొన్నారు.

## మహిళ బిల్లును అడ్డుకోవడాన్ని నిరసిస్తూ.. బిజెపి ఆధ్వర్యంలో ధర్నా...

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త :

పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్ 33!! బిల్లుకు కాంగ్రెస్ పార్టీ, మిత్రపక్షాలు వ్యతిరేకంగా ఓటు వేసి అడ్డుకోవాడాన్ని నిరసిస్తూ శనివారం జమ్మికుంట పట్టణ బిజెపి ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో చేసి కాంగ్రెస్ పార్టీకి, రాహుల్ గాంధీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈసందర్భంగా పట్టణ, మండల అధ్యక్షులు కొలకాని రాజు, దొంతరవేన రమేష్ యాదవ్, నిరుపరాణి, కేస స్వరూపలు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా మహిళా రిజర్వేషన్ కోసం ఎదురుచూస్తున్న మహిళలకు కాంగ్రెస్ పార్టీ మరియు దాని మిత్రపక్షాలు నిన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకునేందుకు అన్ని పార్టీలు ఒక్కటై బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేసి మహిళలపై రాహుల్ గాంధీకి ఉన్న సామాజిక వివక్ష చూపించి, ఉద్యోగ, విద్య, రాజకీయాల్లో వివక్ష చూపడం కాంగ్రెస్ పార్టీకి అలవాటై పోయిందని, కాంగ్రెస్ పార్టీలో ఉన్న మహిళలు కాంగ్రెస్ వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు, రాజకీయ, సామాజిక నిర్ణయాల్లో మహిళల అభిప్రాయాన్ని పట్టించుకోకపోవడం యూపిఏ కూటమికి సిగ్గుచేటు అని తెలిపారు, ప్రతి గ్రామ గ్రామాన కాంగ్రెస్ నాయకులను మహిళలు అడ్డుకొని తమ నిరసన తెలపడానికి మహిళా లోకం సిద్ధంగా ఉందని కాంగ్రెస్ నాయకులను హెచ్చరించారు. ఏది ఏమైనా నరేంద్ర మోడీ మహిళా రిజర్వేషన్ బిల్లును రానున్న రోజుల్లో అమలు చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ శీలం శ్రీనివాస్, కైలాసకోటి గణేష్, రాచపల్లి ప్రశాంత్, ఆకుల రాజేందర్, రాజేష్ ఠాకుర్, ఆడువాల శ్రీధర్, కొమ్ము అశోక్, రాకేష్ ఠాకూర్, పూల్లూరి ఈశ్వర్, గుర్రం పరుశురాం, ఆకుల తిరుపతి, మహిళా మోర్చ అధ్యక్షురాలు గంగా భవాని, తుర్పాటి శంకర్, శ్రీవర్ధి ప్రవీణ్, అఖిల్, పూల్లూరి ప్రశాంత్, తిరుపతి యాదవ్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.



## హిందూ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి..

### మండల కోఆర్డినేటర్ కంకణాల సురేందర్ రెడ్డి

ఇల్లందుకుంట, ప్రభాతవార్త:

ఇల్లందకుంట మండల కేంద్రంలోని అపర భద్రాద్రి, శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో గల గరుడ చౌరస్తాలో జరిగే హిందూ సమ్మేళనాన్ని పార్టీలకతీతంగా విజయవంతం చేయాలని హిందూ సమ్మేళన మండల కోఆర్డినేటర్ కంకణాల సురేందర్ రెడ్డి హిందూ బంధువులకు, భక్తులకు హనుమాన్ స్వాములకు వివిధ క్షేత్రాల ఆధ్యాత్మికవేత్తలకు మేధావులకు పిలుపునిచ్చారు. వివిధ రాజకీయ పార్టీలోని



హిందూ బంధువులు ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న హిందూ సమ్మేళనాల్లో భాగంగా కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండల కేంద్రంలోని అపర భద్రాద్రి శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో శనివారం హిందూ సమ్మేళన వాల్ పోస్టర్ ను గ్రామ సర్పంచ్ దార సురేష్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇల్లందకుంట మండల కేంద్రంలోని మూడు ఉప మండలాలు ఇల్లందకుంట సిరిసేడు బూజునూరు లలోని గ్రామాలు శ్రీరాములపల్లి, కనగర్తి, లక్ష్మాజిపల్లి, మల్యాల, వాగొడ్డు రామన్నపల్లి, పాతర్లపల్లి, భోగంపాడు, మర్రివానిపల్లి, సీతంపేట, గడ్డివానిపల్లిలలోని హిందూ బంధువులు వివిధ క్షేత్రా ఆధ్యాత్మికవేత్తలు హనుమాన్ స్వాములు పలువురు తప్పక పాల్గొనాలని కోరారు. హిందువులు అందరూ సంఘటితమైతే ఏదైనా సాధించవచ్చు అని నిరూపించేందుకు సమావేశం ఏర్పాటు చేయడమైందని, హిందూ ధర్మ రక్షణ కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, హిందూ ధర్మ పరిరక్షణ ప్రతి హిందూ బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూ బంధువులు, మహిళలు పలువురు పాల్గొన్నారు

## కమలాపూర్ కేజీబీవీలో హెచ్.పి.వి వ్యాక్సినేషన్ క్యాంప్:

**బాలికల ఆరోగ్యంపై అవగాహన కల్పించిన డిఎం, హెచ్ఓ డాక్టర్ అప్పయ్య..**

కమలాపూర్: ప్రభాత వార్త.

మహిళల్లో వచ్చే గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను నివారించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హెచ్.పి.వి వ్యాక్సినేషన్ ప్రక్రియలో భాగంగా, శనివారం కమలాపూర్ మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ప్రత్యేక వ్యాక్సినేషన్ క్యాంప్‌ను నిర్వహించారు. ఈ



కార్యక్రమానికి హన్మకొండ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ అప్పయ్య ముఖ్య అతిథిగా హాజరై, వ్యాక్సినేషన్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడుతూ, భవిష్యత్తులో క్యాన్సర్ రహిత సమాజాన్ని నిర్మించడంలో ఈ టీకా కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. 14 నుండి 15 ఏళ్ల లోపు బాలికలు ఈ టీకా తీసుకోవడం ద్వారా గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నుండి రక్షణ పొందవచ్చని డాక్టర్ అప్పయ్య వివరించారు. ఈ టీకా పూర్తిగా సురక్షితమని, తల్లిదండ్రులు ఎటువంటి ఆందోళన చెందకుండా తమ పిల్లలకు వ్యాక్సిన్ వేయించాలని కోరారు. వ్యక్తిగత పరిశుభ్రత పౌష్టికాహారం ప్రాముఖ్యతను ఆయన విద్యార్థినులకు వివరించారు. ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవరచుకోవడం ద్వారా మనం క్యాన్సర్ వంటి రోగాల నుండి మనల్ని మనం రక్షించుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ నాగరాజు ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది విద్యార్థినులకు టీకాలు వేశారు. కార్యక్రమంలో కేజీబీవీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అర్చన, స్టాఫ్ నర్స్ ప్రమీల, రజిత, టీబీ నోడల్ అధికారి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. పాఠశాల సిబ్బంది వైద్య బృందం సమన్వయంతో క్యాంప్ విజయవంతం చేశారు. విద్యార్థినులు తమ ఆరోగ్యం పట్ల చాలా జాగ్రత్తగా ఉండాలని, ఈ టీకా వారి భవిష్యత్తుకు చాలా ముఖ్యమని డాక్టర్ అప్పయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమం విద్యార్థినుల్లో ఆరోగ్యం పట్ల అవగాహన పెంచి, వారి భవిష్యత్తుకు మంచి పునాది వేస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

# హుజూరాబాద్ వార్త

## ఉద్యమకారుల ఫోరం నాయకులను అరెస్టు చేయడం సిగ్గుచేటు.....

**ఉద్యమకారుల ఫోరం హుజురాబాద్ నియోజకవర్గం అధ్యక్షుడు జువ్వాజి కుమార్...**

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;



కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో ఉద్యమకారులకు 250 గజాల భూమి, పెన్షన్, సంక్షేమ బోర్డు లాంటి హామీలను ఇవ్వడం జరిగిందని రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఉద్యమకారులకు ఇచ్చిన హామీపై ఎలాంటి స్పష్టత లేకుండా ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా కాలయాపన చేస్తున్న సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు ఓరుగంటి ఆనంద్, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు కనకం కుమార స్వామి ఆధ్వర్యంలో వందలాది మంది ఉద్యమకారులు సెక్రటేరియట్ ముట్టడి సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులను అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం అన్యాయం, అక్రమం అని ఉద్యమకారుల ఫోరం హుజురాబాద్ నియోజకవర్గం అధ్యక్షుడు జువ్వాజి కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం లాఠీ దెబ్బలు తుపాకీ తూటాలు ధర్నాలు రాస్తారోకోలు ఎన్నో కార్యక్రమాలు చేసి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ కోసం కొట్లాడిన వాళ్ళు ఇప్పటికీ కన్నీరు పెట్టుకోవడం ఈ ప్రభుత్వాలకు శుభసూచకం కాదని ఇకనైనా మేనిఫెస్టోలో చెప్పిన విధంగా కాలయాపన లేకుండా తక్షణమే ఉద్యమకారులకు 250 గజాల భూమి పెన్షన్ వెల్ఫేర్ బోర్డ్ విషయమై విధివిధానాలను ప్రకటిస్తూ కమిటీ వేయాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.

## మ్యానిఫెస్టోలో ఇచ్చిన మూడు హామీలను అమలు చేయాలి..

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:

హైదరాబాద్ లో తార్నాక లో మర్రి కృష్ణ రెడ్డి హాల్లో తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర సదస్సు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఏక్కటి సంజీవ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల సంఘం పది సంవత్సరాల నుండి వివిధ పోరాటాలు చేయడం జరిగింది గత సార్వత్రిక ఎన్నికల్లో మ్యానిఫెస్టోలో పెట్టుమని వివిధ పార్టీల నేతలను కలిసినప్పుడు కాంగ్రెసు మ్యానిఫెస్టోలో ఉద్యమకారుల అంశాన్ని పెట్టడం జరిగింది, మ్యానిఫెస్టోలో ఇచ్చిన మూడు హామీలను తక్షణమే అమలు పరచాలి, ఎఫ్.ఐ.ఆర్ అయిన ఉద్యమకారులు కాకుండా ఆ సమయంలో పాల్గొన్న ఉద్యమకారులను గుర్తించడానికి కాలయాపన చేయకుండా జూన్ 2వరకు కమిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది, ఉద్యమకారుల మద్దతుతో అధికారంలోకి వచ్చిన టి.ఆర్.ఎస్. ప్రభుత్వం ఉద్యమకారులకు ఎలాంటి న్యాయం చేయకుండా, వారిని విస్మరించడం జరిగింది. ఈ సమావేశానికి డాక్టర్ సీమ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రొఫెసర్ కోదండర్నా ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్సీ దిలీప్ కుమార్, ప్రొఫెసర్ కసిం, జక్కె కిరణ్, కొండ అర్జున్, మడెడ్ల కుమారస్వామి, హుజురాబాద్ బాధ్యులు ఆరే రమేష్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు మద్దూరి శంకరయ్య, ఓదెలు, మోటం సంపత్ అధ్యక్షులు కమలాపూర్, కొండల్ రెడ్డి, శోభన్, అరవింద్, పబ్బు సతీశ్ సర్పంచ్ కమలపూర్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.



# ఏఐ వినియోగంతో ప్రభుత్వ సేవల్లో వేగం, పారదర్శకత

### - కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



ఏఐ సాంకేతికత వినియోగం ద్వారా ప్రభుత్వ పనితీరులో వేగం, సామర్థ్యం పెరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శనివారం పెద్దపల్లి జిల్లాలో ఏర్పాటు చేసిన ఏఐ శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి అధికారి, సిబ్బంది ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అవలంబించి తమ పనిని మరింత సమర్థవంతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. నూతన సాంకేతిక పరిజ్ఞానాలను స్వీకరించడం ద్వారా పనుల్లో వేగం పెరగడంతో పాటు సమయాన్ని ఆదా చేయవచ్చని వివరించారు. ప్రతి ఒక్కరూ ఏఐ వంటి ఆధునిక సాంకేతికతను నేర్చుకుని తమ దైనందిన విధుల్లో అమలు చేయాలని సూచించారు. శిక్షణ కార్యక్రమాలను కేవలం హాజరుకే పరిమితం చేయకుండా నేర్చుకున్న విషయాలను పనిలో ప్రతిఫలింపజేయాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ సేవలను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా అందించేందుకు సాంకేతిక పరిజ్ఞానం కీలక పాత్ర పోషిస్తుందని వెల్లడించారు. ప్రజలకు త్వరితగతిన నాణ్యమైన సేవలు అందించే దిశగా అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. శిక్షణలకు సమయపాలనతో హాజరై పూర్తి స్థాయిలో పాల్గొని నేర్చుకునే మనస్తత్వాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి బండి ప్రకాష్, సంబంధిత అధికారులు, అన్ని శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# జనగణన పనులను సమయానికి పూర్తి చేయాలి

### -కలెక్టర్ కోయ శ్రీ హర్ష

జూలపల్లి, ప్రభాతవార్త:



జనగణన 2027 కార్యక్రమాన్ని సమయపాలనతో, పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. జూలపల్లి మండల కేంద్రంలో శనివారం ఎంపీడీవో కార్యాలయంలో జనగణన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జనగణన కార్యక్రమంలో భాగంగా హెచ్.ఎల్.బీ (హౌస్ లిస్టింగ్ బ్లాక్) నిర్ధారణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి 300 ఇండ్లు లేదా 800 జనాభాకు ఒక హెచ్.ఎల్.బీగా విభజించి ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. ప్రతి హెచ్.ఎల్.బీని మ్యాప్ సక్రమంగా గుర్తించి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగిస్తున్నామని పేర్కొన్నారు. ఈసారి జనగణనలో సెల్ఫ్ ఎన్యూమరేషన్ విధానాన్ని కూడా ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ప్రజలకు సెల్ఫ్ ఎన్యూమరేషన్ గురించి అవగాహన కల్పించాలని, కనీసం 20 శాతం మంది ఈ విధానం ద్వారా వివరాలు అందిస్తే ఫీల్డ్ సిబ్బందిపై భారం కొంత తగ్గుతుందని సూచించారు. హౌస్ లిస్టింగ్ కార్యక్రమం మే 10 నుండి ప్రారంభమవుతుందని, ప్రతి ఇంటి నుంచి అవసరమైన సమాచారాన్ని ఖచ్చితంగా సేకరించాలని తెలిపారు. ఫీల్డ్ సర్వే సమయంలో ఎలాంటి లోపాలు లేకుండా ఎన్యూమరేటర్లు సమగ్రంగా పనిచేయాలని ఆదేశించారు. ఎన్యూమరేషన్ ప్రక్రియ ఎండాకాలంలో జరుగుతున్నందున, పని సమయాలను ఉదయం తొందరగా, సాయంత్రం వేళల్లో ప్రణాళిక చేయాలని సూచించారు. అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని, ఆరోగ్య భద్రతపై దృష్టి పెట్టాలని అన్నారు. సేకరించిన వివరాలను మొబైల్ యాప్‌లో నిరంతరం అప్డేట్ చేయాలని, డేటా ఎంట్రీలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో పద్మజ, తహసిల్దార్ ఎస్. గిరి, పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పట్టణ అభివృద్ధిలో భాగంగా అన్ని వార్డుల్లో మురికి కాలువల నిర్మాణం

### – మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పట్టణ అభివృద్ధిలో భాగంగా అన్ని వార్డుల్లో మురికి కాలువల నిర్మాణం చేపడతామని పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య పేర్కొన్నారు. పెద్దపల్లి మున్సిపల్ రంగంపల్లి 10వ వార్డులో డ్రైనేజీ లేక వార్డు ప్రజలు ఇబ్బంది పడుతున్నారని కౌన్సిలర్ అక్కేపల్లి సుజాత క్రాంతి మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య దృష్టికి తీసుకురాగా శనివారం మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, ఏఈ సతీష్ తో కలిసి ఆయన వార్డులో పర్యటించారు. ఈ సందర్భంగా నూగిల్ల మల్లయ్య మాట్లాడుతూ ఎమ్మెల్యే విజ్జన్న నేతృత్వంలో పెద్దపల్లి పట్టణంలోని అన్ని వార్డుల్లో సిసి రోడ్లు, మురికి కాలువలు, ఇతరాత్ర పనుల నిర్మాణానికి టెండర్ ప్రక్రియ పూర్తయిందని వెల్లడించారు. పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయని, 10వ వార్డులోని సమస్యలను కూడా అతి త్వరలో పరిష్కరిస్తామని చెప్పారు. కాలనీ వాసులకు అసౌకర్యం కలగకుండా చూసే బాధ్యత కౌన్సిల్ తీసుకుంటుందని భరోసా ఇచ్చారు. వార్డ్ ఆఫీసర్ శ్రీనివాస్, వర్క్ ఇన్స్పెక్టర్ అనిల్, సానిటరీ ఇన్స్పెక్టర్ రామ్మోహన్ రెడ్డి, ఎలక్ట్రిషన్ ఇంచార్జ్ శ్రీనివాస్, జవాన్ వేణులాల్, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# ఆపదలో గురువుకు అండగా పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు

### -రూ.52 వేల ఆర్థిక సహాయం అందజేత

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



డ్యాన్స్ నేర్పిన గురువు ఆపదలో ఉన్నాడని తెలుసుకున్న విద్యార్థులు మానవతను చాటుకున్నారు. పట్టణంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు, పాఠశాల యాజమాన్యం కలిసి అనారోగ్యంతో బాధపడుతున్న డాన్స్ మాస్టర్ అవినాష్‌కు ఆర్థిక సహాయం అందించారు. ఇటీవల పెరాలసిస్ బారిన పడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అవినాష్‌కు తోడుగా నిలవాలని విద్యార్థులు నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్‌కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి రూ.52,వేలు సేకరించి, అవినాష్ తల్లిదండ్రులకు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ, గురువుల పట్ల గౌరవం, కృతజ్ఞత భావం విద్యార్థుల్లో ఉండటం గర్వకారణమని తెలిపారు. ఇలాంటి సహాయక కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఉపాధ్యాయుని, ఉపాధ్యాయినులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించండి

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని స్థానిక ఏఎస్ఐ నీలిమ తెలిపారు మండల కేంద్రంలో శనివారం ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ పై అవగాహన కల్పించారు హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడిపితే ప్రమాదాలు సంభవించి మృత్యు వాతకు గురవుతున్నారని వారిని నమ్ముకొని ఉన్న కుటుంబీకులు వీధిన పడుతున్నారని ఈ సందర్భంగా ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు




# హిందూ దేవుళ్ళను అవమానిస్తే సహించం

### -బిజెపి యువ మోర్చా నాయకుడు ఎర్రోళ్ల శ్రీకాంత్



**పెద్దపల్లి, ప్రభాతవార్త:**హిందూ దేవుళ్ళను అవమానిస్తే సహించేది లేదని బిజెపి యువ మోర్చా నాయకుడు ఎర్రోళ్ల శ్రీకాంత్ హెచ్చరించారు. శనివారం పెద్దపల్లి పోలీస్ స్టేషన్ లో సినీ నటుడు ప్రకాష్ రాజ్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎర్రోళ్ల శ్రీకాంత్ ఆధ్వర్యంలో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎర్రోళ్ల శ్రీకాంత్ మాట్లాడుతూ కేరళ మీడియా సమావేశంలో ప్రకాష్ రాజ్ రామాయణాన్ని కించపరుస్తూ మాట్లాడటం హిందూ సమాజానికి అవమానకరమని అన్నారు. సీతారామ లక్ష్మణులను వలస కూలీలతో పోలుస్తూ, వారు పండ్లు దొంగిలించడం వల్లే యుద్ధం జరిగిందని వ్యాఖ్యానించడం ఆయన అజ్ఞానానికి నిదర్శనమని విమర్శించారు. దేవుళ్ళపై పదేపదే అవహేళనగా మాట్లాడుతున్న నటుడిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వేల్పుల రమేష్, ఉప్పు కిరణ్, మండల ప్రధాన కార్యదర్శి ఉమేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి గుడ్ల సతీష్, ముంజ రాజేందర్, షిండే శివ సాయి, కుక్క అంజి, గాదాసి సతీష్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# శిథిలమైన ఊర చెరువు తూమును వెంటనే నిర్మించాలి

### -సర్పంచ్ పెర్క రిబ్కా సంతోష్

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:



శిథిలమైన ఊర చెరువు తూమును వెంటనే నిర్మించాలని సర్పంచ్ పెర్క రిబ్కా సంతోష్ విజ్ఞప్తి చేశారు. పెద్దపల్లి మండలం కొత్తపల్లి గ్రామ ఊర చెరువు తూము కూలిపోయే స్థితిలో ఉన్నందున, దానిని పునర్నిర్మిం చాలని కోరుతూ శనివారం పెద్దపల్లి ఇరిగేషన్ ఈఈకి సర్పంచ్ పెర్క రిబ్కా సంతోష్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పెర్క రిబ్కా సంతోష్ మాట్లాడుతూ గ్రామ ఊర చెరువు నుండి తూము ద్వారా సుమారుగా 100 ఎకరాల పంట పొలాలకు నీరు వెళ్తుందని, దీనివల్ల రైతులు రెండు పంటలు పండించుకుంటున్నారని తెలిపారు. ప్రస్తుతం తూము శిథిలమై కూలిపోవడానికి సిద్ధంగా ఉందని, ఒకవేళ తూము కూలిపోతే రైతులకు నీరు అందక తీవ్ర నష్టం జరిగే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈ వేసవిలోనే తూము నిర్మాణం చేపట్టి పనులు పూర్తి చేయాలని కోరారు. తద్వారా రైతులకు మేలు జరుగుతుందని, అధికారులు తక్షణమే స్పందించాలని సర్పంచ్ పెర్క రిబ్కా సంతోష్ విజ్ఞప్తి చేశారు.

# త్రిబుల్ రైడింగ్, హెల్మెంట్ లేని వారికి కౌన్సిలింగ్

### -ఎస్ఐ దీకొండ రమేష్




**ఓదెల, ప్రభాతవార్త:**ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని పోత్కపల్లి ఎస్ఐ దీకొండ రమేష్ పేర్కొన్నారుఅరైవ్ ఆలైవ్ కార్యక్రమంలో భాగంగా పోత్కపల్లి లో హెల్మెట్ లేకుండా త్రిబుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్ చేస్తూ పట్టుబడిన వాహనదారులకు ఎస్ఐ రమేష్ కౌన్సిలింగ్ నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్సై దీకొండ రమేష్ మాట్లాడుతూరోజు రోజుకు పెరుగుతున్న వాహనాల సంఖ్యకు అనుగుణంగా ప్రజలు మరింత జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు వేగం నియంత్రణ, మద్యం సేవించి వాహనం నడపకపోవడం, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం వంటి అంశాలు అత్యంత కీలకమన్నారు అధిక వేగంతో వాహనాలు నడపకుండా వేగ నియంత్రణ పాటించాలని, వాహనం నడుపుతున్న సమయంలో మొబైల్ ఫోన్ వినియోగించకూడదని అన్నారు. అరైవ్ అలైవ్ కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంచి, రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది రాము శివశంకర్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

# మల్యాల లో హిందూ సమ్మేళన బైక్ ర్యాలీ

మల్యాల /ప్రభాతవార్త



మల్యాల మండల కేంద్రంలో ఈనెల 19న నిర్వహించే హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శనివారం మండల కేంద్రంతో పాటు చుట్టుపక్కల గ్రామాలలో భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు, స్థానిక రామ మందిర నిర్మాణ కేంద్రం వద్ద ప్రారంభమైన బైక్ యాత్ర మండల కేంద్రంతో పాటు కొండగట్టు ముత్యంపేట బల్వంతపూర్ సర్వాపూర్ మీదుగా మల్యాల మండల కేంద్రానికి చేరుకుంది, ఈ సందర్భంగా ఆదివారం సాయంత్రం మల్యాల బస్టాండ్ ఆవరణలో జరిగే హిందూ సమ్మేళన కార్యక్రమానికి భారీ ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు,

# కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మ దహనం

గంగాధర,ప్రభాత వార్త :



పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ బిల్లుపై కాంగ్రెస్ పార్టీ అనుసరించిన వైఖరిని వ్యతిరేకిస్తూ గంగాధర మండలం మధుర నగర్ చౌరస్తా వద్ద భారతీయ జనతా పార్టీ (బీజేపీ) మండల అధ్యక్షులు పంజాల ప్రశాంత్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మను దహనం చేసి, బీజేపీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. బీజేపీ మండల అధ్యక్షులు పంజాల ప్రశాంత్ మాట్లాడుతూ,...... మహిళల హక్కులు సాధికారతకు కాంగ్రెస్ పార్టీ అడ్డంకిగా వ్యవహరిస్తోందని విమర్శించారు. పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేయడం ద్వారా కాంగ్రెస్ పార్టీ మహిళల అభివృద్ధి సాధికారతపై నమ్మకద్రోహం చేసిందని అన్నారు.భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం మహిళా సాధికారత కోసం తీసుకువచ్చిన ఈ కీలక బిల్లును వ్యతిరేకించడం ద్వారా కాంగ్రెస్ పార్టీ యొక్క మహిళా వ్యతిరేక వైఖరి బహిర్గతమైందని తెలిపారు. రాబోయే రోజుల్లో మహిళలు కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని అన్నారుఈ కార్యక్రమంలో మాజీ మండలాధ్యక్షులు కోల అశోక్,బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడవల్లి శశిధర్ రెడ్డి,జిల్లా ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి మల్యాల వినయ్ సాగర్ రేండ్ల శ్రీనివాస్, తాళ్ల రాజశేఖర్, నాయకులు పాల్గొన్నారు

# మల్యాలలో బిజెపి ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం

మల్యాల/ ప్రభాతవార్త

మహిళల హక్కుల సాధికారతకు కాంగ్రెస్ పార్టీ అడ్డంకిగా వ్యవహరిస్తుందని ఆరోపిస్తూ కాంగ్రెస్ పార్టీ విధానాలకు నిరసనగా శనివారం మల్యాల మండల కేంద్రంలో బిజెపి శ్రేణుల ఆధ్వర్యంలో అంగడి బజార్ వద్ద రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు, కాంగ్రెస్ తీరు యావత్ దేశ మహిళ లోకాన్ని అవమానపరిచే విధంగా ఉందని, మహిళల అభ్యున్నతికి వారికి చట్టసభల్లో అవకాశాలకు కేంద్రంలో బిజెపి ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎప్పుడు వెనుకడుగు వేయలేదని కార్యక్రమంలో జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు బింగి వేణు, మండల ప్రధాన కార్యదర్శి పిల్లి రాజశేఖర్, బొబ్బిలి వెంకటస్వామి, రాచర్ల రాములు, గొల్లపల్లె సర్పంచ్ గడ్డం నడిపి మల్లేశం, బీజేవైఎం మండల అధ్యక్షులు పోనగంటి గౌతం, మండల ఉపాధ్యక్షులు కోను శ్రీను, ఎస్సీ మోర్చా అధ్యక్షులు సుంకపాక టైటాస్, నక్క ఆనందం, నీలం రవి, రు త్త కిషన్ తదితరులు పాల్గొన్నారు



# మల్యాల లో కేటీఆర్ హరీష్ రావులకు ఘన స్వాగతం

మల్యాల/ ప్రభాతవార్త



హలో జగిత్యాల జిల్లా కేంద్రంలో ఈనెల 20న కెసిఆర్ బహిరంగ సభ ఏర్పాట్ల పరిశీలనకు బయలుదేరిన కేటీఆర్ హరీష్ రావు లకు శనివారం మల్యాల క్రాస్ రోడ్డు వద్ద టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు స్వాగతం పలికారు, ఈ సందర్భంగా వారికి మల్యాల మాజీ జెడ్పిటిసి సభ్యులు కొండ పలకల రామ్ మోహన్ రావు, మండలం పార్టీ అధ్యక్షులు జనగాం శ్రీనివాస్ లు బొకేలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు, కార్యక్రమంలో నూకపల్లి సింగిల్ విండో మాజీ అధ్యక్షులు మధుసూదన్, రావు, నాయకులు తాటిపాముల రాజేందర్ , అల్లూరి అనిల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు,

# పార్లమెంట్ లో మహిళా బిల్లును అడ్డుకోవడం సిగ్గుచేటు

## కాంగ్రెస్ దిష్టి బొమ్మను దగ్ధం చేసిన బీజేపీ

చొప్పదండి,ప్రభాతవార్త:



పార్లమెంట్ లో 33 శాతం మహిళా బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేసి అడ్డుకున్నందుకు నిరసనగా బిజెపి చొప్పదండి పట్టణ శాఖ అధ్యక్షుడు చిల్ల శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు.ఈ సందర్భంగా బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 33శాతం రిజర్వేషన్లతో మహిళా అభివృద్ధికి బాటలు వేస్తుంటే కాంగ్రెస్ పార్టీ కుట్రపూరితంగా బిల్లును అడ్డుకొని మహిళలపై కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకతను మరోసారి స్పష్టం చేసుకుందన్నారు.మహిళలు చట్టసభల్లోకి అడుగుపెడితే ఎక్కడ బీజేపీకి పేరు వస్తుందొనని అక్కసుతో అడ్డుకోవడం యావత్ మహిళా లోకానికి, వారి హక్కులకు అవమానమని పేర్కొన్నారు. చారిత్రక ద్రోహం పట్ల మహిళా లోకం తీవ్ర ఆగ్రహజ్వాలలతో రగిలిపోతోందని రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి మహిళలు సరైన గుణపాఠం చెప్తారన్నారు.కార్యక్రమంలో 8వ వార్డు కౌన్సిలర్ రాజన్నల రాజు, 13 వ కౌన్సెలర్ జిట్టా మంగ కుమార్, మాజీ పట్టణ అధ్యక్షుడు బత్తిని ప్రశాంత్, జిల్లా కౌన్సిల్ మెంబర్ గుండేటి శివశంకర్, జిల్లా నాయకుడు గుర్రం సమరసింహ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి చల్ల అనుష్, బీసీ మోర్చా అధ్యక్షుడు అమరగొండ తిరుపతి, మహిళా మోర్చా అధ్యక్షురాలు పెంచికల రమాదేవి, పట్టణ నాయకులు జాగిరి రాజేందర్,బొడిగె ఆదిత్య, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాసరచన పోటీల్లో విద్యార్థి ప్రతిభ

## కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందజేత

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



జిల్లా వ్యాచారచన పోటీల్లో ఎర్రగళ్ల సోఫియా ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానంలో నిలిచి పాఠశాల కరస్పాండెంట్ చిరంజీవి తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్డు భద్రత వారోత్సవాల భాగంగా నిర్వహించిన వ్యాచరచన పోటీల్లో మండలంలోని కొలనూరు గ్రామంలోని మార్గదర్శి విద్యానికేతన్ లో ఏడో తరగతి చదువుతున్న సోఫియా ద్వితీయ స్థానం సాధించింది. దీంతో జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ ప్రశంసా పత్రం అందజేసి అభినందించిన్నట్లు కరస్పాండెంట్ చిరంజీవి పేర్కొన్నారు.

చొప్పదండి వార్త



# గౌడ్ ల జనాభాను లెక్కల సవరణ జరపాలి

## గౌడ ప్రభంజనం సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వేణుగోపాల్ గౌడ్

మల్యాల/ ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర సర్వేలో గౌడ కులస్థుల జనాభాను తక్కువ చూపించడంపై గౌడ కులస్థులు ముక్త కంఠంతో ప్రశ్నించాలని జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు గౌడ ప్రభంజనం సేవా చారిటబుల్ ట్రస్ట్ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి గౌడ నిత్యాన్నధానం సత్రం ఫౌండర్ అండ్ చైర్మన్ మంద వేణుగోపాల్ గౌడ్ అన్నారు. రాష్ట్రంలో పట్టణ ప్రాంతాల్లో పల్లెలల్లో ప్రతి గ్రామంలో గౌడ్ లు అత్యధిక సంఖ్యలో ఉన్నారని, గౌడ కులస్థులు లేని గ్రామం దాదాపు ఉండదని అన్ని కులాలతో గౌడ కులం సమ ఉజ్జిగా ఉంటు వారందరితో మమేకంగా ఉండటంతో పాటు మంచి ఉన్నత స్వభావంతో గ్రామాల్లో ప్రముఖ పాత్ర పోషిస్తూ వహిస్తున్నారన్నారు. రాజకీయంగా ఎన్నికల్లో పోటి చేసే ప్రతి పార్టీ అభ్యర్థులు గౌడ కులస్థుల మద్దతు బీసి కులాలలో గౌడ కులం అగ్రగామిగా ఉంటుందని, రాజకీయంగా సామాజికంగా ఎదుగుతూ అగ్రకులాలతో అన్ని రంగాలలో పోటీ పడుతూ ప్రత్యేక హోదాను పొందుతున్న గౌడ కులం ఎన్నికలను తప్పుడు చూపించారని అన్నారు. గ్రామాల్లో కల్లు మండువాల వద్దకు రాజకీయ నాయకులు వచ్చి ఓట్లు అభ్యర్థించి వారి మద్దతుతో అధికారంలోకి వచ్చిన రాజకీయ పార్టీలు సమగ్ర సర్వేలో కులగణనలో మాత్రం గౌడ కులాన్ని కేవలం 16,30,187 గా 4.6!! శాతంగా మాత్రమే చూపించి తప్పుడు లెక్కలు తెలిపారని ఆయన పేర్కొన్నారు, ఈ ఈ అవతలపై గౌడ కులానికి చెందిన వివిధ వర్గాలు ముక్తకంఠంతో ఖండించాలని పిలుపునిచ్చారు, అంతేకాకుండా సర్వే లెక్కలను సవరించి ప్రభుత్వం న్యాయం చేయాలని ఆయన కోరారు,

# మల్యాలలో జనాభా గణన శిక్షణ తరగతులు ప్రారంభం

మల్యాల/ప్రభాతవార్త



మల్యాల క్రాస్ రోడ్డు వద్ద గల ఎన్ఎస్వి ఆల్ ఫోర్స్ పాఠశాలలో శనివారం జనాభా గణన పై శిక్షణ కార్యక్రమాన్ని తహసిల్దారు కిరణ్ కుమార్ ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 11 నుండి జనాభా లెక్కల కార్యక్రమం ఇంటింటికి వెళ్లి నమోదు ప్రారంభమవుతాయని, ఇందులో భాగంగామండలంలో జరిగే జనాభా లెక్కలకు గాను రెండు దఫాలుగా శిక్షణ నిర్వహించడం జరుగుతుందన్నారు, ప్రతి బ్యాచ్ మూడు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమంలో 49 మంది ఎన్యూ మరేటర్లు, సూపర్వైజర్లకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు, కార్యక్రమంలో ఎంపీడీవో స్వాతి, ఎంఈఓ జయసింహారావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ తిరుపతి పాల్గొన్నారు,

# హిందూ సమ్మేళన ఉత్సవానికి అధిక సంఖ్యలో ప్రజలు హాజరు కావాలి

-బిజెపి నాయకులు ప్రతాప రామకృష్ణ

**వేములవాడ టౌన్, ప్రభాతవార్త:**

వేములవాడలో ఆదివారం జరిగే హిందూ సమ్మేళన ఉత్సవాలకు అందరూ రావాలని రాష్ట్ర బీజేపీ నాయకులు ప్రతాప రామకృష్ణ పిలుపునిచ్చారు. ఈ ఉత్సవాలలో కొత్తకోట శివానంద స్వామీజీ ముఖ్య అతిథిగా హాజరవుతారని ఆయన తెలిపారు. ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాల శతాబ్ది ఉత్సవాల సందర్భంగా భారతదేశంలోనే కాకుండా ఇతర దేశాల్లో కూడా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని హిందుత్వమే పునాది, హిందూ ధర్మమే జీవనాధారం అని హిందుత్వం ఒక మతం కాదని, అది జీవన విధానం అని అన్నారు.వేములవాడలో నిర్వహించే ఈ హిందూ సమ్మేళన ఉత్సవాలకు కులాల కు పార్టీ లకు అతీతంగా అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గోమాత పూజ, సంస్కృతి ధర్మ రక్షణ కోసం యజ్ఞం, సామూహిక హనుమాన్ చాలీసా



పారాయణం నిర్వహించబడుతాయని అలాగే ప్రతి హిందూ బంధువుకు ఉచితంగా రుద్రాక్ష, అమ్మవారి కుంకుమ ప్రసాదం ఇవ్వబడుతుందని పెద్ద సంఖ్యలో హిందూ బంధువులు ఈ ఉత్సవాలలో పాల్గొని విజయవంతం చేయాలని ప్రతాప రామకృష్ణ కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిజెపి అధ్యక్షులు రాపల్లి శ్రీధర్, నాయకులు కుమ్మరి శంకర్, రేగుల మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు....

## చందుర్తిలో బిజెపి నాయకులు ఆందోళన

-రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనానికి యత్నం..అడ్డుకున్న పోలీసులు

చందుర్తి ప్రభాతవార్త:



పార్లమెంటులో మహిళా నారీ శక్తివంతం 33శాతం రిజర్వేషన్ బిల్లును బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టగా కాంగ్రెస్ పార్టీ, దాని విక్రపక్షాలు బిల్లుకు మద్దతు పలకక పోవడంతో చందుర్తి మండల కేంద్రంలో బిజెపి నాయకులు నిరసన వ్యక్తం చేసి ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు, బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు మొకిలే విజేందర్ ఆధ్వర్యంలో వేములవాడ కోరుట్ల ప్రధాన రహదారిపై నాయకులు ఆందోళన చేపట్టారు, పార్లమెంటులో మహిళా బిల్లు కు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ, ఇతర ప్రతిపక్షాల పార్టీ నాయకులు వ్యవహరించడం ప్రజాస్వామ్యానికి మాయని మచ్చగా చెప్పవచ్చున్నారు, మహిళా బిల్లు నెగ్గ కపోవడంతో భవిష్యత్తులో రాజకీయంగా మహిళలు మరింత వెనుకబడి పోయే అవకాశం ఉందన్నారు, రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేసేందుకు బిజెపి పార్టీ నాయకులు ప్రయత్నించగా చందుర్తి ఎస్ఐ జిల్లెల్ల రమేష్ బస్టాండ్ వద్ద సిబ్బందితో మకాం వేసి దిష్టిబొమ్మను దగ్ధం చేయకుండా చర్యలు చేపట్టారు, బిజెపి నాయకుల నుండి దిష్టిబొమ్మను లాక్కొళ్ళి పోలీస్ స్టేషన్ కు తరలించారు, ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు మార్త సత్తయ్య, సిరికొండ శ్రీనివాస్,అల్లాడి రమేష్, మోత్కుపల్లి రాజశేఖర్, చింతకుంట గంగాధర్, సాగర్, సిరికొండ తిరుపతి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా బిల్లుకు వ్యతిరేకతపై బీజేపీ ఆగ్రహం

-వేములవాడలో ఇండియా కూటమి దిష్టిబొమ్మ దహనం

వేములవాడ అర్బన్ ప్రభాతవార్త:



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం నంది కమాన్ కూడలి వద్ద ఉద్రిక్తత చోటుచేసుకుంది. మహిళా రిజర్వేషన్ బిల్లు విషయంలో ఇండియా కూటమి అనుసరిస్తున్న తీరును నిరసిస్తూ, భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. బీజేపీ మండల అధ్యక్షులు బుర్ర శేఖర్ గౌడ్ నేతృత్వంలో పార్టీ కార్యకర్తలు తరలివచ్చి, ఇండియా కూటమికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మహిళా సాధికారతకు కీలకమైన మహిళా బిల్లును అడ్డుకోవాలని చూడటం శోచనీయమని ఈ సందర్భంగా నేతలు మండిపడ్డారు. అనంతరం నంది కమాన్ వద్ద ఇండియా కూటమి దిష్టిబొమ్మను దహనం చేసి తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని మహిళా బిల్లుకు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించడంతో పాటు, బిల్లును వ్యతిరేకిస్తున్న పార్టీలు మహిళా వ్యతిరేక ధోరణిని వీడాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రం మహేష్ ఉన్నారు.

## వేములవాడను దర్శించుకున్న హిరోయిన్ అనన్య

**వేములవాడ, ప్రభాతవార్త:**వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంను సినీ హిరోయిన్ అనన్య నాగళ్ల శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, కోడె మొక్కులను చెల్లించుకున్నారు.అనంతరం స్వామివారి మండపంలో ఆలయ అర్చకులు, వేద పండితులు ఆమెకు ఆశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఈఓ భాస్కర శర్మ ఆమెకు లడ్డూ ప్రసాదం అందజేశారు. లీసా సినిమా షూటింగ్‌ను కరీంనగర్‌లోపూర్తి చేసుకున్న సందర్భంగా, చిత్ర యూనిట్ సభ్యులు కూడా ఈ దర్శనంలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో డీపీఓ సతీష్ రెడ్డి, వీడియో గ్రాఫర్, డైరెక్టర్ జోహార్, ప్రొడ్యూసర్ చందు, ప్రొడ్యూస్ బీరప్పనేని శివ పాల్గొన్నారు.




## మరిమడ్లలో వరణుడి భీభత్సవం

-కురిసిన రాళ్లవాన.. తడిసిన వరిధాన్యం

-విరిగిపడిన భారీ వృక్షాలు

-అందోళన చెందుతున్న అన్నదాతలు

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:** మండలంలోని మరిమడ్ల గ్రామంలో



మరోసారి వరణుడు భీభత్సవం సృష్టించారు. ఇటీవల కురిసిన వడగళ్ల వానకు చేతికొచ్చిన వరి పంట పూర్తిగా నేలపాలు కాగా, మరోసారి శనివారం వడగళ్ల వాన కురిసి రైతులను కోలుకోలేని దెబ్బతీసింది. ఓ వైపు కోసిన వరిధాన్యం కొనుగోళు కేంద్రంలో కుప్పలు పోయగా, ఈదురుగాలులకు టార్పాలిన్లు ఎక్కడివక్కడ కొట్టుకుపోయాయి. దీంతో వరిధాన్యం పూర్తిగా తడిసిపోయాయి. అలాగే మరిమడ్ల నిమ్మపల్లి గ్రామాల మధ్యలోని ప్రధాన రోడ్డులో భారీ వృక్షం నేలవాలగా రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. వాహనలు ఎక్కడివక్కడ నిలిచిపోయాయి.

## మహిళా బిల్లుకు వ్యతిరేకతపై బీజేపీ ఆగ్రహం

-ఇండియా కూటమి దిష్టిబొమ్మ దహనం

**ప్రభాతవార్త-కోనరావుపేట:**



కొన రావుపేట మండల కేంద్రంలో మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు విషయంలో ఇండియా కూటమి అనుసరిస్తున్న తీరును నిరసిస్తూ, భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. బీజేపీ మండల అధ్యక్షులు మిరియాల్ కార్ బాలాజీ నేతృత్వంలో తరలివచ్చిన పార్టీ కార్యకర్తలు, ఇండియా కూటమికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. దేశంలో మహిళా సాధికారతకు అత్యంత కీలకమైన మహిళా బిల్లును అడ్డుకోవాలని చూడటం శోచనీయమని మండిపడ్డారు. మహిళా వ్యతిరేక ధోరణిని వీడాలని, లేనిపక్షంలో ప్రజలే తగినఇండియా కూటమి దిష్టిబొమ్మను దహనం చేసి తమ నిరసనను వ్యక్తం చేశారు. 33శాతం మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించరు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి భైరగొని సురేష్ మండల ఉపాధ్యక్షులు చింతల పరుశురాములు జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు పల్లం అన్నపూర్ణ మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు తీగల జయశ్రీ దుర్గం తిరుపతి మల్లెవెల్లి విజయ్ పిల్లి వెంకటి తదితరులు పాల్గొన్నారు

# వేములవాడ వార్త

## 15వ వార్డును ఆదర్శంగా ఉండేలా తీర్చిదిద్దుతా

వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు



**వేములవాడ టౌన్, ప్రభాతవార్త:**వేములవాడ పట్టణ ముఖచిత్రాన్ని మార్చేయడమే ధ్యేయంగా పని చేస్తూ తాను ప్రాతినిధ్యం వహిస్తున్న 15వ వార్డును అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తానని మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికను స్ఫూర్తిగా తీసుకున్న ఆయన శనివారం తన సొంత వార్డు అయిన 15వ వార్డులో పారిశుధ్య పనులను స్వయంగా పర్యవేక్షించి యంత్రాంగాన్ని పరుగులు పెట్టించారు. మురికి కాల్వల పూడికతీత పనులను దగ్గరుండి పరిశీలించడమే కాకుండా పనుల నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని అధికారులకు మరియు మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజల ఆరోగ్య భద్రతకు పెద్దపీట వేస్తున్నామని వచ్చే వర్షాకాలం దృష్ట్యా దోమల నివారణకు, వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని స్పష్టం చేశారు. కేవలం పారిశుధ్యానికే పరిమితం కాకుండా వార్డులో కొత్తగా విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయించడం, సిసి రోడ్లు,డ్రైనేజీల నిర్మాణానికి 4.20 లక్షల రూపాయలు కేటాయించడం జరిగిందనీ,అందులో భాగంగా 15 వార్డుల్లో సిసి రోడ్లు, డ్రైనేజీ కొలతలు పూర్తి చేయించడం వంటి పనులతో తనదైన శైలిలో అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న 15వ వార్డును పట్టణంలోనే ఒక ఆదర్శవంతమైన వార్డుగా తీర్చిదిద్దుతానని అలాగే పట్టణంలోని అన్ని వార్డులను సమానంగా అభివృద్ధి చేస్తూ వేములవాడను సర్వాంగ సుందరంగా మారుస్తానని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఈ అనన్యతో పాటు మున్సిపల్ అధికారులు మరియు పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## మల్యాల అంగన్వాడిలో పోషణ్ పక్వాడ్

చందుర్తి-ప్రభాతవార్త :

మండలంలోని మల్యాల గ్రామంలో అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో



పోషన్ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా శనివారం సామూహిక శ్రీమంతాలు,చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాలను నిర్వహించారు,సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ శంకరమ్మ మాట్లాడుతూ పోషణ్ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం, జన్మదిన వేడుకలు, గర్భిణీలకు సీమంతాలు నిర్వహించడం జరుగుతుందన్నారు, ఆరోగ్యలక్ష్మి ద్వారా గర్భిణీలకు బాలింతలకు భోజనాన్ని ఇవ్వడం జరుగుతుందన్నారు, అంగన్వాడి కేంద్రాలను సద్వి నియోగం చేసుకోవాలని కోరారు, అంగన్వాడి సేవలపై అవగాహన కల్పిం చారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ శారద, ఉప సర్పంచ్ నరేష్, అంగన్వాడి ఉపాధ్యాయులు మంజుల, వనిత, జ్యోతి, సంధ్య , ఆరోగ్య సిబ్బంది, పిల్లల తల్లులు, ఆరోగ్య లక్ష్మి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## జగిత్యాల అడిషనల్ ఎస్పీగా చేతన్ నితిన్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జనగామ ఏఎస్పి పనిచేసిన పండేరి చేతన్ నితిన్ ను జగిత్యాల అడిషనల్ ఎస్పీగా పదోన్నతి పై పోస్టింగ్ ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# రోడ్డు భద్రతపై ఆర్టీసీ ఉద్యోగులకు అవగాహన

**మంథని ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా శనివారం మంథని డిపో మేనేజర్ వి .శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై మంథని డిపో లో ఉద్యోగులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా ఆర్టిఏ మెంబర్ మంథని సురేష్ గారు, ఆర్టిఏ వెహికల్ ఇన్స్పెక్టర్ వంశీకృష్ణ, ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ సందర్భంగా డిఎం మాట్లాడుతూ రోడ్డు భద్రత విషయంలో మార్పు మన నుండే మొదలు కావాలని ప్రతి ఒక్క పౌరుడు రోడ్డు భద్రత పాటించాలని, హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనం నడపాలని, వేగం కన్నా ప్రాణం మిన్న అని, మద్యం సేవించి వాహనం నడప రాదని, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని కోరారు. ఆర్టిఏ ఇన్స్పెక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ ఆర్టీసీ మంథని డిపోలో సంవత్సరంలో జీరో పర్సెంట్ యాక్సిడెంట్ నమోదవడం అవడం చాలా గొప్ప విషయమని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ముగ్గురు



యాక్సిడెంట్ ఫ్రీ డ్రైవర్లకు సన్మానం చేసి బహుమతులు అందజేశారు. ప్రభుత్వ బాలికల పాఠశాల విద్యార్థులకు రోడ్డు భద్రతపై వ్యాచారచన డ్రాయింగ్ పోటీలు నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన నలుగురి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ హెడ్ కానిస్టేబుల్ ఎం సాగర్ రెడ్డి , డిపో అసిస్టెంట్ మేనేజర్ ఏంజెల్ , మెకానికల్ సూపర్వైజర్ ఇక్బాల్ , డిప్యూటీ సూపరిండెంట్ సుజాత, బాలికల పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్ తో పాటు ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు క్వార్టర్ల కేటాయింపు కొరకు కౌన్సిలింగ్

**రామగిరి ప్రభాతవార్త:** రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ ఆదేశాల మేరకు రామగుండం3, అడ్రియాల ప్రాజెక్టు ఏరియాలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు సెంటినరీ కాలనీలో గల క్వార్టర్ల కేటాయింపు కొరకు శనివారం నాడు సెక్యూరిటీ కార్యాలయ ఆవరణలో క్వార్టర్ల కేటా యింపు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. మొత్తము 193 ఖాళీ క్వార్టర్లు ఉండగా, ఫ్రెష్ అలాట్మెంట్, చేంజ్ ఆఫ్ క్వార్టర్ల కొరకు 48 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా, 08 మంది ఉద్యోగులు హాజరై, 07 మంది



క్వార్టర్లను ఎంపిక చేసు కున్నారు. వారికి త్వరలోనే క్వార్టర్ల కేటాయింపు పత్రాలు ఇస్తామని ఇంచార్జ్ ఎస్టేటు జియం బి.వి. సత్య నారాయణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయ కులు యం. రామచంద్ర రెడ్డి, సత్రం సమ్మయ్య, సివిల్ డిజియం రాజేంద్ర కుమార్, ఇంచార్జ్ పర్సనల్ విభాగాధిపతి వి.సునీల్ ప్రసాద్ ఎస్టేట్స్ అధికారి ఎస్.శ్యామల, క్వార్టర్ల విభాగం సిబ్బంది రమ్య రెడ్డి, దాసు శ్రీనివాస పాల్గొన్నారు.

# మంథని వార్త

## ఓపెన్ కాస్ట్ లలో డ్యూటీ సమయాలు మార్చాలి

-సిఐటియు నాయకులు దొమ్మటి కొమురయ్య



**రామగిరి ప్రభాతవార్త:** అధిక ఎండలు టెంపరేచర్ అధికంగా ఉండటం వలన సింగరేణి ఉపరితల గని ఓపెన్ కాస్ట్ లలో డ్యూటీ సమయాలు మార్చాలని సిఐటియు ఆర్ జి త్రీ కార్యదర్శి దొమ్మటి కొమురయ్య డిమాండ్ చేశారు .శనివారం ఓసిపి 2 లో సమావేశంలో ఆయన మాట్లాడుతూ డంపర్స్, డోజర్స్ మరియు షావెల్స్ అధిక టెంపరేచర్ ఉండటం వలన మాటిమాటికి మిషన్స్ ఆగిపోతున్నాయనీ షాట్ సర్క్యూట్ అయి ప్రమా దాలు జరిగే అవకాశం ఉందన్నారు. కార్మికులు కూడా ఎండ వేడికి తీవ్రంగా అవస్థ పడుతున్నారని కావున డ్యూటీ వేళలు మార్చి మిషనరిని మరియు కార్మికులను ఎండ భానుడి బారినుండి రక్షించాలని సిఐటియు ఆధ్వర్యంలో సింగరేణి యాజమాన్యానికి మనవి చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో నాయకులు ఎం.వెంకటేశ్వర్లు, ఆసరి మహేష్, జి, మీన ఎన్ ,రమణారెడ్డి, బి,రాములు, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభం

**మంథని రూరల్ ప్రభాతవార్త :**



స్వయం సహాయక సంఘాల లోని మహిళలను వ్యాపార వేత్తలు గా చేయాలనే లక్ష్యంతో సెల్ఫ్ ఆలీఫ్ సంయుక్తం గా నిర్వహిస్తున్న కార్యక్రమం లో భాగంగా శనివారం కన్నాల గ్రామంలో సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్ కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా అభివృద్ధి పరచడమే మంత్రి శ్రీధర్ బాబు ఆశయం అని మహిళ సంఘాల అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేస్తున్నాడని ఆయన ఆశయ స్ఫూర్తిగా మహిళలు శిక్షణ పూర్తి చేసి అనతికాలం లోనే వ్యాపార వేత్తలు గా అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు వార్డు సభ్యులు, ముస్కుల కృష్ణవేణి, కావటి రజిత గ్రామ సి ఏ కోమలత , మహిళా సంఘాల లీడర్లు, మహిళలు పాల్గొన్నారు.

## పట్టణంలో నీటి కొరత లేకుండా చర్యలు

-మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్

**మంథని ప్రభాతవార్త:**



మంథని మున్సిపల్ పరిధిలో ప్రజలు నీటి కోసం ఇబ్బంది పడకుండా వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని అవసరమైన చోట్లలో బోర్ వెల్స్ ఏర్పాటు చేస్తున్నామని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ తెలిపారు. శనివారం పట్టణంలోని 12వ వార్డు పరిధిలో బోర్వెల్ ను ఆయన ప్రారంభించారు. సందర్భంగా మాట్లా డుతూ వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని నీటి నివారణ చర్యల్లో భాగంగా ప్రజల సౌకర్యార్థం నీటి బోర్ల పనులను చేపట్టామన్నారు. దీంట్లో భాగంగా మున్సిపల్ పరిధిలోని 13 వార్డుల్లో అవసరమున్న చోటల్లో బోర్ వెల్ వేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ తో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## చదువే అన్నింటికి మూలం

-ఇంటర్ స్టేట్ టాపర్‌ను సన్మానించిన మంత్రి శ్రీధర్ బాబు

**మంథని ప్రభాతవార్త:**



విద్యను మించిన దైవం లేదని చదువు అన్నింటికి మూలం అని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. శనివారం మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఇటీవలే తెలంగాణ రాష్ట్ర ఇంటర్ బోర్డు విడుదల చేసిన ఫలితాలలో స్టేట్ ర్యాంక్ సాధించిన మంథని పట్టణం తెలంగాణ మైనార్టీ సంక్షేమ గురుకుల కళాశాలకు చెందిన విద్యార్థిని మనోజ్ఞ బైపీసీ ప్రథమ సంవత్సరంలో 440కి 436 మార్కులు సాధించింది. మైనార్టీ కళాశాల విద్యార్థిని మనోజ్ఞను తెలంగాణ ఐటి మంత్రి శ్రీధర్ బాబు అభినందించి శాలువాతో సన్మానిం చారు. మనోజ్ఞ ఉన్నత మార్కులు సాధించడం గొప్ప విషయమన్నారు. గతంలో విద్య కొందరికే అనేది ఉండేదని, ఇప్పుడు మాత్రం అందరికీ అందుబాటులో ఉందని, ప్రతి ఒక్కరూ మంచిగా చదువుకొని రాణిం చాలన్నారు. గురుకులాలు రాష్ట్రంలో ఉన్నతంగా కొనసాగుతున్నాయని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. అత్యుత్తమ మార్కులు కనబరిచిన మనోజ్ఞను మైనార్టీ కళాశాల ప్రిన్సిపాల్ శ్యామల, బోధన, బోధనేతర సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, ఖానాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ దొరగొర్ల శ్రీనివాస్,జంజర్ల నరేష్ వార్డు సభ్యులు జంజర్ల శ్రావణ్, నాయకులుసందేవేన మధుకర్, రణధీర్, సందేవేన పోషన్న, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను ఆర్థికంగా అభివృద్ధి పరచడమే మంత్రి ఆశయం

**రామగిరి ప్రభాతవార్త:** మహిళలను ఆర్థికంగా అభివృద్ధి పరచడమే మంత్రి శ్రీధర్ బాబు ఆశయమని సర్పంచులు సుంకరి మహేందర్, వీరగోని రమాదేవి శ్రీనివాస్ అన్నారు.రామగిరి మండలం ముస్యల, లొంకకేశారం గ్రామంలో మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ఉచిత కుట్టు మిషన్ శిక్షణ ఆలెఫ్, సెర్ప్,వియాట్రిస్ ఫ్యామిలీ లైఫ్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ శిక్షణ కార్యక్రమాన్ని శనివారం వారు ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ లు మాట్లాడుతూ, గ్రామ మహిళలు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించాలనే లక్ష్యంతో ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని,మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో మహిళలకు ఉపాధి మార్గాలు చూపిస్తూ వారి జీవితాల్లో మార్పు తీసుకురావాలని సంకల్పించామని తెలిపారు.ఏపీఎం పద్మ, సీసీ శ్రీధర్, ఉప సర్పంచ్ బాసినేని వినోద సత్యనారాయణ, నీలం శ్రీనివాస్, సం దీప్, మల్లయ్య, రంజిత్, వీఏఓ సునీత, అధ్యక్షురాలు ఇరుగురాల స్రవంతి, కార్యదర్శి రాగుల సంధ్య, కోశాధికారి వీరవేణి స్పందనతో పాటు గ్రామ మహిళలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బీమా పథకాలు కుటుంబాలకు కొండంత అండ

-శాఖ మేనేజర్ ఎర్రోజు వినయ్ కుమార్

**ముత్తారం, ప్రభాతవార్త:**



ప్రభుత్వ బీమా పథకాలు కుటుంబాలకు కొండంత అండగా నిలు స్తాయని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ శాఖ మేనేజర్ ఎర్రోజు వినయ్ కుమార్ అన్నారు. శనివారం ముత్తారం మం డలం దర్యాపూర్ గ్రామానికి చెందిన సల్లా స్వప్న ప్రధాన్ మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన (పీఎంజేజేబీవై) బీమా క్లైయింను తక్షణమే పరిష్కరించి, ఆమె నామినీ అయిన భర్త సల్లా సతీష్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఎర్రోజు వినయ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆధ్వర్యంలో అందిస్తున్న పీఎంజేజేబీవై వంటి బీమా పథకాలు అనుకోని పరిస్థితుల్లో కుటుంబాలకు ఆర్థిక భద్రతను కల్పిస్తాయని తెలిపారు. అందువల్ల అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాలలో చేరి వాటి ప్రయోజ నాలను వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. క్లైయిమ్ వేగంగా పరిష్కరిం చడంలో ప్రాంతీయ మేనేజర్ బదుగు బాలనాగు సహకారం ముఖ్య పాత్ర పోషించిందని పేర్కొన్నారు. తెలంగాణ గ్రామీణ బ్యాంక్ తన సేవా నిబద్ధ తను మరొకసారి చాటుతూ బాధిత కుటుంబానికి అండగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది జగదీష్, చందు పాల్గొన్నారు.

## మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలి

-సర్పంచ్ మెంగని సమత తిరుపతి

**ముత్తారం, ప్రభాతవార్త:** మహిళలు కుట్టు నైపుణ్యంతో స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదగాలని హరిపురం సర్పంచ్ మెంగని సమత తిరుపతి కోరారు. ముత్తారం మండలంలోని హరిపురం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ర్యాంప్ ప్రాజెక్ట్ ఆలిఫ్ మహిళల శక్తి ఆధ్వర్యంలో మహిళల కోసం ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాన్ని శనివారం నాడు ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మెంగని సమత తిరుపతి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత మహిళలు స్వయం ఉపాధి పొంది ఆర్థికంగా స్థిరపడాలనే ఉద్దేశంతో ఈ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మహిళలు ఇటువంటి ఉచిత అవకాశాలను సద్వినియోగం చేసుకుని సొంతంగా ఎదగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐకెపి సిబ్బంది ఎల్లమ్మ, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



## పోలీసుల వినూత్న అవగాహన కార్యక్రమం

–హెల్మెట్ ధరించిన వాహనదారులకు చాక్లెట్ల పంపిణీ

ధర్మపురి,ప్రభాతవార్త:

తెలంగాణ పోలీస్ చేపట్టిన అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమంలో భాగంగా ధర్మపురి పోలీసులు హెల్మెట్ ధరించిన వాహనదారులకు చాక్లెట్లు పంపిణీ చేస్తూ,వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించారు.ధర్మపురి సీఐ రాం నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ఎస్సై మహేష్ తమ సిబ్బందితో కలిసి శనివారం జాతీయ రహదారిపై వాహనాల తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా హెల్మెట్ ధరించిన వాహనదారులకు చాక్లెట్లు పంపిణీ చేసి,వారిని అభినందించారు.హెల్మెట్ ధరించని వాహనదారులకు హెల్మెట్ యొక్క ప్రాధాన్యతను వివరించారు.అలాగే రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం



నేటితో చివరి రోజు అయినందున నో ఫైన్ డే అనే నినాదంతో ఎవరికి జరిమానాలు విధించడం లేదని పేర్కొన్నారు.మద్యం సేవించి వాహనాలు నడపకూడదని,మైనర్లు వాహనాలు నడిపితే తల్లిదండ్రులు శిక్ష అనుభవించాల్సి వస్తుందని హెచ్చరించారు.ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని సూచించారు.

# ధర్మపురి వార్త

## బాధిత కుటుంబాలను ఆదుకుంటాం

- రాష్ట్రమంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి,ప్రభాతవార్త



బాధిత కుటుంబాలను ప్రభుత్వ పక్షాన ఆదుకుంటామని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి మండలం రాయపట్నం గ్రామానికి చెందిన గటికె చిన్నయ్య గత మూడు సంవత్సరాల క్రితం విద్యుత్ షాక్‌తో మరణించగా ప్రభుత్వ పక్షాన రూ.5 లక్షల విలువగల చెక్కును శనివారం మంత్రి లక్ష్మణ్ కుమార్ గ్రామంలో నిర్వహించిన ఓ సమావేశంలో మృతుని భార్య గటికె అమ్మాయికి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాయపట్నం గ్రామంలో ఏదైనా సమస్య లుంటే తన దృష్టికి తీసుకురావాలని గ్రామస్తులకు సూచించారు. కొందరు గ్రామస్తులు గ్రామంలోని సమస్యలను దృష్టికి తీసుకురాగా వాటి పరిష్కారం కోసం రూ.30 లక్షల నిధులను మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్,జిల్లా ట్రాన్స్కో ఎస్ ఈ సుదర్శనం,డి ఈ గంగారం,గ్రామానికి చెందిన ప్రజాప్రతి నిధులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళ రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించడం దురదృష్టకరం

-బిజెపి నాయకులు మామిడిపెల్లి ప్రసాద్

ఎండపల్లి ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలో పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్ పార్టీ, దాని మిత్రపక్షాలు వ్యతిరేకించడం దురదృష్టకరమని బిజెపి ఎండపల్లి మండల నాయకులు మామిడిపెల్లి ప్రసాద్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ దూరదృష్టితో మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించి 50శాతం సీట్లు పెంచి చట్టసభల్లో మహిళలకు సముచిత స్థానం కల్పించాలని రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్లో



ప్రవేశ పెడితే కాంగ్రెస్,దాని మిత్రపక్షాలు తమ వక్రబుద్ధిని ప్రదర్శించి మహిళలపై వారి చిత్తశుద్ధిని బయటపెట్టాయన్నారు. మహిళా సాధికారత గురించి కాంగ్రెస్ నాయకులు వేదికలపై ఊకదంపుడు ఉపన్యాసాలు ఇవ్వడం తప్ప, మహిళా సాధికారతపై వారికి చిత్తశుద్ధి లేదని ఆరోపించారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్,దాని మిత్రపక్షాలకు మహిళా లోకం చేతుల్లో సరైన గుణపాఠం తప్పదని ప్రసాద్ హెచ్చరించారు.

## ఇండియా కూటమి దిష్టి బొమ్మ దగ్ధం

ధర్మపురి,ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీతోపాటు కాంగ్రెస్ మిత్రపక్షాలు మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించినందుకు నిరసనగా ధర్మపురి బిజెపి ఆధ్వర్యంలో పట్టణంలోని గాంధీ విగ్రహం వద్ద శనివారం కాంగ్రెస్,ఇండియా కూటమిల దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ మహిళలకు పెద్దపీట వేయాలని బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తుంటే,అలాంటి ప్రయ త్నానికి ఇండియా కూటమి వ్యతిరేకించడం చాలా దుర్మార్గమైన సంఘటన అని విమర్శించారు. ఇండియా కూటమి దేశంలోని 70 కోట్ల మంది మహిళలను అవమానించారని ఆరోపించారు. భవిష్యత్తులో జరిగే ఎన్నికల్లో మహిళలు ఏకతాటిగా కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గాజు భాస్కర్,పిల్లి శ్రీనివాస్,బెజ్జారాపు లవన్, స్తంభంకాడి శ్యాం,తిరుమందాస్, సత్యనారాయణ,ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు

## ఉపసర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షుడిగా ముత్యాల స్వామి

గొల్లపెల్లి,ప్రభాతవార్త :



గొల్లపెల్లి మండల ఉపసర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షుడిగా మల్లన్నపేట ఉపసర్పంచ్ ముత్యాల స్వామి శనివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండలంలోని వివిధ గ్రామాల ఉపసర్పంచ్‌లు కలిసి ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ముత్యాల స్వామి మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి మద్దతు తెలిపి ఎన్నిక చేసిన అందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ బాధ్యత తనపై మరింత బాధ్యతను పెంచిందని, సేవా భావంతో పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని హామీ ఇచ్చారు.ఈ ఎన్నికకు సహకరించిన గొల్లపెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు నిశాంత్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ భీమా సంతోష్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నేరెళ్ల మహేష్, రాఘవపట్నం సర్పంచ్ కాసారపు భవాని అరవింద్ గౌడ్, దట్నూర్ సర్పంచ్ బేక్కం గంగన్న, గోవిందుపల్లి సర్పంచ్ మ్యాక స్వామి, మాజీ సర్పంచ్‌లు రెవెళ్ల సత్తన్న, రెవెళ్ల లింగన్న, చిర్ర గంగాధర్, పురాంశెట్టి వెంకటేశం,నాయకులు కొండా వెంకటేష్ గౌడ్ తదితరులు, అలాగే వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు పాల్గొన్నారు.

## 20న జరిగే సీఎం రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలి

-సీఎం సభకు అధిక సంఖ్యలో హాజరు కావాలి

-ప్రభుత్వ విప్, శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** ఈనెల 20 వ తేదీ సోమవారం రోజున మంథని నియోజకవర్గంలోని కాటారం మండలం కేంద్రంగా జరగబోయే సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగ సభకు అధిక సంఖ్యలో హాజరై సభను విజయ వంతం చేయాలని ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు పిలుపునిచ్చారు. శనివారం పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పెద్దపల్లి మండలం, పట్టణ కౌన్సిలర్లు, పలు గ్రామాల సర్పంచ్‌లు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి సీఎం రేవంత్ రెడ్డి పర్యటనను సఫలం చేసే దిశగా కాంగ్రెస్ నాయకులు పని చేయాలని దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత బిఆరఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో లక్ష కోట్లు దుర్వినియోగం చేశారని, కాళేశ్వరంలో కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో ఈ ప్రాంత రైతాంగానికి సాగునీరు అందించడంలో విఫలమయ్యారన్నారు. కేవలం కాళేశ్వరం ప్రాజెక్టు సిద్దిపేట, గజ్వేల్ ప్రాంతా ప్రజలకు నీరాందెల కృషి చేశారన్నారు. అందుకే 2023 లో జరిగిన ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ అభ్యర్థులను ఉమ్మడి



కరీంనగర్ జిల్లా ప్రజలు కారుకాచి వాత పెట్టారని పేర్కొన్నారు. సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో డ్యామ్ సేఫ్టీ అధికారులను నియమించి, మళ్లీ పునర్నిర్మిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, నుగిల్ల మల్లయ్య, వైస్ చైర్మన్ ముస్కాన్ నాజ్ నయ్యర్, కౌన్సిలర్లు కొమ్ము సుధాకర్, మొలుగూరి కమల్, గుజ్జుల కుమార్, తూముల లత సుభాష్, అక్కేపల్లి సుజాత క్రాంతి, పూదరి అనూష మహేందర్, పూరేళ్ళ శైలజ సుధాకర్, పస్తం లక్షి ్మ జంపయ్య, సర్పంచ్‌లు పెర్కా రిబ్కా సంతోష్, ఆరె సంతోష్, మేకల రోజా రాణి విజయ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పెరిక కుల సంఘం సర్వసభ్య సమావేశం

జిల్లా అధ్యక్షునిగా దుండే మల్లేశం ఎంపిక

**గోదావరిఖని, ప్రభాతవార్త:**పెద్దపల్లి జిల్లా పెరిక కుల సంఘం ఆధ్వర్యంలో శనివారం గోదావరిఖనిలో నిర్వహించిన సర్వసభ్య సమావేశం ఘనంగా జరిగింది. జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో కుల బంధువులు, నాయకులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా జరిగిన చర్చల్లో సంఘ బలోపేతం, సామాజిక ఐక్యత, యువత భాగస్వామ్యం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు.సమావేశానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ పెరిక కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గటిక విజయ్ కుమార్, గౌరవ అధ్యక్షుడు మద్ద లింగయ్య, అసోసియేట్ అధ్యక్షుడు సుంకరి ఆనంద్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కీత విజయ్ కుమార్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కందుల సంధ్యారాణి పాల్గొన్నారు.అలాగే కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గాండ్ల చంద్రశేఖర్, యువజన విభాగం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు పొకల నాగయ్య, సీనియర్ నాయకులు మీసా అర్జున్ రావు, బోడకుంటి చొక్కయ్య తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా పెరిక కుల సంఘం కొత్త అధ్యక్షునిగా దుండే మల్లేశంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆయనను సభలోని నాయకులు అభినందిస్తూ, సంఘ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. కొత్తగా ఎన్నికైన మల్లేశం మాట్లాడుతూ సంఘాన్ని మరింత బలోపేతం చేసి, సభ్యుల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానని తెలిపారు.రామగుండం కార్పొరేషన్ అధ్యక్షుడు పోతరాజు అంజయ్య, ప్రధాన కార్యదర్శి మార్త రాజేశం, మంచిర్యాల అధ్యక్షుడు బొడ్డు శంకర్ తదితరులు మాట్లాడుతూ పెరిక కుల సంఘం ఐక్యతతో ముందుకు సాగితే సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. యువత ముందుకు వచ్చి సంఘ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.సమావేశం అనంతరం కొత్త కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ, సంఘాన్ని మరింత విస్తరించే దిశగా కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించారు. కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగగా, చివరగా నాయకులకు సన్మానం చేసి సభను ముగించారు.



## ఇశ్రాజ్పల్లిలో పోషణ పక్వాడా

**గొల్లపల్లి, ప్రభాతవార్త:** మండలం లోని ఇస్రాజ్‌పల్లి అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్వాడలో భాగంగా గర్భిణీలకు శ్రీమంతాలు, పిల్లలకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం కార్యక్రమాలు నిర్వహించారు. ప్రీస్కూల్ పిల్లలకు ఆటపాటల ద్వారా విద్య బోధనను ప్రదర్శించారు. కార్యక్రమంలో సూపర్వైజర్ జ్యోతి, ఉపసర్పంచ్ శ్రీరాముల రాజ మల్లయ్య, వార్డు సభ్యులు, సిబ్బంది, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ అంటేనే అవినీతి, కమీషన్లు,స్కామ్‌లు

❖హైదరాబాద్ ప్రాంతంలో 5 లక్షల కోట్ల భూ స్కాములు

❖జగిత్యాలలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్‌లు గత ప్రభుత్వంలోనివే

❖మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



కాంగ్రెస్ అంటేనే అవినీతి కమిషన్లు స్కామ్ములని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ప్రెస్ మీట్ పై మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ స్పందించారు ఈ సందర్భంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు సందర్భంగా కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూకెసిఆర్ పాలనలో 2016 నుంచి 2023 వరకు కొత్తగా 6,47,479 రేషన్‌కార్డులను గత ప్రభుత్వం జారీ చేసిందన్నారు. తద్వారా 20.69 లక్షల మంది లబ్ధిపొందినట్టు తెలిపారు.ప్రస్తుతం రాష్ట్రంలో 89.95 లక్షల తెల్ల రేషన్‌కార్డులు, 2.81 కోట్ల మంది లబ్ధిదారులు ఉన్నారుఈ వివరాలను శాసనమండలిలో మంత్రి ఉత్తమ్ సమాధానమిచ్చారని గుర్తు చేశారు రాష్ట్రంలోని నిరుపేదలకు 20లక్షల ఇండ్లు నిర్మిస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం, మొదటి విడతలో మంజూరు చేసిన 4.5లక్షల ఇండ్లలో చాలామంది అనర్హులను ఎంపిక చేసిందని గుర్తు చేశారు రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ విషయంలో ఎలాంటి పురోగతి లేదని ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి అధికారుల్లో నిరక్ష్యం, అలసత్వం కనిపిస్తుందని చెప్పారు రెండున్నర సంవత్సరాల్లో ఎన్ని వేల ఇందిరమ్మ ఇళ్లు పూర్తి చేసి ప్రారంభించారని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను ప్రశ్నించారు జగిత్యాల జిల్లా లో నిర్వహించిన 4,520 డబుల్ బెడ్రూం కేసీఆర్ ప్రభుత్వం లో కట్టినవేకాంగ్రెస్ అంటేనే అవినీతి, కమీషన్లు, స్కామ్‌లుహైదరాబాద్ పరిసరాల్లోని సుమారు 9,292 ఎకరాల పారిశ్రామిక భూములకు సంబంధించి రూ. 5 లక్షల కోట్ల భూ కుంభకోణంఅమృత్ టెండర్లు, మూసీ ప్రక్షాళన ప్రాజెక్టులలో భారీ అవినీతిరేవంత్ రెడ్డి కేబినెట్‌లోని ఒక మంత్రికి ఖ10 పర్సెంట్ మంత్రిఖ అనే పేరుందికార్పొరేషన్లకు కేటాయించిన రూ. 14,522 కోట్లలో కేవలం రూ. 306 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని, మిగిలిన నిధులను దుర్వినియోగం చేశారుగురుకుల పాఠశాల 200 కోట్ల కోడిగుడ్ల అవినీతి సింగరేణి కోల్ స్కాం ఈ రేవంత్ రెడ్డి క్యాబినెట్ ఉన్న మంత్రులు అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్నారు అవినీతి పై లక్ష్మన్ కుమార్ మాట్లాడితే దెయ్యాలు వేదాలు వల్లడిస్తున్నట్లు ఉందన్నారు రోళ్లవాగు ప్రాజెక్టు పనులు 95 శాతం బీఆర్ఎస్ ప్రభుత్వం చేసింది.ఒక షెట్టర్ ఏర్పాటు చేయడం ఒక్కటే మిగిలిందికాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చి రెండున్నర కావస్తోందిఒక ప్రాజెక్టుకు ఒక షెట్టర్ పెట్టడానికి చొరవ తీసుకోని ప్రభుత్వాన్ని మనం చూస్తున్నాం. ఇది అవగాహన లేని ప్రభుత్వం పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం నంది మేడారం గ్రామంలోని నంది రిజర్వాయర్‌కు అనుబంధంగా నిర్మిస్తున్న లింక్ కాల్వ అర్ధంతరంగా నిలిచిపోయింది. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో కేసీఆర్ సహకారంతో మూడేండ్ల క్రితం మల్లాపూర్ నుంచి వెల్గటూరు మండల చివరి గ్రామాలకు సాగునీటిని సరఫరా చేయడానికి రూ.13 కోట్లుమంజూరు చేయించాం. ఈ నిధులతో నంది రిజర్వాయర్ నుంచి 2.5 కిమీ దూరం వరకూ లింకు కాలువ పనులు ప్రారంభించాం, దాదాపు 90 శాతం పూర్తయిందన్నారు. మిగతా కేవలం 10 శాతం పనులను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేయించడం లేదు.ఈ కాలువ నిర్మాణం పూర్తికి ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శ్రద్ధ వహించడం లేదని ఎద్దేవా చేశారు

# మొక్కజొన్న కొనుగోళ్లు కేంద్రం ప్రారంభం

**-ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయ రమణారావు**

ఓదెల,ప్రభాతవార్త:



ఓదెల మండలం, పోత్కపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో మార్క్‌ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోళ్ల కేంద్రాలను శనివారం ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు ఈ సందర్భంగా ప్రభుత్వ వీప్ ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తోంది అన్నారు. గతంలో మొక్కజొన్న రైతులకు ఎదురైన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, ఈసారి ముందుగానే కొనుగోలు కేంద్రాలను అందుబాటులోకి తీసుకు వస్తున్నామన్నారు రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు అన్నారు.మొక్కజొన్న క్వింటాకు రూ. 2,400/ మద్దతు ధర నిర్ణయించిందన్నారు రైతుల సౌకర్యార్థం మార్క్‌ఫెడ్ ద్వారా వ్యవసాయ మార్కెట్ కమిటీల, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నాణ్యత ప్రమాణాల ప్రకారం మొక్కజొన్నలను కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు అలాగే ఈనెల 21న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరుగుతుందని అన్నారుఅనంతరం పోత్కపల్లి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేయగా ఈ సమావేశానికి ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు పాల్గొని ఈ సందర్భంగా కార్యకర్తలతో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ నెల 20 వ తేదీ సోమవారం మంథని నియోజకవర్గంలోని కాటారం మండల కేంద్రంలో జరగబోయే బహిరంగ సభకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచ్చేస్తున్న నేపథ్యంలో అట్టి బహిరంగ సభను విజయవంతం చేసేలా శనివారం ఓదెల మండలంలోని పలు గ్రామాల సర్పంచ్ లు, ముఖ్య నాయకులతో కలిసి సమీక్షా సమావేశం ఏర్పాటు చేసి ప్రతి గ్రామం నుండి అధిక సంఖ్యలో ప్రజలను తీసుకురావాలని దిశ నిర్దేశం చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావుఈ కార్యక్రమంలో మార్క్ పేడ్ అధికారి మునావర్, మార్కెట్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు,మూల ప్రేమ్ సాగర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు,అల్ల సుమన్ రెడ్డి, స్థానిక సర్పంచ్ అంబాల సారమ్మ కొమురయ్య, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, విజేందర్ రెడ్డి, సర్పంచులు పిట్టల రవికుమార్, గంగిశెట్టి ప్రభాకర్ రంగు మల్లేష్ పల్లె కనకయ్య చిట్ల రాము ఆవాల ప్రసాద్ తంగళ్ళ నరసింహారెడ్డి గుగులోత్ నిమ్మ , పుప్పాల స్వప్న శంకర్, కంకణాల లావణ్య భాస్కర్ రెడ్డి పడాల భాగ్యలక్ష్మిరాజు,బొంగోని రమ శ్రీనివాస్, కొప్పుల పద్మా రవి, ఉప సర్పంచ్ రెడ్డి రజనీకాంత్ ఊరకొండ వినయ్ చొప్పరి రాజయ్య బైరి రవి బోడకుంట రాజన్న తీర్థాల వీరయ్య వంగ రాయమల్లు గోపతి ప్రవీణ్ గడిగొప్పుల సంతోష్ నాగపురి రవి రాపల్లి రాజయ్య రాచర్ల రాకేష్ మీనుగు సంతోష్ వివిధ గ్రామాల సర్పంచులు ప్రజా ప్రతినిధులు మాజీ ఎంపిటిసిలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఉద్యోగులకు చట్టబద్ధ పని వేళలు అమలు చేయాలి

**-జిల్లా కలెక్టర్‌కు యూనియన్ నాయకుల వినతి**

గోదావరిఖని ,ప్రభాతవార్త:

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లో పని చేస్తున్న ఉద్యోగులకు చట్టబద్ధమైన పని వేళలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ యూనియన్ నాయకులు జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ, తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ వర్కర్స్ అండ్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటియుసి) నగర కమిటీ అధ్యక్షుడు మద్దెల దినేష్, కార్యదర్శి ఎం.ఎ. గౌస్ ఈ మేరకు శనివారం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మున్సిపల్ కార్పొరేషన్‌లో ఉద్యోగుల కోసం చట్టబద్ధమైన పని వేళలు అమలు కావడం లేదని ఆరోపించారు. ప్రస్తుత కమిషనర్ తన ఇష్టానుసారంగా విధులు నిర్వహణ సమయాలను నిర్ణయించడం వల్ల ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఉదయం 9 గంటలకు విధులకు హాజరయ్యే సిబ్బంది రాత్రి 9 నుంచి 10 గంటల వరకు కార్యాలయంలోనే ఉండాల్సి వస్తోందని పేర్కొన్నారు.దీని వల్ల ముఖ్యంగా సుదూర ప్రాంతాల నుంచి వచ్చే ఉద్యోగులు రవాణా సౌకర్యాల లేమితో ఇబ్బందులు పడుతున్నారని, మహిళా ఉద్యోగులు మరింత కష్టాలను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీర్ఘకాలం నిరంతరంగా విధులు నిర్వహించడం వల్ల సిబ్బందిలో ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయని తెలిపారు.దేశవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లో ఎనిమిది గంటల పని విధానం అమలులో ఉన్నప్పటికీ, రామ గుండంలో మాత్రం దీనికి విరుద్ధంగా పరిస్థితులు ఉన్నాయని విమర్శించారు. కార్యాలయ సమయాలపై స్పష్టమైన నియంత్రణ లేకపోవడం వల్ల ఉద్యోగుల వ్యక్తిగత జీవితం దెబ్బతింటోందని అన్నారు.ఈ విషయంపై జిల్లా కలెక్టర్ తక్షణం స్పందించి, చట్టబద్ధమైన పని వేళలు అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా మహిళా ఉద్యోగులకు అనుకూల వాతావరణం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఇదే అంశంపై సీడీఎంఏ హైదరాబాద్, ఆర్‌డీఎంఏ వరంగల్ అధికారులకు కూడా వినతిపత్రాలు పంపినట్లు తెలిపారు

# ఇంకా పాత వారికే నా అందలం?

⬟ఇంకెప్పుడు మాకు న్యాయం?

⬟కొత్తగా గెలిచిన వారికి ఛాన్స్ ఇవ్వరా?

⬟బిఆర్ఎస్ తీరుపై కొందరి అలక

మల్యాల/ప్రభాతవార్త:

బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు వారికే, అధికారంలో లేకున్నా వారికే మీటింగ్ లో ఛాన్స్ ఇస్తే మాకు ఎప్పుడు గుర్తింపు ఇస్తారు అనే ప్రశ్న నూతనంగా ఎన్నికైన కొందరు లీడర్లు, పార్టీ జెండా మోసిన సీనియర్లు ప్రశ్నిస్తున్నారు, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య శ్రేణులు కార్యకర్తల సమావేశంలో తమకు అవకాశం ఇవ్వాల్సి ఉన్నప్పటికీ కనీసం పట్టించుకోవడంలేదని వారు ఆవేదన చెందుతున్నారు, మాజీ సీఎం కేసీఆర్ జగిత్యాల పర్యటన సన్నాహక సమావేశం ఓ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు, ఈ సమావేశంలో మండలంలోని పార్టీ ముఖ్యనాయకుల తో పాటు కార్యకర్తలు, ఇటీవల పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన వారంతా హాజరయ్యారు, సమావేశంలో తమకు స్టేజిపై ఆహ్వానించి గెలిచిన వారికి గుర్తింపు ఇవ్వలేదన్న అలకతో వారు సోషల్ మీడియా వేదికగా తమకు గుర్తింపు ఇవ్వకపోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేస్తూ పోస్టులు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి, కొత్తగా ఎన్నికైన ఉప సర్పంచ్ వార్డు మెంబర్లకు స్టేజి మీదకి పోయే అర్హత కూడా లేదా? ఇక రాదా?, అని ప్రశ్నిస్తున్నారు,ఇంకా పాత వారికే గుర్తింపిస్తున్నారని, ప్రత్యేక తెలంగాణ సాధనలో బి ఆర్ ఎస్ జెండా మోసి ఎన్నో ఉద్యమంలో పాల్గొన్నామని, అంతేకాకుండా 2001 నుండి పార్టీ జెండా మోస్తున్న కార్యకర్తలను ఉద్యమ కా తులకు గుర్తింపు లభించడం లేద ని ఆవేదన వ్యక్తం చేశారు, అధికారంలో ఉన్నా వారిదే,,, లేకున్నా వారిదేఆధిపత్యం నడుస్తుందని, పార్టీ బలోపేతం తిరిగి అధికారంలోకి రావడానికి కొత్తగా గెలిచిన వారిని కూడా కలుపుకొని పార్టీ అధికారంలోకి వచ్చేందుకు పార్టీ నాయకులు చొప్పదండి మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ తమకు గుర్తింపు ఇవ్వాలని ఈ సందర్భంగా వారు కోరారు.

# రైతు భరోసా సభను విజయవంతం చేయాలి

**-మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

మంథని ప్రభాతవార్త:




రాష్ట్రంలోని రైతులకు రెండవ విడత రైతు భరోసా నిధులను విడుదల చేయడానికి మంథని నియోజకవర్గం కాటారం మండలంలో పాల్గొనడానికి వస్తున్న ముఖ్యమంత్రి సభను కాంగ్రెస్ కార్యకర్తలు విజయవంతం చేయాలని ఐటీ మంత్రి శ్రీధర్ బాబు కోరారు.శనివారం మంథని పట్టణంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఆయన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలతో మాట్లాడారు. కాటారంలో నిర్వహించనున్న రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనమల రేవంత్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో పాటు మంత్రివర్గ సహచరులు. రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొననున్నారు అని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, రైతు భరోసా పథకం రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ సమావేశంలో మంథని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్, మంథని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఐలి ప్రసాద్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, విద్యుత్ సలహా మండలి శశి భూషణ్ కాచే తో పాటు రామగిరి, కమాన్పూర్, ముత్తారం. పాలకుర్తి మండలాల పార్టీ అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ కేసు విచారణ

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త:** మండలములోని రామోజీపేట గ్రామానికి చెందిన ఫిర్యాదు దారు శ్రావణ పల్లి నాంపల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సీ ఎస్టీ కేసు నమోదు కాగా శనివారం డిఎస్పీ నాగేంద్ర చారి విచారణ చేపట్టినట్లు ఎస్ ఐ తెలిపారు. ఫిర్యాదు దారుకున్న సర్వే నంబర్ 24 నందు గల అసైన్డ్ భూమి గ్రామ సర్పంచ్ భూమయ్య మరియు మరికొందరు ఐకెపి సెంటర్ కోసం వాడుకుంటున్నారన్న నేపముతో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.



## జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీకళాశాలలో ప్రారంభమైన ప్రవేశాలు......ప్రిన్సిపాల్.

వీణవంక,(ప్రభాతవార్త):

జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ, పిజి కళాశాలలో 2006!!07 విద్యా సంవత్సరానికి గాను ప్రవేశాలు ప్రారంభమయ్యాయి కళాశాల ప్రిన్సిపాల్ బి.రమేష్ అన్నారు.వచ్చే విద్యా సంవత్సరం ప్రవేశాలకు శనివారం అధ్యాపకులు ప్రచారం చేపట్టారు.అధ్యాపకులు కరపత్రాలు, వాల్



పోస్టర్లతో ఇంటింటా తిరుగుతూ కళాశాలలోని వసతులు,బోధనా పద్ధతులు,కోర్సు గురించి విద్యార్థులకు వివరించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ డిగ్రీ అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైందన్నారు. విద్యార్థులు దోస్తు ద్వారా అడ్మిషన్ కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. మొదటి విడత రిజిస్ట్రేషన్ మే 7 తారీఖు వరకు ఉందన్నారు విద్యార్థులు మొబైల్ కు ఆధార్ కార్డు లింక్ ఉండాలని, విద్యార్థులు తమ ఎస్ ఎస్ సి మెమో, అలాగే కుల,ఆదాయ ధృవీకరణ పత్రాలు ,ఒక ఫోటో, ఆధార్ కార్డు తో పాటు ఇంటర్ పాసైన హాల్ టికెట్ నెంబర్ లేదా షార్ట్ మేము తీసుకుని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు వస్తే కళాశాలలో ఉచితంగా రిజిస్ట్రేషన్ చేయడము జరుగుతుందని తెలిపారు. ఇంటర్ పాసైన విద్యార్థులు జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోనే చేరాలని కోరారు. అర్హత,నైపుణ్యం గల అధ్యాపకుల బోధనలు, కళాశాల వసతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమములో స్టాఫ్ సెక్రటరీ డా. గణేష్,అధ్యాపకులు ఉమాకిరణ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్‌లో అరైవ్ అలైవ్ అవగాహన సదస్సు

### -- రహదారి భద్రతపై పోలీసు, రవాణా శాఖల పిలుపు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

హుజురాబాద్ పట్టణంలో ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా రహదారి భద్రతపై అవగాహన కల్పించేందుకు అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఏసిపి మాధవి, ఆర్టీఓ కంచి వేణు, సిఐ కరుణాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ రొంటాల సుహాసిని మనోజ్ రావు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొని వాహనదారులకు భద్రతా సూత్రాలను వివరించారు. ఈ సందర్భంగా ఏసిపి మాధవి మాట్లాడుతూ... ప్రయాణంలో ప్రతి ఒక్కరూ నియమాలను తువ తప్పకుండా పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్లలో ప్రయాణించే వారు సీటబెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, మద్యం సేవించి వాహనం నడపడం ప్రాణాంతకం, అది నేరం కూడా అని వివరించారు. మితిమీరిన వేగం ప్రాణాలను హరిస్తుందని, నిలకడైన వేగంతోనే గమ్యాన్ని సురక్షితంగా చేరుకోగలరని పేర్కొన్నారు. డ్రైవింగ్ చేస్తున్న సమయంలో మొబైల్ ఫోన్ వాడకం ప్రాణాల మీదకు తెస్తుందని, ట్రాఫిక్ సిగ్నల్స్, నిబంధనలను గౌరవించడం ప్రతి పౌరుడి బాధ్యత అన్నారు. వేగం ప్రాణాలను తీస్తుంది జాగ్రత్త ప్రాణాలను కాపాడుతుందని, మీ కోసం ఇంట్లో మీ కుటుంబ సభ్యులు వేచి చూస్తున్నారనే విషయాన్ని మర్చిపోవద్దని హెచ్చరించారు. అనంతరం అందరిచేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## మహిళలకు తీవ్ర అన్యాయం చేసిన కాంగ్రెస్-ఇండియా కూటమి

### -- బిజెపి జిల్లా అధ్యక్షులు కృష్ణారెడ్డి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

మహిళలకు చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించే నారీ శక్తి వందన్ అధినియం బిల్లును కాంగ్రెస్, ఇండియా కూటమి అడ్డుకొని, మహిళలకు తీవ్ర అన్యాయం చేశాయని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. శనివారం హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మహిళా బిల్లును వ్యతిరేకించిన కాంగ్రెస్, ఇండియా కూటమి తీరును నిరసిస్తూ బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 17 దేశానికి, మహిళా లోకానికి చీకటి రోజు లాంటిదని అన్నారు. ప్రజలకు మేలు చేసే ఏ చట్టాన్ని అయిన వ్యతిరేకించడం కాంగ్రెస్ పార్టీ నైజమన్నారు. మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే కాంగ్రెస్ ఓర్వ లేకపోయిందని ఘాటుగా విమర్శించారు. కాంగ్రెస్ మొదటి నుంచి మహిళా వ్యతిరేకే అన్నారు.



విపక్షాల అసలు స్వరూపం బయటపడిందని, మహిళలకు ద్రోహం చేస్తుంది ఎవరో దీంతో బహిర్గతమైందన్నారు. కాంగ్రెస్, ఇండియా కూటమి పార్లమెంటు సాక్షిగా మహిళా హక్కులను కాల రాయడం వారి ద్వంద నీతికి నిదర్శనంగా నిలుస్తుందన్నారు. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే కాంగ్రెస్, ఇండియా కూటమి బిల్లును వ్యతిరేకించాయని అన్నారు. డీలిమిటేషన్, మహిళల 33 శాతం రిజర్వేషన్లకు వ్యతిరేకంగా వ్యవహరించిన కాంగ్రెస్ ను దేశం ఎప్పటికి క్షమించదని, ముఖ్యంగా మహిళలు కాంగ్రెస్, ఇండియా కూటమి మహిళల విశ్వాసాన్ని కోల్పోయిందన్నారు. సిఎం రేవంత్ రెడ్డి మహిళల విషయంలో మొసలి కన్నీరు కారుస్తున్నారని, అసలు కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన ఆరు గ్యారెంటీలతో మహిళలను తీవ్రంగా మోసం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, మండల అధ్యక్షులు పొరపల్లి కొండల్ రెడ్డి, కందుగుల సర్పంచ్ ముప్పు మహేష్, కౌన్సిలర్లు పంజాల మనోజ్, కొండ ప్రశాంతి, కొలుగూరి సుమలత, తూర్పాటి లక్ష్మీదుర్గ, రావుల వేణు, గంగిశెట్టి ప్రభాకర్, పైళ్ల వెంకట్ రెడ్డి, గంగిశెట్టి రాజు, యాంసాని శశిధర్, రావుల పున్నం చందర్, ఆవుల రాజ్ కుమార్, నరాల రాజశేఖర్, తిప్పబత్తిని రాజు, యాళ్ల సంజీవ రెడ్డి, సబ్బని రమేష్, గంట సంపత్, కొలిపాక శ్రీనివాస్, వెంకటేష్, అనిల్, ఎర్ర శ్రీధర్, కుమారస్వామి, భాస్కర్, రవీందర్, మాధవి, సంపత్ రెడ్డి, సహదేవ్, ఓదెలు, కుమార్, అనిల్, రఘుపతి రెడ్డి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఐలోని మల్లన్న జాతర ఏర్పాట్లు

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

అతి ప్రాచీన చరిత్ర కలిగిన శ్రీ స్వయంభు ఐలోని మల్లన్న జాతర ఈనెల 19న హుజురాబాద్ మండలం సిర్సపల్లిలో జరగనుందని దేవాలయ అభివృద్ధి కమిటి తెలిపింది. 100 సంవత్సరాల చరిత్ర కలిగిన ఐలోని మల్లన్న దేవాలయం సిర్సపల్లి, కొత్తపల్లి, రంగాపూర్ గ్రామాల శివారులో ఉంటుందని, ఈ దేవాలయానికి అతి పురాతన చరిత్ర ఉందని వారు తెలిపారు. ఆదివారం ఉదయం బోనాలు, పట్నాలు వేయడం జరుగుతుందని, అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. జాతర కోసం వచ్చే భక్తులకు అన్ని రకాల ఏర్పాట్లను చేస్తున్నట్లు వారు తెలిపారు. ఒగ్గు కళాకారుల ప్రదర్శనను ఏర్పాటు చేసినట్లు కమిటి తెలిపింది.



## ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీసే డంపింగ్ యార్డ్ ను రద్దు చేయాలి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీసే డంపింగ్ యార్డ్ ను వెంటనే రద్దు చేయాలని ఈ సందర్భంగా పలువురు వక్తలు అన్నారు. శనివారం హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద డంపింగ్ యార్డ్ రద్దు కోసం అఖిలపక్ష




కమిటి ఆధ్వర్యంలో 27వ రోజు రియల్ ఎస్టేట్ వ్యాపారుల అసోసియేషన్ సభ్యులు నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా రియల్ ఎస్టేట్ అసోసియేషన్ నాయకులు బండారి సదానందం మాట్లాడుతూ డంపింగ్ యార్డ్ ఏర్పాట్లను నిరసిస్తూ 27 రోజులుగా ప్రజలు వివిధ రూపాల్లో తమ నిరసనలు తెలుపుతున్నారని, ఇది ప్రభుత్వానికి తెలియడం లేదా అన్నారు. రాజకీయాలకతీతంగా ప్రజల ప్రాణ రక్షణ కోసం, పర్యావరణ రక్షణ కోసం జరుగుతున్న నిరసన దీక్షలను ప్రభుత్వం గుర్తించి తన ఆలోచనలు మానుకోవాలన్నారు. అనంతరం ర్యాలీగా వెళ్లి తహశీల్దార్ నరేందర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రియల్ ఎస్టేట్ అసోసియేషన్ కొయ్యడ రమేష్, ధనవర్ష రాజు, ఆర్కే రమేష్, కొండ గణేష్, ఇస్మాయిల్, తిప్పారపు భువన చంద్ర, ముక్క రమేష్, మొకిలి శ్రీనివాస్, కొలిపాక రమేష్, ఇప్పలపల్లి చందు, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, కౌన్సిలర్ లు సొల్లు సునీత, బండ సింధుజ, సర్పంచులు వంతడుపుల కస్తూరి, కటుకూరి మల్లారెడ్డి, నాయకులు సొల్లు బాబు, పుల్ల రాధ, పంజాల జ్యోతి, ఈశ్వర్ రెడ్డి, గుడిపాటి జయపాల్ రెడ్డి, చందుపట్ల జనార్దన్, వేల్పుల రత్నం, డాక్టర్ తడికమల్ల శేఖర్, కొలిపాక సమ్మయ్య, తులసి లక్ష్మణత మూర్తి, మార్త రవీందర్, వేల్పుల ప్రభాకర్, తునికి సమ్మయ్య, సందేల వెంకన్న, గోపగాని ఐలయ్య, ఎల్లయ్య, బత్తుల రాజలింగం, కొత్తూరు జీవన్ కుమార్, అయిత హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల సాధన కోసమే సమ్మె

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

ఎంతో కాలంగా అపరిష్కృతంగా ఉన్న ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసమే ఈనెల 22 నుండి ఆర్టీసీ కార్మికుల సమ్మె నిర్వహిస్తున్నామని కార్మికులు అన్నారు. శనివారం హుజురాబాద్ ఆర్టీసీ డిపో ముందు గేటు మీటింగ్ జరిగింది. ఈ సమావేశంలో కార్మికుల జేఏసీ చైర్మన్ టిఎస్ సింగ్ మాట్లాడుతూ... కార్మికుల కోర్కెల సాధన కోసం చేపట్టిన సమ్మెను కార్మికులంతా పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ప్రభుత్వం కార్మికుల న్యాయమైన కోరికలను తీర్చడానికి ముందుకు రావాలన్నారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసమే ఈ సమ్మె అని ఆయన అన్నారు. ఈ గేటు సమావేశంలో ముఖ్య సలహాదారు ఏవి రాజం,



కన్వీనర్లు సాదుల కిషోర్, కుడికాల అశోక్ బాబు, జి. రమేష్, పిఎస్ రెడ్డి, కో కన్వీనర్స్ చక్రపాణి, టి. శ్రీనివాస్, రవి, ఏవి. భాస్కర్, ఆర్. కిషన్, బిజెలాల్ రవీందర్, ఏం. అశోక్, కె. కిషోర్, మోహన్, కే. సారయ్య, ఏం. సమ్మయ్య, కేశర్ రెడ్డి, బీమా, ఏ. రవీందర్, ఎస్. రాజయ్య, సిస్తం రమేష్, ఖాజా బాషా, ఏ. శ్రీనివాస్, ఏకే. సామీ, ఎన్. రవి కుమార్, సుభాష్, రాజేశం, పిఎస్. రావు, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

## దయాలసిస్ కేంద్రం ఏర్పాట్లను పరిశీలించిన..

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో కిడ్నీ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కొత్తగా దయాలసిస్ కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని, జమ్మికుంట సామాజిక ఆరోగ్య కేంద్రానికి దయాలసిస్ మంజూరు అయినందుకు శనివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట



రమణ, డి సి హెచ్ కృష్ణ ప్రసాద్, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ శ్రవణ్ కుమార్ లతో కలిసి సామాజిక ఆరోగ్య కేంద్రం లో దయాలసిస్ కు అవసరమైన మౌలిక సదుపాయాలు పడకలు, తగినంత స్థలం, గదులు, తాగునీటి సౌకర్యం పరిశీలించారు. ఈ దయాలసిస్ కేంద్రం ఏర్పాటు వల్ల కిడ్నీ రోగులకు ఊరట దక్కడంతో పాటు సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి న అవసరం లేకుండా దగ్గరలోనే దయాలసిస్ చేయించుకోవచ్చు అని, పరిశీలనలో భాగంగా లేబర్ రూమును, వార్డులను, రికార్డులను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. ప్రతి గర్భిణీకి మెరుగైన వైద్యం అందించాలని, సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, సిబ్బంది సమయపాలన పాటించాలని, విధుల్లో అలసత్వం ప్రదర్శించవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సదానందం, డిస్ట్రిక్ట్ హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్ గౌడ్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## నవక్రాంతి ఉత్పత్తిదారుల సంస్థ బి.సి.ఐ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో మహిళా జీవనోపాధి కార్యక్రమం..

కమలాపూర్: ప్రభాత వార్త,

నవక్రాంతి ఉత్పత్తిదారుల సంస్థ బి.సి.ఐ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో మహిళా జీవనోపాధి కార్యక్రమంలో భాగంగా మహిళా ఎస్హెచ్ గ్రూప్ సభ్యులతో కె సమ్మిరెడ్డి ఇంటివద్ద బయో ఇన్‌పుట్ సెంటర్ ఏర్పాటు చేయడం చేశారు.ఈ కార్యక్రమంలో బీసీఐ జెండర్ మేనేజర్ సౌజన్య మాట్లాడుతూ, ఈ బయో ఇన్‌పుట్ సెంటర్ ద్వారా మహిళ జీవనోపాధులు ఆర్థికంగా స్థిరమైన జీవనోపాధి కల్పించడంలో ముఖ్య పాత్ర పోషిస్తుందని తెలిపారు. నేల ఆరోగ్యం మెరుగుపరచడం, రసాయనాల వినియోగాన్ని తగ్గించడం, సహజ



వ్యవసాయం పద్ధతులపై శిక్షణ అందించడం, పంట దిగుబడిని పెంపొందించు కోవచ్చు అని తెలియజేశారు.క్షేత్ర సహాయకులు కంచం అనిల్ మాట్లాడుతూ, మన భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి రైతు వారి ఇంటి అవసరాలకు కొరకు సహజ సిద్ధ వ్యవసాయం చేయాలని, తద్వారా మన కుటుంబాన్ని, గ్రామాన్ని, దేశాన్ని అర్థవంతమైన దేశంగా మార్చగలుగుతామని వివరించారు.సహజ సిద్ధ వ్యవసాయంలో కార్యక్రమంలో భాగంగా వేప గింజల కషాయము, నీమాస్త్రము, వేస్ట్ డీకంపోజర్, దశపర్ణి కాషాయం, జీవామృతం, ఘన జీవామృతం మొదలగు కషాయాల తయారీ విధానం గురించి వివరించారురైతు సోదరులు ప్రతి ఒక్కరు సేంద్రియ వ్యవసాయం చేయడం ద్వారా భూమి సారాన్ని కాపాడుతారని, భవిష్యత్తులో ఈ భూమిని సారవంతంగా మన తర్వాతి తరాలకు అందించగలుగుతామని పేర్కొన్నారు. ఈ కాషాయాలు అమ్మకం చేయడం ద్వారా మహిళలు జీవనోపాదు పెంపొందుతాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శ్రీరాములపల్లి గ్రామ మహిళ సభ్యులు, రైతులు, స్థానిక ప్రముఖులు, బీసీఐ ప్రాజెక్ట్ ప్రతినిది జెండర్ మేనేజర్ సౌజన్య, బిసిఐ క్షేత్ర సహాయకులు కంచంఅనిల్, ఎస్ జి హెచ్ మహిళా సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

## కో ఆప్షన్ దరఖాస్తులు 26.....

### జనరల్ 13, మైనారిటీ 13.. మున్సిపల్ కమిషనర్ వెల్లడి...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో కో ఆప్షన్ ల కోసం దరఖాస్తులు కోరగా 26 దరఖాస్తులు స్వీకరించినట్లు కమిషనర్ మహమ్మద్ అయాజ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో నాలుగు కో ఆప్షన్ లకు గాను జనరల్ పురుషులు 8 మంది, స్త్రీలు 5 మంది, మొత్తం 13 దరఖాస్తు చేసుకోగా, మైనారిటీలు పురుషులు 9మంది, స్త్రీలు 4 ,మొత్తం 13. కో ఆప్షన్ సభ్యులు జనరల్, మైనారిటీ 26 మంది దరఖాస్తులు చేసుకున్నట్లు ఆయన తెలిపారు.

## బీనవేన ఐలయ్య సమాజ ఉన్నతికి పాటుపడాలి....

### .మున్సిపల్ చైర్మన్, ఎంఈఓ

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

ఉద్యోగ జీవితంలో ఉద్యోగ పదవీ విరమణ అనేది తప్పనిసరి ఉంటుందని రిటైర్మెంట్ తర్వాత సమాజ ఉన్నతికి, సమాజాభివృద్ధికి పాటుపడాలని మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్, మండల విద్యాధికారి మంతెన హేమలత అన్నారు. శనివారం జమ్మికుంట పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ బాలికల ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న బీనవేన ఐలయ్య పదవి విరమణ సందర్భంగా పదవీ విరమణ వేడుకలు సమావేశము ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ అధ్యక్షతన నిర్వహించారు.పదవి విరమణ పొందుతున్న ఐలయ్యను ముఖ్య అతిథులు శాలువాలతో, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సమావేశానికి మున్సిపల్ చైర్మన్ ,ఎంఈఓ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుండి వివిధ పాఠశాలలో ఐలయ్య నిబద్ధతో, క్రమశిక్షణతో సమయపాలన పాటిస్తూ ఆదర్శంగా నిలుస్తూ విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేస్తూ వందలాది మందిని డాక్టర్లు ఇంజనీర్లుగా వివిధ రంగాలలో గెజిటెడ్ ఉద్యోగస్తులుగా తీర్చి దిద్దిన ఘనత ఐలయ్యకే దక్కుతుందని వారు కొనియాడారు. ఐలయ్య ఇల్లందకుంట మండలంలోని గడ్డివానిపల్లి గ్రామంలో నిరుపేద కుటుంబంలో జన్మించి, చాలా కష్టపడి స్వయం కృషితో ఉన్నత చదువులు చదివి ఉద్యోగాన్ని



సంపాదించి, ఎంతోమంది ఉపాధ్యాయులకు ఆదర్శప్రాయులుగా నిలవడం చాలా గర్వకారణమని వారు కొనియాడారు.విద్యార్థుల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసి, పాఠశాల అభివృద్ధికి విశేష సేవలు అందించారని కొనియాడారు. సాధారణ కుటుంబ నేపథ్యం నుంచి వచ్చి ఉన్నత విద్యను సాధించి, అనేక మంది విద్యార్థులకు మార్గదర్శకుడిగా నిలిచారని తెలిపారు. ఆయన నిష్ఠ, క్రమశిక్షణ, సహృదయత ప్రతి ఒక్కరికి ఆదర్శమని అభిప్రాయపడ్డారు. ఐలయ్య మాట్లాడుతూ..విద్యార్థులు, సహచర ఉపాధ్యాయులు ఐలయ్య తో తమ అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ, తన సేవా కాలంలో సహకరించిన సహచరులకు, విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల అభివృద్ధి కోసం అందరూ కలిసి పనిచేయాలని ఆకాంక్షి ంచారు.పదవి విరమణ సందర్భంగా ఆ పాఠశాల విద్యార్థులు బాధపడుతూ ఏడవడంతో పలువురిని కంటతడి పెట్టించాయి. విద్యార్థులు అలరించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఆర్టీసీ డిఎం రవీంద్రనాథ్, సూపరిటెండెంట్ నసిరుద్దీన్, సూపరిటెండెంట్ ట్రాఫిక్ సౌరయ్య, ఎస్ ఆర్ ఆర్ కాలేజీ వైస్ ప్రిన్సిపల్ టి రాజయ్య, కే డి సి ప్రొఫెసర్ ఎం రవీందర్, పాఠశాల ఉపాధ్యాయులు కే వెంకటేశ్వర్లు, తిప్పారపు శ్రీనివాస్, వీర్ల శ్రీలత తదితరులు పాల్గొన్నారు



## మే 5న హనుమాన్ శోభాయాత్ర ఘనంగా జరుపుకోవాలి.....

### మున్సిపల్ చైర్మన్ శ్రీ మొలుగు ప్రశాంత్ కుమార్..

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:



మే 5న నిర్వహించే హనుమాన్ శోభాయాత్రను ఘనంగా జరుపుకోవాలని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) అన్నారు.జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జమ్మికుంట పట్టణంలో మే 5వ తేదీన హనుమాన్ శోభాయాత్ర ఘనంగా నిర్వహించుకునేందుకు గాను రాజకీయ పార్టీలకు అతీతంగా హిందూ బంధువులు,యువకులు తదితరులతో 20 మందితో ఒక కమిటీని ఏర్పాటు చేశారు. ఇందులో హిందూ సేవాసమితి, బ్రదర్స్ టీమ్ వారితో కలిపి కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. మే 5వ తేదీన హనుమాన్ శోభాయాత్రలో హనుమాన్ భక్తులు, కౌన్సిలర్లు,మాజీ కౌన్సిలర్లు,మాజీ ప్రజా ప్రతినిధులు,హిందూ బంధువులు,యువకులు పట్టణ ప్రజలు అందరూ హాజరై శోభాయాత్ర ఘనంగా నిర్వహించుకునేందుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్, కౌన్సిలర్లు, చింతల శ్రీనివాస్, పోల్నేని అజయ్, మంద రాజేష్,ఎర్రవెల్లి సంపత్ రావు,ఆకుల రాజేందర్, సాయి రామ్, తిరుపతి రెడ్డి, రమేష్,రాము తిరుపతి, ప్రవీణ్, సాయి, అఖిల్ పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని..ఆకస్మిక తనికి చేసిన....జిల్లా వైద్య ఆరోగ్యాధికారి

వీణ వంక,ప్రభాతవార్త:



వీణవంక మండలము లో నీ చల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం జిల్లా వైద్యారోగ్యాధికారి వెంకట రమణ ఆకస్మిక తనికి చేశారు.ఈ సందర్భంగా ఆయన ఆరోగ్యకేంద్రములోని ఫార్మసీ,రోగుల రికార్డులను, ప్రయోగశాలను పరిశీలించారు.అంతేకాకుండా 15 సంవత్సరాల లోపు బాలికలకు హెచ్ పీవీ క్యాన్సర్ నిరోధక టీకా అందుతున్న తీరును అడిగి తెలుసుకొన్నారు.వైద్యులతో పాటు సిబ్బంది సకాలములో విధులకు హాజరై మెరుగైన సేవలందించాలని డాక్టర్,సిబ్బంది కి సూచించారు.అనంతరం అక్కడినుండి అదే గ్రామములో నిర్మాణములో కొనసాగుతున్న ఆరోగ్య ఉప కేంద్రాన్ని పరిశీలించి ,త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు.ఆయన వెంట జిల్లా ఉప వైద్యారోగ్యాధికారి శ్రావణ్,మెడికల్ ఆఫీసర్ వి.సంతోష్ కుమార్ తో పాటు వైద్య సిబ్బంది ఉన్నారు.

## ముళ్ళ కుదలను తొలగించిన పోలీసులు.

వీణవంక, ప్రభాత వార్త,

:వీణ వంక మండలం వల్భాపూర్ గ్రామములో నాలుగు వరుసల ప్రధాన రహదారి పై అదే గ్రామ రైతులు ధాన్యం ఆరబోసి ఒక ప్రక్క రోడ్డును ముళ్ళ పొదలతో మూసివేయడంతో ఇరువైపుల వెళ్లాల్సిన వాహనదారులు ఇబ్బందిపడడముతో ,ప్రమాదాలతో చనిపోతున్నారని రైతులకు నోటీసు లు జారీ చేసిన మారకపోవడంతో ,ఎస్సై ఆవుల తిరుపతి తన సిబ్బంది, తాను పొదలను తొలగించి రహదారి సుగమం చేశారు.

## భోగ.శ్రావణి పైన కొంతమంది వ్యక్తులు చేసిన ఆరోపణలు అర్ధరహితం

-పార్టీ ప్రతిష్టను దెబ్బతీసేలా అసత్య ప్రచారాలు ఆపివేయాలి

-జగిత్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు యాదగిరి బాబు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త

పార్టీ అంతర్గత వ్యవహారాలపై పార్టీ నుండి బహిష్కృతులైన కొంత మంది నాయకులు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అసత్యం దారితప్పించే విధంగా ఉన్నాయని బిజెపి జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రమంతా అన్ని జిల్లాల్లో మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై సమీక్షలు జరుగుతున్నాయి. దాంట్లో భాగంగానే పార్టీ ఆదేశాల మేరకు మధుసూదన్ రెడ్డి జగిత్యాలలో కూడా సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం పార్టీలో లేని, బహిష్కరణకు గురైన కొంతమంది వ్యక్తులు బీజేపీ రాష్ట్ర నాయకురాలు డా.బోగ శ్రావణి పై చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అర్థరహితమైనవి . ఇవి కేవలం వ్యక్తిగత అసంతృప్తి, స్వప్రయోజనాల కోసం చేస్తున్న నిరాధార ఆరోపణలు అన్నారుఇటీవల జరిగిన ఎన్నికలన్నీ పార్టీ ఆధ్వర్యంలో, ఎంపీ అర్వింద్ నాయకత్వంలో పారదర్శకంగా నిర్వహించబడ్డాయి. ప్రక్రియ అంతా పార్టీ మార్గదర్శకాల ప్రకారం సక్రమంగా జరిగింది. పార్టీ సిద్ధాంతాలకు విరుద్ధంగాపార్టీ ప్రతిష్టను దెబ్బతీసేలా అసత్య ప్రచారం చేయడాన్ని తక్షణమే ఆపివేయాలి. క్రమశిక్షణకు విరుద్ధంగా వ్యవహరించిన వారిపై పార్టీ కఠిన చర్యలు తీసుకుంటుంది అన్నారు.

## జనగణన-2027 ప్రక్రియను విజయవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

రాబోయే జనగణన-2027 కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతంగా నిర్వహించేందుకు ఎంపికైన ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లకు శనివారం జగిత్యాల జిల్లా కేంద్రంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో గణన ప్రక్రియపై సిబ్బందికి పూర్తిస్థాయి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ, జనగణన ప్రక్రియ దేశ అభివృద్ధికి కీలకమని స్పష్టం చేశారు. ఖచ్చితమైన గణాంకాలు సేకరించడం ద్వారానే ప్రభుత్వ పథకాల రూపకల్పన, అమలు సులభమవుతుందని ఆయన పేర్కొన్నారు. ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు తమకు కేటాయించిన బాధ్యతలను అత్యంత సమర్థవంతంగా నిర్వహించాలని ఈ సందర్భంగా సూచించారు. శిక్షణలో భాగంగా ఇంటింటి వివరాల సేకరణ విధానం, డిజిటల్ పద్ధతుల్లో డేటా నమోదు, ప్రజలతో వ్యవహరించే తీరు సమాచార గోప్యత పరిరక్షణ వంటి కీలక అంశాలపై శిక్షకులు వివరంగా అవగాహన కల్పించారు. క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే సమయంలో ఎదురయ్యే సమస్యలు, వాటిని అధిగమించేందుకు అనుసరించాల్సిన పరిష్కార మార్గాలపై సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. జిల్లాలో జనగణన ప్రక్రియను నిర్దేశిత సమయానికి పూర్తి చేయాలని, ప్రతి ఇంటి సమాచారం అత్యంత ఖచ్చితత్వంతో నమోదయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సహకారం లేకుండా జనగణన సాధ్యం కాదని, కావున ప్రజలందరూ ఈ ప్రక్రియకు సహకరించాలని కలెక్టర్ కోరారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జగిత్యాల మున్సిపల్ కమిషనర్ స్పందన, జగిత్యాల రూరల్ తహసిల్దార్ హకీమ్, జిల్లా స్థాయి అధికారులు, శిక్షకులు, ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు, శిక్షకులు సంబంధిత శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

## శ్రీ హేమాచల లక్ష్మీనృసింహస్వామి వారిని దర్శించుకున్న. ఏపీ హై కోర్ట్ జడ్జి

**మంగపేట ఏప్రిల్18, ప్రభాతవార్త.** మంగపేట మండలంలోని మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనరసింహ స్వామి ఆలయాన్ని శనివారం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు జడ్జి ఎన్ .హరినాద్ దంపతులతో స్వామి వారిని దర్శించుకున్నారు ముందుగా వారిని ఆలయ సాంప్రదాయం ప్రకారం దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఆలయ అర్చకులు స్వాగతం పలికారు తరువాత వారి పేరు మీద అర్చన చేసి స్వామి వారి విశిష్టత వివరించి ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు శేష వస్త్రాలు అందచేసారు. ఈకార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి. ములుగు జిల్లా జడ్జిలు . మంగపేట తాసిల్దార్ రవీందర్, ఏటూరినాగరం సీ ఐ, శ్రీనివాస్, మంగపేట ఎస్ ఐ టీ వి ఆర్ సూరి. ఆలయ మాజీ చైర్మన్లు. పోలీస్ సిబ్బంది కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## ఫార్మా రిజిస్ట్రేషన్ త్వరగా పూర్తి చేయాలి

-ప్రభుత్వ సంక్షేమ పథకాలపై సమీక్షించాలి

-అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలి

-ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణారావు




**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;**ఫార్మా రిజిస్ట్రేషన్ త్వరగా పూర్తి చేయాలనిప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు ఫార్మర్ రిజిస్ట్రేషన్ "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంపై ప్రత్యేకంగా ఏప్రిల్ 20వ తేదీ నుండి చేపట్టనున్న "వెల్ఫేర్ వీక్" అమలు అంశంపై శనివారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ములుగు జిల్లా నుండి రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణభివృద్ధి శాఖ, స్త్రీ , శిశు సంక్షేమ ఆర్డబ్ల్యూఎస్ శాఖ మంత్రి సీతక్క పాల్గొన్నారు. జగిత్యాల జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణభివృద్ధి శాఖ, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆర్డబ్ల్యూఎస్ శాఖ మంత్రి సీతక్క మాట్లాడుతూ, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక విజయవంతంగా కొనసాగుతుందని, ఇంతకుముందు జరిగిన కార్యక్రమాల లాగే "వెల్ఫేర్ వీక్" కూడా విజయవంతంగా నిర్వహించడానికి అన్ని రకాల ఏర్పాటు చేసుకోవాలని అలాగే అధికారులు స్థానిక ప్రజాప్రతి నిధులను సమన్వయం చేసుకొని ఈ వెల్ఫేర్ వీక్ ను విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. అనంతరం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు మాట్లాడుతూ, రాష్ట్రంలో ఫార్మర్ రిజిస్ట్రేషన్ వేగవంతం చేయాలని ఇప్పటివరకు సుమారు 61 శాతం పూర్తి చేశామని జూన్ రెండవ తేదీ వరకు 100 శాతం ఫార్మర్ రిజిస్ట్రేషన్ జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు. ఇకనుండి ప్రతివారం దీనిపైన సమీక్ష జరుగుతుందని, అందువల్ల ఫార్మర్ రిజిస్ట్రేషన్ వేగవంతం చేయాలని తద్వారా భవిష్యత్తులో జరిగే లబ్ధి రైతులకు నేరుగా జరిగే అవకాశం ఉందని అందుకోసం ఫార్మర్ రిజిస్ట్రేషన్ జూన్ రెండవ తేదీ వరకు పూర్తి చేయాలని అందుకు అనుగుణంగా జిల్లా వారీగా తగిన కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక విజయవంతంగా కొనసాగుతుందని ఇప్పటివరకు చేపట్టిన కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగాయని ఇందులో అధికారుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ముఖ్యంగా హెల్త్ వీక్ ప్రస్తుతం కొనసాగుతున్న అరైవ్ అలైవ్ విజయవంతంగా కొనసాగేలా అధికారులు తీసుకుంటున్న చర్యలను ప్రశంసించారు. ఏప్రిల్ 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు నిర్వహించనున్న "వెల్ఫేర్ వీక్" సందర్భంగా అన్ని రకాల సంక్షేమ హాస్టల్లో ఈ కార్యక్రమాలు సంబంధిత శాఖల సంక్షేమ అధికారులు ప్రణాళిక ప్రకారం నిర్వహించాలని సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమాల లక్ష్యాలను సాధించేందుకు అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని, సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత, వేగం, సమగ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ప్రతి కార్యక్రమాన్ని నిర్దిష్ట కాలపట్టిక ప్రకారం పూర్తి చేయాలని, పనితీరును నిరంతరం సమీక్షించాలని సూచించారు. ఈ సందర్భంగా ఏప్రిల్ 20 నుండి ఏప్రిల్ 26 వరకు "వెల్ఫేర్ వీక్" నిర్వహణలో భాగంగా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. వాటిలో ముఖ్యంగా ఏప్రిల్ 20 నుండి 26 వరకు సంక్షేమ హాస్టల్ వెల్ఫేర్ల లో కేటాయించిన అధికారుల ద్వారా అన్ని హాస్టల్లో సందర్శించి హాస్టల్ భవనాలు విద్యార్థులకు అన్ని రకాల సదుపాయాలు అందే విధంగా చూడడం. ఏప్రిల్ 20 తేదీన అన్ని సంక్షేమ హాస్టలను కేటాయించిన అధికారులు ప్రత్యక్షంగా సందర్శించి ముఖ్యంగా హాస్టల్ లోని కిచెన్ పరిశుభ్రంగా ఉండే విధంగా చూడడం అలాగే పాఠశాల భవనం లోపల చుట్టుపక్కల పరిసరాల్లో పరిశుభ్రత ఉండే విధంగా చూడడం పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించడం. ఏప్రిల్ 21వ తేదీన సంక్షేమ హాస్టల్లోని విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించడం దీనిలో భాగంగా క్విజ్ కాంపిటీషన్ డిబేట్లు, డ్రాయింగ్ అండ్ పెయింటింగ్ వీధి నాటకాలు వంటి కార్యక్రమాలు నిర్వహించడం. ఏప్రిల్ 22వ తేదీన అన్ని సంక్షేమ హాస్టల్లో మైనర్ రిపేర్లు కోసం ప్రత్యేక డ్రైవ్ చేపట్టడం. సంక్షేమ హాస్టల్లో కొనసాగుతున్న ప్రభుత్వ ప్రైవేట్ భవనాలు మైనర్ రిపేర్లు గుర్తించి వాటిని సరి చేసే విధంగా చర్యలు తీసుకోవడం. ఏప్రిల్ 23న అన్ని పాఠశాలల్లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాలు నిర్వహించడం. ఇందులో భాగంగా మీటింగ్ నిర్వహిస్తూ పాఠశాల అభివృద్ధి గురించి విద్యార్థుల పురోగతి గురించి చర్చించడం తల్లిదండ్రులను మాట్లాడించడం, వారి నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోవడం అలాగే ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మానించడం. ఏప్రిల్ 24 తేదీన నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు, దీనిలో భాగంగా విద్యార్థులు, నిరుద్యోగ యువత కోసం వివిధ అవకాశాలపై అవగాహన కల్పించడం, వాటిలో నమోదు అయ్యేలా చూడడం, ఉపాధి అవకాశాల కల్పించే ఉద్దేశంలో నైపుణ్యాభివృద్ధి ఉపాధి కార్యక్రమాలు నిర్వహించడం. ఏప్రిల్ 25 తేదీన విద్యార్థులకు సమ్మర్ క్యాంపులు నిర్వహించడం. క్రీడలు, కళలు, హస్తకళలు, సంగీతం, డిజిటల్ లెర్నింగ్, వ్యక్తిత్వ వికాసం వంటి రంగాలలో సమ్మర్ క్యాంపులు నిర్వహించడం. ఏప్రిల్ 26 తేదీన బడిబాట హాస్టల్ బాట కార్యక్రమం నిర్వహించడం. దీనిలో భాగంగా పాఠశాలలో ఖాళీలను గుర్తించడం ప్రత్యేక డ్రైవ్ పెట్టి విద్యార్థులను ఐడెంటిఫై చేయడం అలాగే కమ్యూనిటీ ఇన్వాల్వ్మెంట్ చేయడం ద్వారా ఖాళీ లను భర్తీ చేయాలని సూచించారు. వెల్ఫేర్ వీక్ కార్యక్రమంలో భాగంగా ప్రతిరోజు జరిగే కార్యక్రమాన్ని డాక్యుమెంటేషన్ చేయాలని, సమయానుకూలంగా రిపోర్టులు పంపాలని, ప్రతిరోజు జరిగిన కార్యక్రమంలో ఉన్నతంగా చేసిన పది పనులకు సంబంధించి ఫోటోలను ప్రెస్ ద్వారా రిలీజ్ చేయాలని, అందుకు 10 ముఖ్య పనులను గుర్తించాలని మీడియా కవరేజ్ అయ్యేలా డి పి ఆర్ ఓ లకు ఆదేశాలు ఇవ్వాలని అన్ని జిల్లాల కలెక్టర్లకు సూచించారు. అంతకుముందు వివిధ శాఖల ఉన్నత అధికారులు, కలెక్టర్ల నుండి ఇప్పటివరకు జరిగిన కార్యక్రమాల గురించి, చేపట్టబోయే వెల్ఫేర్ వీక్ ప్రణాళిక గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ, జగిత్యాల జిల్లాలో ఫార్మర్ రిజిస్ట్రేషన్ కొనసాగుతుందని ఇప్పటివరకు జిల్లాలో 66 శాతం పూర్తయిందని, జూన్ 2వ తేదీలోగా పూర్తిస్థాయిలో 100 శాతం ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసే విధంగా వ్యవసాయ శాఖ అధికారులు రెవెన్యూ శాఖ అధికారులతో సమన్వయం చేసుకొని దీనిని పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. జగిత్యాల జిల్లాలోని 117 సంక్షేమ హాస్టల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని, ఇప్పటికే హాస్టల్ వారీగా అధికారుల నియమించాలని అధికారులు విధిగా రోజువారీగా కార్యక్రమాలకు హాజరై ఈ వెల్ఫేర్ వీక్ కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయాలని, అందుకు సంబంధిత శాఖ అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలని, అలాగే కేటాయించిన అధికారులు విధిగా సంక్షేమ హాస్టల్లో సందర్శించాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ వారసత్వ కట్టడాలను పరిరక్షించుకోవాలి

ఎగ్జిబిషన్ కార్యక్రమంలో తహసిల్దార్ గిరిబాబు

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త** :: ప్రపంచ వారసత్వ కట్టడాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తాహసిల్దార్ గిరిబాబు అన్నారు. ప్రపంచ వారసత్వ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం పాలంపేట గ్రామంలోని యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయంలో కేంద్రపురావస్తు శాఖ ఆధ్వర్యంలో ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తహసిల్దార్ గిరిబాబు హాజరై ఫోటో ఎగ్జిబిషన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా పురావస్తు అధికారులు, మాట్లాడుతూ భారతదేశంలో మూడు వేలకు పైగా కేంద్రపురావస్తు శాఖ ఆధ్వర్యంలో వారసత్వ కట్టడాలను పరిరక్షిస్తున్నామని ఇందులో 43 యునోస్కో గుర్తించిన ప్రపంచ వారసత్వ కట్టడాలు ఉన్నాయని అందులో భాగంగా ప్రపంచ వారసత్వ కట్టడాల ఫోటో ఎగ్జిబిషన్ ను రామప్పలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వారసత్వ కట్టడాలను సంరక్షించడంలో ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఆర్కియాలజిస్ట్ సాయికృష్ణ, సీనియర్ సిఎ అజిత్, ఆర్ ఐ లు రమేష్, సుధాకర్, సీనియర్ అసిస్టెంట్ రాజు, కేంద్ర పురావస్తు, గార్డెన్, దేవాదాయ శాఖల సిబ్బంది, టూరిస్ట్ పోలీస్ లు, టూరిజం గైడ్స్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

భూక్య సుమలత, సర్పంచ్ పసర పంచాయతీ

గోవిందరావుపేట ప్రభాతవార్త.



రాష్ట్ర ప్రభుత్వం రైతుల శ్రేయస్సు కోసం ఏర్పాటు చేస్తున్న దాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులకు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని పసర గ్రామపంచాయతీ సర్పంచ్ భూక్య సుమలత అన్నారు. శనివారం పసర పంచాయితీ మొద్దులగూడెం గ్రామంలో కరుణాంజలి మహిళా సంఘం ఆధ్వర్యంలో ఐకెపి ధాన్యము కొనుగోలు భూక్య సుమలత ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుమలత మాట్లాడుతూ రైతులు కష్టపడి పండించిన ధాన్యం మధ్య దళారుల పాలు కావద్దని ఉద్దేశ్యంతో ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులను ఆదుకుంటుందని అన్నారు. ఈ అవకాశాన్ని రైతాంగం పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ఏపిఎం సీతారాం, సీసీ చంద్రమోళి, వార్డ్ మెంబర్ సరిత, మరియు అధ్యక్షురాలు రుద్రారపు స్వర్ణలత లక్ష్మి సుగుణ రైతులు శేఖర్ కొండయ్య బిక్షమయ్య సోమలక్ష్మి హాజరైనారు.

## సమగ్ర సమాచార సేకరణే లక్ష్యం

తహసీల్దార్ ఎండి బషీరుద్దీన్



**సుల్తానాబాద్, ప్రభాతవార్త:** సెన్సస్ 2027లో భాగంగా చేపట్టనున్న ఇండ్ల గణన కార్యక్రమం విజయవంతం కావాలంటే సమగ్రంగా, ఖచ్చితంగా సమాచారాన్ని సేకరించడం అత్యంత ముఖ్యమని తహసీల్దార్ ఎండి బషీరుద్దీన్ అన్నారు. సుల్తానాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్యూమరేటర్‌లు, సూపర్వైజర్లకు నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశ అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలు రూపొందించడానికి సెన్సస్ ద్వారా సేకరించే సమాచారం కీలకమని పేర్కొన్నారు. ప్రతి ఇంటిని సందర్శించి వివరాలను కచ్చితంగా నమోదు చేయాలని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా బాధ్యతతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దివ్య దర్శన్, ఎంఈఓ ఆరేపల్లి రాజయ్య, ఫీల్డ్ ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన కల్వచర్ల గ్రామ బిఆర్ఎస్ నాయకులు



రామగిరి ప్రభాతవార్త:

మంథని క్యాంపు కార్యాలయంలో శనివారం జరిగిన కార్యక్రమంలో రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కల్వచర్ల గ్రామ ఉప సర్పంచ్ కస్పా మహేందర్, వార్డు మెంబర్ కొట్టే అరుణ-వేణు వార్డు మెంబర్ చిట్టెంపల్లి మహేష్ కాంగ్రెస్ పార్టీలో చేరగా, మంత్రి శ్రీధర్ బాబు వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. గ్రామంలో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. క్షేత్రస్థాయిలో ప్రజాప్రతినిధులు పార్టీలో చేరడం వల్ల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు రొడ్డ బాపన్న, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలో వైభవంగా ప్రారంభమైన శంకర జయంతి ఉత్సవాలు

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో శంకర జయంతి మహోత్సవాలు ప్రారంభం అయ్యాయి. వైశాఖ శుద్ధ పాడ్యమి నుంచి పంచమి వరకు ఐదు రోజుల పాటు ఈ ఉత్సవాలు కొనసాగనున్నాయి. మొదటి రోజు స్వస్తి పుణ్యాహవచనం నిర్వహించారు. అనంతరం మూలమూర్తులైన లక్ష్మి గణపతి స్వామివారికి అధర్వ శీర్ష పఠనంతో ఐదు రోజుల పాటు అభిషేకాలు జరుగనున్నాయి. శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించనున్నారు. అలాగే రాజరాజేశ్వర దేవి అమ్మవారికి దేవాలయ అర్చకులు ఆంతరంగికంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఉపనిషత్ భాష్య పారాయణ, వేద పారాయణాలు, ఇతర విశిష్ట పారాయణాలు కూడా నిర్వహించబడుతున్నాయి. ప్రతి రోజూ సాయంకాలం శంకర విజయముపై ప్రవచన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మహోత్సవాల చివరి రోజు పంచమి నాడు సాయంకాలం వేద సదస్సు నిర్వహించబడనుంది. అలాగే వైశాఖ మాస విశిష్టతను పురస్కరించుకొని వసంతోత్సవ పూజలు నిర్వహించి, ఉత్సవాలను ఘనంగా ముగించనున్నారు. ఆలయ అభివృద్ధిలో భాగంగా అర్చకులు ఏకాంతంగా ఈ సేవలను నిర్వహిస్తున్నారు.

## హిందూ సమ్మేళనానికి విస్తృత ఏర్పాట్లు



### ఆదివారం అడ్డగుంటపల్లిలో నిర్వహభారీగా హాజరుకావాలని పిలుపు

**గోదావరిఖని, ప్రభాతవార్త:** హిందూ జాగరణ సమితి ఆధ్వర్యంలో ఆదివారం (19వ తేదీ) సాయంత్రం అడ్డగుంటపల్లి కెమిస్ట్రీ భవన్‌లో కాకతీయ మండల హిందూ సమ్మేళనం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సమితి నాయకులు పిలుపునిచ్చారు. సమ్మేళనంలో ఆర్ఎస్ఎస్ విభాగ్ సహకార్యవాహ్ మాధవరపు రంగస్వామి, ఇస్కాన్ ప్రచారక్ హృషికేష్ ప్రభు, డా. సుదర్శి పాల్గొని ప్రసంగించనున్నారు. కార్యక్రమం వివరాలను తిరుమల నగర్ పంచముఖ హనుమాన్ దేవాలయంలో భక్తులకు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, హిందూ ఐక్యతను చాటటం, సాంస్కృతిక విలువలను పరిరక్షించడం సమ్మేళన ప్రధాన ఉద్దేశమని తెలిపారు. అధిక సంఖ్యలో హిందూ బంధువులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఇక సమ్మేళన ప్రచారంలో భాగంగా కళ్యాణ్ నగర్ నుంచి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ కళ్యాణ్ నగర్, ఉల్లిగడ్డ బజార్, తిరుమలానగర్, విజయానగర్, కాకతీయనగర్, అడ్డగుంటపల్లి, ఇందిరానగర్ ప్రాంతాల గుండా సాగింది. ఆయా బస్తీలలో కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హిందూ జాగరణ సమితి ప్రతినిధులు రాసమల్ల జనార్దన్, క్యాతం వెంకటరమణ, మధుకర్జీ, ముస్కుల భాస్కర్, అరిగెల శ్రావణ్, కుంబాల రాజు, జనగామ సాగర్, లక్షీ మ్నారాయణ, తిరుపెల్లి ఐలయ్య, రాజేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కోకాపేట భవన నిర్మాణానికి లక్ష రూపాయల విరాళం

ముత్తారం, ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లా పెరిక కుల సంఘం అభివృద్ధికి సీనియర్ నాయకులు బోడకుంటి చొక్కయ్య ఉదారత చాటుకున్నారు. గోదావరిఖనిలో జరిగిన జిల్లా పెరిక కుల సంఘం సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని, కోకాపేటలో నిర్మిస్తున్న కుల భవనం కోసం లక్ష రూపాయల చెక్కును అందజేశారు. ఈ విరాళాన్ని రా!!ష్ట్ర అధ్యక్షులు గటిక విజయ్ కుమార్, గౌరవ అధ్యక్షులు మద్ద లింగయ్య, అసోసియేట్ అధ్యక్షులు సుంకరి ఆనంద్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కీత విజయ్ కుమార్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కందుల సంధ్యారాణి సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు గటిక విజయ్ కుమార్ మాట్లాడుతూ చొక్కయ్య దాతృత్వం కుల బాంధవులందరికీ స్పూర్తిదాయకమని కొనియాడారు. భవన నిర్మాణానికి ఆయన అందించిన తోడ్పాటు పట్ల ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ అధ్యక్షులు గాండ్ల చంద్రశేఖర్, రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు పోతరాజు అంజయ్య, ప్రధాన కార్యదర్శి మార్త రాజేశం, మంచిర్యాల అధ్యక్షులు బొడ్డు శంకర్, ముత్తారం మండల అధ్యక్షులు అక్కల నారాయణ, కుల బాంధవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు కమాన్పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు

రామగిరి ప్రభాతవార్త:

రామగిరి మండలంలోని లొంగకేసారం, కల్వచర్ల రత్నాపూర్, నవాబ్ పెట్, బేగంపేట, లద్నాపూర్, రాజాపూర్, గ్రామాలలోకమాన్పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నట్లు ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు తెలిపారు. కావున గ్రామ ప్రజా ప్రతినిధులు సంబంధిత రైతులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

## తలసేమియా వ్యాధిగ్రస్తులను ఆదుకుందాం

జడ్జి దుర్గం గణేశ్

న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో రక్తదానం



**సుల్తానాబాద్, ప్రభాతవార్త**

రక్తదానం చేసి తలసేమియా వ్యాధిగ్రస్తులను ఆదుకుందామని జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్ అన్నారు. శనివారం తలసేమియా బాధితులకు కోసం మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రతిమ ఫౌండేషన్ సహకారంతో స్థానిక కోర్టు ఆవరణలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి గణేష్ తో పాటు పలువురు న్యాయవాదులు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, కోర్టు సిబ్బంది, యువకులు రక్తదానం చేసారు. ప్రతిమ ఫౌండేషన్ మేనేజర్ వినయ్ కుమార్, బ్లడ్ సెంటర్ మేనేజర్ డాక్టర్ నిరంజన్ సిబ్బంది రక్తాన్ని సేకరించారు. శ్రీకర కో ఆపరేటివ్ సొసైటీ బ్రాంచి మేనేజర్ అంతటి సంతోష్ కుమార్ రక్తదాతలకు పండ్లు , ద్రాక్ష పండ్ల రసాలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా జడ్జి గణేష్ మాట్లాడుతూ రక్తదానం ద్వారా తలసేమియా బారిన పడిన చిన్నారుల ప్రాణాలను కాపాడిన వారమవుతామని అన్నారు. రక్తదానం ప్రాణ దానం తో సమానమని అన్నారు. అనంతరం ప్రతిమ హాస్పిటల్ వారి సర్టిఫికెట్స్ ను జడ్జి గణేష్ రక్తదాతలకు అందజేశారు. సరిపిహెక్ట్స్ ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వొడ్నాల రవీందర్, ప్రధాన కార్యదర్శి అవునూరి సత్యనారాయణ, ఏజీపీ దూడం ఆంజనేయులు, ఉపాధ్యక్షుడు ఆవుల శివకృష్ణ, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముస్త్యాల రవీందర్, కార్యదర్శి అమిరిశెట్టి తిరుపతి, న్యాయవాదులు పడాల శ్రీరాములు, బోయిని భూమయ్య, సామల రాజేంద్ర ప్రసాద్, పెగడ శ్యామ్ సుందర్, కోడం అజయ్, చీకటి సంతోష్, వంగల యుగేందర్ రెడ్డి, బొబ్బిలి శ్యామ్, వేముల స్నేహ, లెక్కల గంగాధర్, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల ఉపాధికి భరోసా కల్పించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడికి ఘన సన్మానం

రామగిరి ప్రభాతవార్త



సింగరేణి సంస్థ రామగుండం ఆర్ జి-3 ప్రాంతంలో పనిచేస్తున్న ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల సమస్యల పరిష్కారానికి, ఎలాంటి నిబంధనల అడ్డంకులు లేకుండా వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేసిన మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ ను శనివారం ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు శాలువాతో పూలమాలలతో ఘనంగా సత్కరించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్జీ-3 పరిధిలో పనిచేస్తున్న సెక్యూరిటీ సిబ్బంది ఎదుర్కొంటున్న ఉపాధి సమస్యలను ప్రభుత్వం మరియు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వారికి న్యాయం జరిగేలా తిరుపతి యాదవ్ ప్రత్యేక చొరవ చూపి ఉపాధికి భరోసా కల్పించాడని ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కల్వచర్లలో ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పాకెట్స్ పంపిణీ

రామగిరి ప్రభాతవార్త



రామగిరి మండలం కల్వచర్లలో ఉపాధి హామీ పనులు చేస్తున్న 160 మంది ఉపాధి కూలీలకు శ్రీ సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో శనివారం చల్లటి మజ్జిగ పాకెట్స్ పంపిణీ చేశారు. కల్వచర్ల శివారులోని రామగిరిఖిల్లా ఆనుకుని పనిచేస్తున్న కూలీలకు ఎండవేడిలో దాహార్తి తీర్చి ఉపశమనం కల్పించేందుకు శ్రీ సత్యసాయి బాబా వారి ప్రేరణతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు భజన మండలి కన్వీనర్ నూక రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా సేవా భావంతో మజ్జిగ ప్యాకెట్లు అందించిన శ్రీ సత్య సాయి భజన మండలి వారికి ఉపాధి కూలీలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సేవా కార్యక్రమంలో సత్యసాయి సేవాదళ్ సభ్యుడు రాజయ్య, సింగరేణి రామగుండం ఓసీ1 అదనపు మేనేజర్ బొంకూరి మోహన్‌రేఖ, దండు కనకయ్య, వేగోలపు లక్ష్మీనారాయణ, మెట్టు ప్రభాకర్, రేండ్ల అనిత, కందికట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.